రూ. 3 లక్షల కోట్లకు పైనే...!
- భారీగా ఓట్ ఆన్ అక్కౌంట్
- నేటి ఉదయం 8 గంటలకు మంత్రివర్గ ఆమోదం
- 11 గంటలకు ఉభయ సభల్లో ప్రతిపాదన

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 183 | విజయవాడ, బుధవారం 7 ఫిబ్రవరి 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 7 February 2024 | Rs

కుర్రాళ్లు.. కేక..
- ఫైనల్లో భారత యువజట్టు
- సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై సంచలన విజయం
- ఐసిసి అండర్-19 ప్రపంచకప్

8

'హోదా' ఎండమావి

రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో కేంద్రం కోత

- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు బదులిస్తూ సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ప్రత్యేక హోదా అనేది ఎండమావిగా కనిపిస్తోందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా విడగొట్టారని,ప్రత్యేక హోదాను కనీసం చట్టంలో కూడా పొందుపరచలేదన్నారు. తమపై ఆధారపడే ప్రభుత్వం కేంద్రంలో అధికారం వస్తే తప్ప హోదా సాధ్యం కాదన్నారు. చట్టంలో పొందుపరిచి ఉంటే కనీసం కోర్టుకు వెళ్లైనా సాధించుకునేవాళ్లమని అన్నారు. అందుకే కేంద్రంలో ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాకూడదన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ముఖ్యమంత్రి మంగళవారం సమాధానమిచ్చారు. గవర్నర్ ప్రసంగంలోని అంశాలపై కాకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేస్తూ ఎన్నికల ప్రసంగంగా కొనసాగించారు. ప్రతిపక్ష టిడిపి ఎమ్మెల్యేలు ఈ చర్చలో లేకపోవడంతో చర్చ ఏకపక్షంగా సాగింది. సంప్రదాయాల ప్రకారం ఈ సమావేశాల్లో కేవలం ఓటాన్ బడ్జెట్‌ను మాత్రమే ప్రవేశపెడతామని, ఇదే బడ్జెట్‌కు మెరుగులు దిద్ది జూన్‌లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను తామే ప్రవేశపెడతామని జగన్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాలకు రావాల్సిన నిధుల్లో కేంద్రప్రభుత్వం కోతలు పెడుతోందన్నారు .రాష్ట్రవిభజన వల్ల ప్రతి ఏటా రూ.13వేల కోట్లు ఆదాయం రూపంలో కోల్పోయామని చెప్పారు. ఈ నిధులు ఏటా వచ్చి ఉంటే రూ.1.30లక్షల కోట్లు అదనంగా ఉండేవని అన్నారు. అన్యాయంగా ఈ వెసులుబాటు తీసేశారని చెప్పారు. తమ ప్రభుత్వం ఐదుసార్లు ప్రజా బడ్జెట్ ప్రవేశపెట్టిందని, వీటిపై ప్రతిపక్షాలు నిందలు వేస్తున్నాయని అన్నారు. వివక్ష లేకుండా పారదర్శక పాలన చేశామన్నారు. రూ.2.55లక్షల కోట్లను బటన్ నొక్కి నేరుగా పేదల ఖాతాల్లో వేశామన్నారు. నాన్ డిబిటి ద్వారా రూ.1.76వేల కోట్లు

అసెంబ్లీలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి

అందించామన్నారు. తామ మానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని, మంచి చేయలేదని నమ్మితే ప్రతిపక్షాలు ఏకం కావాల్సిన అవసరం ఏముందని ప్రశించారు. జాతీయ పార్టీలతో ఒకరు ప్రత్యక్షంగా, మరోకరు పరోక్షంగా పొత్తులు పెట్టుకుని కుట్రలు పన్నాల్సిన అవసరంమేంముందని ప్రశ్నించారు. అప్పులపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఎక్కువ అప్పులు చంద్రబాబే చేశారని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పేదలను మోసం చేసేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సిద్ధమయ్యారని మళ్లీ మోసపూరిత వాగ్ధానాలు ఇస్తున్నారని విమర్శించారు. ఎన్నికల పేరుతో మానిఫెస్టో బుక్ తెచ్చి తరువాత దానిని చెత్తబుట్టలోకి వేస్తారని విమర్శించారు. 650 వాగ్దానాలతో గత మానిఫెస్టో రూపొందించి కేవలం 10శాతం మాత్రమే అమలు చేశారని పేర్కొన్నారు. పక్క రాష్ట్రాల్లోని వాగ్ధానాలను తీసుకొచ్చి మళ్లీ మానిపెస్టోలో పొందుపరిచారని తెలిపారు. తమ హయాంలో ఎవరూ టచ్ చేయలేని పథకాలు తీసుకొచ్చామన్నారు. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కోసం ఏడాదికి రూ.72,500కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మానిఫెస్టో అమలుకు ఏడాదికి రూ.73వేల కోట్లు అవుతుందని, వీటితో పాటు కచ్చితంగా అమలు చేయాల్సిన పథకాలకు మరో రూ.50వేల కోట్ల ఖర్చు అవుతుందని తెలిపారు. పూర్తిస్థాయి మ్యానిఫెస్టో అమలుకు మరో రూ.30వేల కోట్లు అవసరం అవుతాయని చెప్పారు. సంక్షేమ పథకాలకు రూ.72,500కోట్లు ఖర్చు చేస్తేనే శ్రీలంక అయిపోతుందని ప్రచారం చేసిన చంద్రబాబు తను రూ.1.50లక్షల కోట్లు ఖర్చు చేస్తే రాష్ట్రం ఏమవుతుందని ప్రశ్నించారు. సంపద సృష్టిస్తానని చెబుతున్న చంద్రబాబు గతంలో ఆయన హయాంలో రెవెన్యూ, ద్రవ్య లోటు ఎందుకు ఉందని ప్రశ్నించారు. మాట ఇస్తే తప్పకూడదన్నారు.వీటిపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరగాలని కోరారు. మానిఫెస్టోలోని 99శాతం హామీలను అమలు చేశామని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, గడికోట శ్రీకాంత్ రెడ్డి, కిలారు రోశయ్య తదితరులు ఈ చర్చలో పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

- ధరల పెరుగుదలపై చర్చించాలని పట్టు
- పోడియంపైకి ఎక్కి నిరసన

2

కేజ్రీవాల్ పిఎతో సహా ఆప్ నేతల నివాసాల్లో ఇడి సోదాలు

న్యూఢిల్లీ : ఢిల్లీ జల్ బోర్డ్‌కు సంబంధించిన కేసులో భాగంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిఎతో సహా మరికొంత మంది ఆప్ నేతల నివాసాల్లో ఇడి మంగళవారం సోదాలు నిర్వహించింది. కేజ్రీవాల్ పిఎ వైభవ్‌కుమార్, ఆప్ కోశాధికారి, రాజ్యసభ సభ్యులు ఎన్‌డి గుప్తా, ఢిల్లీ జల్ బోర్డు (డిజెబి) సభ్యులు శలభ్ కుమార్ నివాసాల్లో మంగళవారం ఉదయం 7 గంటల నుంచి ఈ సోదాలు జరిగాయి. డిజెబి చీఫ్ ఇంజనీర్ జగదీశ్ కుమార్ ఆరోరా, అనిల్ కుమార్ ఆగర్వాల్‌లను ఇడి అరెస్టు చేసిన కొన్ని రోజుల తరువాత ఈ సోదాలు జరగడం విశేషం. సిబిఐ నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఇడి ఈ కేసును విచారిస్తోంది. రూ.38.02 కోట్ల విలువ చేసే ఓ కాంట్రాక్టుకు సంబంధించి జగదీశ్ కుమార్ ఆరోరా చేసిన ఆరోపణల ఆధారంగా సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం, దాని ఆధారంగా ఇడి దాడులు చేయడం ఇదంతా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పన్నిన కుట్రలో భాగమేనని ఆప్ నేతలు విమర్శిస్తున్నారు. నకిలీ డాక్యుమెంట్లతో ఎన్‌కెజి ఇన్‌ఫ్రాస్టక్చర్ ఈ బిడ్‌ను పొందిందని ఇడి ఆరోపిస్తుంది.

భయపెట్టడానికే ఈ సోదాలు : ఆప్ మంత్రి

ఆప్ నేతల నివాసాల్లో ఇడి సోదాలపై ఢిల్లీ మంత్రి, ఆప్ నాయకులు అతిషి సింగ్ స్పందించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 'ఇడి సోదాలతో ఆప్ నాయకులను భయపెట్టాలని, నోరు మూయించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది' అని విమర్శించారు. బలవంతంగా, బెదిరింపులతో సేకరించిన వాంగ్మూలాలతో ఇడి ఈ కేసును విచారిస్తోందని ఆరోపించారు. 'మీ బెదిరింపులకు ఆప్ భయపడబోదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, బిజెపికి, సిబిఐకి, ఇడికి నేను చెప్పాలనుకుంటున్నాను' అని అతిషి సింగ్ తెలిపారు.

అప్రజాస్వామికం.. రాజ్యాంగ విరుద్ధం...

జమిలి ఎన్నికలపై సిపిఎం

- కోవింద్‌తో పార్టీ బృందం భేటీ

న్యూఢిల్లీ : జమిలి ఎన్నికల ప్రతిపాదనపై సిపిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జమిలి ఎన్నికలపై ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నారని, వాటిని ఎలా నిర్వహించాలనే విషయంపై మాత్రమే రాజకీయ పార్టీల అభిప్రాయాలు కోరుతున్నారని గుర్తు చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యుడు నీలోత్పల్ బసు, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యుడు మురళీధరన్‌తో కూడిన సిపిఎం ప్రతినిధి బృందం మంగళవారం ఉన్నత స్థాయి కమిటీతో సమావేశమైంది. జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఒకే దేశం...ఒకే ఎన్నికపై ఈ కమిటీ వివిధ పార్టీల అభిప్రాయాలు సేకరిస్తోంది. అందులో భాగంగా కమిటీ ఆహ్వానం మేరకు సిపిఎం ప్రతినిధి బృందం దానితో సమావేశమైంది.

పార్టీ అభిప్రాయాన్ని తెలియజేస్తూ సిపిఎం గత సంవత్సరం డిసెంబర్ ఏడవ తేదీన కమిటీకి సవివరమైన లేఖను అందజేసింది. ఈ నేపథ్యంలోనే పార్టీ నేతలు జమిలి ఎన్నికలపై తమ అభ్యంతరాలను పునరుద్ఘాటించారు. సిపిఎం ప్రతినిధి బృందం వ్యక్తం చేసిన అభిప్రాయాలను కమిటీ ఆలకించింది. కమిటీ లేవనెత్తిన కొన్ని ప్రశ్నలకు నేతలు సమాధానం ఇచ్చారు.

జమిలి ఎన్నికల అంశాన్ని పరిశీలించి, వాటి నిర్వహణ కోసం సిఫార్సులు చేయడానికి మాత్రమే

మీడియాతో మాట్లాడుతున్న ఏచూరి

ఉన్నత స్థాయి కమిటీ పరిమితమైందన్న సంగతి స్పష్టమవుతోందని డిసెంబరులో రాసిన లేఖలోనే సిపిఎం పేర్కొంది. కమిటీ ఎజెండాను, దాని లక్ష్యాన్ని ముందుగానే నిర్ణయించారని, ఫలితాన్ని కూడా ముందే నిర్ణయించారంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 2018 జూలై 4న లా కమిషన్‌కు సమర్పించిన నోట్‌లోనే పార్టీ అభిప్రాయాన్ని తెలియజేశామని, దానికే కట్టుబడి ఉన్నామని తెలిపింది. జమిలి ఎన్నికల ప్రతిపాదన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ ప్రతిపాదన అప్రజాస్వామికమని, సమాఖ్య సూత్రాలకు విరుద్ధమని తెలిపింది. జమిలి ఎన్నికల నిర్వహణ ఆచరణ సాధ్యం కాదని సిపిఎం అభిప్రాయపడింది. ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్య మూలాలపై జరుగుతున్న దాడిగా అభివర్ణించింది. లోక్‌సభ లేదా రాష్ట్ర శాసనసభల పదవీకాలాన్ని పొడిగించేందుకు జరిపే ఏ ప్రయత్నమైనా రాజ్యాంగ విరుద్ధమని, అప్రజాస్వామికమని సిపిఎం విమర్శించింది.

16న దేశవ్యాప్త నిరసనలు

- భూమి అధికార్ ఆందోళన్ పిలుపు

7

16న రైతు, కార్మికసంఘాల నిరసనోద్యమానికి

సంపూర్ణ మద్దతు : సిపిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదిన దేశ వ్యాప్త నిరసనోద్యమానికి రైతు, కార్మిక సంఘాల సంయుక్త వేదికలు ఇచ్చిన పిలుపునకు సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. రెండురోజులపాటు విజయవాడలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఈ మేరకు చేసిన తీర్మానాన్ని మంగళవారం మీడియాకు విడుదల చేశారు. 2020-21వ సంవత్సరంలో ఢిల్లీలో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా మద్దతు ధరల చట్టాన్ని తీసుకువస్తామని, విద్యుత్ సవరణ బిల్లు రైతు సంఘాలతో చర్చించిన తరువాత పార్లమెంటులో ప్రవేశపెడతామని కేంద్రప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన హామీలను ఈ తీర్మానంలో గుర్తుచేశారు. ఆ హామీని అమలుచేయాలని కోరారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనంగా రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలను అమలుచేస్తోందని విమర్శించింది. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందని పేర్కొంది. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, కనీస వేతనం రూ.600 ఇస్తూ, 200 రోజులు పని కల్పించాలని, పట్టణ పేదలకు కూడా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరింది. రైతులు, కౌలు రైతుల రుణాలు మాఫీ చేయాలని, సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులలో లక్ష కోట్లు ఖర్చు చేయకుండా ఖాజానాకు తిరిగి జమ చేసుకుందని విమర్శించింది. రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు అమలు చేయకపోవడంతో, రైతాంగం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని పేర్కొంది. లక్షమందికి పైగా రైతులు ఆత్మహత్యలకు బలయ్యారని, కార్పొరేట్ కంపెనీలకు రూ.15 లక్షల కోట్లు రాయితీలుగా ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతుల రుణాలు మాఫీ చేసేందుకు నిరాకరిస్తోందని పేర్కొంది. ఈ పరిస్థితులల్లో ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిరసనోద్యమానికి రైతు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపును సిపిఎం రాష్ట్ర కమిటీ సంపూర్ణంగా బలపరుస్తున్నట్లు తెలిపింది. రాష్ట్ర ప్రజలందరూ ఆ కార్యక్రమాల్లో పాల్గొనాలని, సంఘీభావం ప్రకటించాలని విజ్ఞప్తి చేసింది.

కేంద్రం తీరుతో ప్రమాదంలో సమాఖ్య వ్యవస్థ

- పరిరక్షణ కోసం ప్రతిఘటన అవశ్యం
- కేరళ నిరసనోద్యమానికి స్టాలిన్ మద్దతు
- రేపు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన

● లోపలి పేజీలో.. ●

సర్పంచ్‌లపై లాఠీ...

- దిగ్బంధనాన్ని ఛేదించి అసెంబ్లీ సమీపంలోకి..
- ఈడ్చిపారేసి అరెస్టు చేసిన పోలీసులు

సర్పంచ్‌లను అడ్డుకుంటున్న పోలీసులు, (ఇన్‌సెట్‌లో) కానిస్టేబుల్ రెండు కాళ్ల మధ్య చిక్కుకున్న నిరసనకారుడు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో, ఉయ్యూరు (కృష్ణా జిల్లా)

తమ డిమాండ్లను పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వచ్చిన సర్పంచులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. పలువురిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఆర్థిక సంఘం నిధులను నేరుగా పంచాయతీలకు ఇవ్వాలని, ఉపాధి హామీ పనులను పంచాయతీలకే ఇవ్వాలని, సచివాలయ వ్యవస్థను సర్పంచుల ఆధీనంలోకి తీసుకురావాలని, నిధులను నేరుగా కేటాయించాలని తదితర డిమాండ్లతో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం, పంచాయతీరాజ్ ఛాంబర్ మంగళవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి సర్పంచులు భారీగా తరలివచ్చారు. వారిని అడ్డుకోవడానికి పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అడ్డంకులను అధిగమించి మందడం వద్దకు సర్పంచులు ఒక్కసారిగా చేరుకున్నారు. అక్కడి నుంచి ప్లకార్డులు ప్రదర్శిస్తూ అసెంబ్లీ గేటువైపు చొచ్చుకొచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేశారు. బలవంతంగా అరెస్టు చేసి రోడ్డుపై ఈడుస్తూ తీసుకెళ్లి వ్యాన్లలోకి ఎక్కించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచుల కు గాయాలయ్యాయి. ప్రభుత్వ నిర్బంధం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నిధులను సర్పంచుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ నిధులను చట్టప్రకారం పంచాయతీలకు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేసి తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

రాజేంద్రప్రసాద్ గృహ నిర్బంధం

సర్పంచుల చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి.రాజేంద్రప్రసాద్‌ను పోలీసులు అడ్డుకుని గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ సమాచారం తెలుసుకున్న టిడిపి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఆయన నివాసానికి చేరుకున్నారు. అందరూ కలసి చలో అసెంబ్లీకి బయలుదేరేందుకు ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట, ఉద్రిక్తత చోటుచేసుకుంది. దీంతో, రాజేంద్రప్రసాద్, టిడిపి నాయకులు అక్కడే రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

వలంటీర్లకు రాజకీయాలొద్దు

- ప్రజలకు మంచి చేసే వారికి సహకరిస్తాం
- వైసిపికి సేవ చేస్తే జైలుకు పంపుతాం
- 'రా... కదిలిరా' బహిరంగ సభలో చంద్రబాబు

బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

వలంటీర్లకు రాజకీయాలొద్దని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు హితవు పలికారు. 'రా... కదలిరా' కార్యక్రమంలో భాగంగా చిత్తూరు జిల్లా జీడీనెల్లూరులో మంగళవారం జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం వస్తే వలంటీర్లను తొలగిస్తారని వైసిపి తప్పుడు ప్రచారం చేస్తోందని, కావాలనే వారిలో అభద్రతా భావం సృష్టిస్తోందని విమర్శించారు. వలంటీర్లకు తాము వ్యతిరేకం కాదన్నారు. ప్రజలకు మంచి చేసే వారికి సహకరిస్తామని తెలిపారు. వైసిపికి సేవ చేస్తే మాత్రం వదలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. జగన్‌కు నమ్ముకుంటే జైలుకు వెళ్తారని హెచ్చరించారు.

దళిత ద్రోహి

'ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళిత ద్రోహి' అని చంద్రబాబు విమర్శించారు. దళితుల ఉద్ధరణకు టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన 27 పథకాలను రద్దు చేయడమే కాకుండా ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌ను నిర్వీర్యం చేశారని వివరించారు. దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘనత వైసిపికే దక్కిందని దుయ్యబట్టారు. దళితుడైన బాలయోగిని టిడిపి హయాంలో పార్లమెంట్ స్పీకర్‌గా పంపించామన్నారు. చిత్తూరు జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో దళితులను వైసిపి మార్చిందని, ఇక్కడ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న నారాయణస్వామి... రెడ్లకు 'జీ హుజూర్' అనాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. స్కూటర్‌లో తిరిగే పెద్దిరెడ్డికి రూ.35 వేల కోట్లు ఎలా వచ్చాయని సత్యవేడు దళిత ఎంఎల్‌ఎ ఆదిమూలం అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు సృష్టించడంలో చంద్రగిరి ఎంఎల్‌ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దిట్టని, ఎర్ర చందనాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నారని మిగతా 2లో

పేట్రేగిన ఎర్రచందనం స్మగ్లర్లు

- కానిస్టేబుల్‌ను వాహనంతో ఢీకొట్టి చంపిన దుండగులు
- రూ.30లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఇద్దరు అరెస్టు

● లోపలి పేజీలో.. ●

ఎస్టీ జాబితాలోకి బోండో, ఖోండ్, పరంగి

- రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- రాజ్యసభలో మూడు, లోక్‌సభలో నాలుగు బిల్లులకు ఓకే

మెగా డిఎస్‌సి కోసం

పిడిఎఫ్ ఎమ్మెల్సీల నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికలకు ముందు సిఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు మెగా డిఎస్‌సి ప్రకటించాలని కోరుతూ శాసన మండలిలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. మంగళవారం మండలి సమావేశం ప్రారంభం కాగానే పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు మండలి చైర్మన్ ప్రకటించారు. దీంతో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తమ స్థానాల్లో నిలబడి ప్లకార్డులు చేతబూని నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో మెగా డిఎస్‌సి అంటే 50 వేల పోస్టులతో ప్రకటించారని, కానీ ఇప్పుడు కేవలం 6,100 పోస్టులతో డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేషన్‌లైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను భారీగా తగ్గించారని ఆరోపించారు.

మండలిలో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు

విద్యావ్యవస్థ డొల్లతనాన్ని బయటపెట్టిన అసర్ నివేదిక

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ వాస్తవ పరిస్థితులను యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్టు (అసర్) బహిర్గతం చేసిందని ,ప్రభుత్వ పాఠశాలల నుంచి డ్రాప్ అవుట్స్ పెరుగుతున్నారని ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన మంగళవారం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన విద్యార్థులు పనులకు వెళ్తున్న విషయాన్ని ఈ నివేదిక బహిర్గతం చేసిందన్నారు. ప్లస్ టు చదువులో ఫలితాలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయకుండా నాణ్యమైన విద్య ఎలా అందుతుందని ప్రశ్నించారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని రూ.107 కోట్లకు తగ్గించారన్నారు.

టిడిపి ఎమ్మెల్యేల సస్పెన్షన్

- ధరల పెరుగుదలపై చర్చించాలని పట్టు
- పోడియంపైకి ఎక్కి నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా రెండో రోజు మంగళవారం టిడిపి ఎమ్మెల్యేలను స్పీకరు తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. సభలో గవర్నరు ప్రసంగానికి స్పీకరు ధన్యవాద తీర్మానం ప్రవేశపెట్టగానే రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు అన్ని నిత్యావసర ధరలు బాగా పెరిగిపోయాయని శాసనసభలో చర్చించాలని టిడిపి సభ్యులు వాయిదా తీర్మానంపై చర్చకు పట్టుబట్టారు. స్పీకరు వాయిదా తీర్మానాన్ని తిరస్కరించడంతో టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజలపై బాదుడే.. బాదుడు అంటూ పెట్రోల్, డీజిల్ ధరలపై ప్లకార్డులు పట్టుకుని చర్చకు అనుమతించాలని పట్టుబట్టారు. స్పీకరు స్పందించకపోవడంతో ఆయన పోడియంపైకి వెళ్లి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దీంతో సభలో ఉన్న టిడిపి సభ్యులందరినీ ఒకరోజు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు ప్రకటించారు. కింజరాపు అచ్చెన్నాయుడు, నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, ఆదిరెడ్డి భవాని, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, ఏలూరి సాంబశివరావు, నిమ్మల రామానాయుడు, గణబాబు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, వెలగపూడి రామకృష్ణబాబు, గద్దె రామ్మోహన్‌ను సభ నుంచి ఒక రోజుపాటు సస్పెండ్ చేశారు. సభలో మార్షల్స్ వచ్చి వారిని బయటకు పంపారు.

2004కి ముందు ఉద్యోగులకు ఒపిఎస్ అమలు చేయండి

- మండలిలో ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఎమ్మెల్సీల వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

2003 నుంచి 2004 సెప్టెంబరు మధ్య నియమించిన ఉద్యోగులకు ఒపిఎస్ అమలు చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ప్రత్యేక ప్రస్తావన ద్వారా పలువురు ఎమ్మెల్సీలు పలు అంశాలను శాసనమండలిలో మంగళవారం ప్రస్తావించారు. వీరికి సిపిఎస్ అమలు చేస్తున్నారని, దీనిని మార్చాలన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు నిర్ణయాన్ని గురుకుల పాఠశాలల సిబ్బందికి, ప్రభుత్వ రంగ సంస్థల సిబ్బందికి అమలు చేయాలన్నారు. 1998 డిఎస్‌సి ద్వారా ఇటీవల ఉద్యోగాలు పొందిన వారికి కూడా 62 ఏళ్ల ఉద్యోగ విరమణ వర్తింపజేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. 1998లో అర్హత సాధించిన ఉపాధ్యాయుల్లో ధ్రువపత్రాలు పరిశీలన పూర్తయిన వారిలో 462 మంది మిగిలిపోయారని, వారికి ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. 84 కొత్త కళాశాలల్లో పోస్టులు భర్తీ చేసిన వారిలో పర్మినెంట్ కాకుండా మిగిలిపోయిన వారిని పర్మినెంటు చేయాలన్నారు. ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. మండల పరిషత్ సమావేశాలకు వివిధ శాఖల అధికారులు వెళ్లడం లేదని, వారంతా హాజరయ్యేలా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

సవరణ

తేది.6.2.2024 సంచికలో అయిదో పేజీలో 'భారీగా పెరిగిన తలసరి ఆదాయం' శీర్షికతో ప్రచురితమైన వార్తలో తలసరి ఆదాయం రూ. 2,42, 479 కోట్లు అని పొరపాటున వచ్చింది. దానిని రూ. 2,42,479 అని చదువుకోగలరు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

నాలుగేళ్లలో 701 దేశద్రోహం కేసులు

- 5023 ఉపా కేసులు

న్యూఢిల్లీ : 2018-2022 మధ్య కాలంలో దాదాపు 701 దేశద్రోహం కేసులు, నేరాలు నమోదయ్యాయని కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ మంగళవారం లోక్‌సభలో తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం-యుఎపిఎ కింద 5,023 కేసులు నమోదయ్యాయని చెప్పారు. అయితే, 2021లో 149గా వున్న దేశద్రోహం కేసులు, 2022లో 68కి తగ్గాయని తెలిపారు. అదే యుఎపిఎ కేసులకు వచ్చేసరికి 2021లో 814 నమోదు కాగా, 2022లో 1005కి పెరిగాయని మంత్రి వ్రాతపూర్వక సమాధానంలో తెలిపారు. ఇదే కాలంలో, దేశద్రోహం కేసుల్లో 788 మందిని అరెస్టు చేసి, 500 మందిపై చార్జిషీట్ దాఖలు చేశామని చెప్పారు. 131 మందిని నిర్దోషులుగా విడుదల చేసినట్లు కూడా తెలిపారు. యుఎపిఎ కింద 8947 మందిని అరెస్టు చేయగా, 6503పై ఛార్జిషీట్లు దాఖలు చేశారు. 550 మందిని నిర్దోషులుగా విడిచిపెట్టారు.

చంద్రబాబును ప్రజలు విశ్వసించరు

- హామీల అమలుకు జగన్ ప్రాధాన్యత
- మంత్రి ఆదిమూలపు సురేష్
- హామీలను విస్మరించారని టిడిపి, పిడిఎఫ్ ఎమ్మెల్సీల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎన్నికల్లో గెలుపు కోసం టిడిపి అధినేత చంద్రబాబు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మరని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శాసనమండలిలో మంగళవారం గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి మంత్రి సమాధానం చెప్పారు. తీర్మానాన్ని ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ప్రవేశపెట్టగా, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి బలపర్చారు. పలువురు టిడిపి, పిడిఎఫ్ సభ్యులు గవర్నరు ప్రసంగంలోని పలు అంశాలపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ.. తమ పార్టీ ఆవిర్భవించిన వెంటనే అధికారంలోకి రాలేదని, దాదాపు తొమ్మిదేళ్ల పాటు ప్రజల తరపున పోరాడామని తెలిపారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చామన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలను బలోపేతం చేయడంతోపాటు పేదలకు సంక్షేమ పథకాలు అందించడం వల్ల రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి 4 శాతానికి తగ్గిందన్నారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో రూపాంతరం చెందిన అంటరానితనం భావజాలం నిర్మూలనకు సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. 2014-19 వరకు కేవలం ఏడాదికి రూ.20 వేల కోట్లను చంద్రబాబు సంక్షేమ పథకాలకు కేటాయిస్తే.. తాము ఏడాదికి రూ.70 వేల కోట్లు కేటాయిస్తున్నట్టు తెలిపారు. టిడిపి హయాంలో నీటి పారుదల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారన్నారు. ఒక దశలో మంత్రి ప్రసంగాన్ని టిడిపి సభ్యులు అడ్డుకుని ఆయన వ్యాఖ్యలను ఖండించారు. పోలవరం పూర్తికాకపోవడానికి టిడిపి ప్రభుత్వం వ్యవహరించిన తీరే కారణమన్నారు.

పరిశ్రమలు రావాలి, ఉపాధి పెరగాలి : కెఎస్ లక్ష్మణరావు

రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో పాటు పరిశ్రమలు, నీటి పారుదల రంగాలు అభివృద్ధి చెందడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గత ఐదేళ్లలో నీటిపారుదల రంగం, పరిశ్రమలు అభివృద్ధి చెందకపోవడం వల్ల ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని అన్నారు. కనీసం రహదారులను కూడా మెరుగుపర్చడం లేదన్నారు. విద్యారంగంలో నాడు-నేడు ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేసినా ఉపాధ్యాయులు లేకపోవడం, లోపభూయిష్టమైన విలీన ప్రక్రియ వల్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. కేవలం 6,100 పోస్టులతో మెగా డిఎస్‌సి అంటున్నారని ఆగ్రహించారు. ఈ పోస్టులు కూడా కేవలం కొన్ని జిల్లాల్లోనే భర్తీ చేస్తున్నారని, చాలా జిల్లాల్లో జీరో ఖాళీలను చూపారని అన్నారు. రేషనలైజేషన్ పేరుతో ఉపాధ్యాయుల పోస్టులను భారీగా కుదించారని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో 15 వేల కానిస్టేబుల్స్ పోస్టులు ఖాళీగా ఉంటే 6 వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి రెండేళ్లయినా ఇంత వరకు భర్తీ కాలేదన్నారు. నీటిపారుదల రంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తికాలేదని, వరికపూడిశలకు శంకుస్థాపన చేసినా పనులు ప్రారంభం కాలేదని, గుంటూరు ఛానల్ విస్తరణ పనులను పట్టించుకోవడం లేదని అన్నారు.

ఉద్యోగులకు రూ.20 వేల కోట్ల బకాయిలు : ఐ వెంకటేశ్వరరావు

గత ఐదేళ్లలో విద్యా రంగం అస్తవ్యస్తంగా మారిందని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ వెంకటేశ్వరరావు ఆరోపించారు. ప్లస్‌టు ఒక ఫెయిల్యూర్ స్టోరీగా మిగిలిపోయిందన్నారు. కళాశాలలో పిజిటిల నియామకం చేయాలన్నారు. ఉద్యోగులకు డిఎ, పిఆర్‌సి బకాయిలు దాదాపు రూ.20 వేల కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. 11 డిఎలలో మూడింటిని మాఫీ చేశారన్నారు. సరెండర్ లీవు సొమ్ము రావడం లేదన్నారు. పిఎఫ్ సొమ్మును ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. సిపిఎస్ రద్దును పట్టించుకోకుండా హామీలన్నీ అమలు చేశామని ఎలా చెబుతారని ప్రశ్నించారు. టిడిపి ఎమ్మెల్సీలు బి రాంగోపాలరెడ్డి, బిటి నాయుడు, శ్రీకాంత్ మాట్లాడుతూ.. గవర్నరుతో రాష్ట్ర ప్రభుత్వం అసత్యాలను పలికించిందన్నారు. జగన్ ఇచ్చిన అనేక హామీలను ఉల్లఘించారని తెలిపారు. మెగా డిఎస్‌సి ఏమైందన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలను ఉల్లంఘించారని అన్నారు. వైసిపి ఎమ్మెల్సీ పండుల రవీంద్ర మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా రాకపోవడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కారణం అన్నారు. ఎమ్మెల్సీలు పి చంద్రశేఖర్ రెడ్డి, కల్పలత, రామచంద్రారెడ్డి తదితరులు మాట్లాడుతూ.. గవర్నరు ప్రసంగం వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. చర్చ అనంతరం గవర్నరుకు ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి మండలి ఆమోదం తెలిపింది.

ఫిట్‌నెస్ ప్రక్రియ ప్రయివేటీకరణను

వాహనదారులపై భారాలను వ్యతిరేకించండి

- సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాహనదారులపై మోపుతున్న భారాలను, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల ప్రక్రియ ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని ప్రజానీకానికి సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు రెండురోజులపాటు విజయవాడలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేసింది. 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కుని రవాణాశాఖ ద్వారా వాహనదారులపై భారీగా భారాలు వేస్తున్నారు. ఫిట్నెస్ (బ్రేక్) సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను జిల్లాల వారీగా బడా కంపెనీలకు కట్టపెట్టేందుకు టెండర్లు పిలవడం సిగ్గుచేటు' అని తీర్మానంలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం, రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోవడం శోచనీయమని విమర్శించింది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడానికి చెల్లించాల్సిన ఫీజులను భారీగా పెంచుతూ ఆదేశాలు ఇవ్వడం గర్హనీయమని పేర్కొంది. దీనివల్ల వాహనదారులపై వెయ్యి కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని తెలిపింది. ఇప్పటికే మోటార్ వాహనాల పన్ను, గ్రీన్ టాక్స్, టోల్ టాక్స్, భారీ పెనాల్టీలతో రవాణా రంగాన్ని, వాహనదారులను దెబ్బతీస్తూ ఇప్పుడు ఫిట్‌నెస్ పేరుతో రూ.700, రూ.900 ఉన్న ఫీజులను రూ.12 వేల నుండి రూ.15 వేలు వరకు పెంచడం దారుణమని విమర్శించింది. రాష్ట్రంలో ఒక కోటీ 46 లక్షల వాహనదారులందరిపై ప్రతి సంవత్సరం ఈ భారం పడుతుందని, ఇప్పటివరకు ద్విచక్ర వాహనాలు, స్వంత కార్లు, ఇతర రవాణాయేతర వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అవసరం లేదని, తాజాగా ద్విచక్ర వాహనాలతో సహా అన్ని వాహనాలను సర్టిఫికెట్ల పరిధిలోకి తీసుకురావడం శోచనీయమని తెలిపింది. ద్విచక్ర వాహనాలకు రూ.800 నుండి రూ.1900 వరకు, ఆటోలు, త్రిచక్ర వాహనాలకు రూ.1,200 నుండి రూ.5,300 వరకు, కార్లు ఇతర లైట్ వాహనాలపై రూ.1,800 నుండి రూ.9,300, మధ్య స్థాయి వాహనాలపై రూ.1,800 నుండి రూ.12,000, భారీ వాహనాలపై రూ.1800 నుండి రూ.15,000 భారం వేస్తున్నారని తెలిపింది. ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడం వల్ల ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులే కాకుండా మరిన్ని రెట్లు అధికంగా వసూలు చేసే ప్రమాదం ఉందన్న ఆందోళనను సిపిఎం వ్యక్తం చేసింది. ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల ప్రక్రియ మొత్తాన్ని కట్టబెడుతున్నారని విమర్శించింది. వైసిపి పెద్దలు, ప్రజాప్రతినిధులు ఈ టెండర్లను దక్కించుకుని, కోట్లాది రూపాయలు సంపాదించడానికి పావులు కదుపుతున్నారని, బినామీ పేర్లతో టెండర్లు దాఖలు చేశారని తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా అధికార పార్టీ నేతల బినామీలకే టెండర్లు కట్టబెట్టాలని ఉన్నతస్థాయి నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని, రాబోయే కాలంలో జిల్లాల వారీగా భారీగా ఫీజులు దండుకునే ప్రమాదం ఉందని తెలిపింది, రవాణాశాఖలో అవినీతిని అరికట్టాల్సిన ప్రభుత్వం, అవినీతికి చట్టబద్ధత కల్పిస్తోందని, అవినీతిని వ్యవస్థీకృతం చేస్తోందని పేర్కొంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియను డీలర్లకు కట్టబెట్టడం వల్ల రూ.400 ఉన్న ఫీజు మూడు వేల నుండి ఐదువేల రూపాయలు వరకు పెరిగాయని, నియంత్రణ లేకుండా పోయిందని ఫిట్నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టడం వల్ల రవాణా శాఖ పూర్తిగా నిర్వీర్యమవుతుందని, జవాబుదారీతనం లేకుండా పోతుందని విమర్శించింది. ప్రైవేట్ సంస్థల దోపిడీకి అడ్డు అదుపు ఉండదని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పథకం అని పేరు చెబుతూ' వాహన శత్రు 'ప్రభుత్వం లాగా వ్యవహరిస్తోందని, తమిళనాడు, తెలంగాణ, కేరళ తదితర రాష్ట్రాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడానికి అంగీకరించలేదని పేర్కొంది. ఎపిలో వైసిపి ప్రభుత్వం కేంద్రానికి పూర్తిగా లొంగిపోయి, వాహనదారులను బలి తీసుకుంటోందని, ఈ టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలని, పాత రేట్లకు ప్రభుత్వమే రవాణా శాఖ ద్వారా ఫిట్‌నెస్

సర్టిఫికెట్లు జారీచేయాలని కోరింది. ద్విచక్ర, నాన్ ట్రాన్స్‌పోర్టు వాహనాలను ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పరిధిలోకి తీసుకురాకుండా నివారించాలని, గతంలో ఉన్న పద్ధతే కొనసాగించాలని, టెండర్లు రద్దు, భారీగా పెంచిన ఫీజులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చింది. వాహనదారులందరూ ఈ ఉద్యమంలో కలిసి రావాలని కోరింది.

రూ. 3 లక్షల కోట్లకుపైనే...!

- భారీగా ఓట్ ఆన్ అక్కౌంట్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం భారీగానే ప్రతిపాదించనుందని తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం మూడు లక్షల కోట్ల రూపాయలకు పైనే ప్రతిపాదనలు సిద్ధమైనాయి. నేటి (బుధవారం) ఉదయం ఎనిమిది గంటలకు జరగనున్న మంత్రివర్గ సమావేశంలో బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తీసుకోనున్నారు. అనంతరంరవపదకొండు గంటలకు శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్ పూర్తిగా ఎన్నికల బడ్జెట్‌గానే ఉంటుందని తెలుస్తోంది. సంక్షేమ పథకాలకు, మరిన్ని ఎక్కువ కేటాయింపులు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

గత ఏడాది 2,79,279 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, ఈసారి 3.12 లక్షల కోట్ల నుంచి 3.13 లక్షల కోట్ల మధ్య ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిసింది. యువతను ఆకట్టుకునేందుకుగాను ఉద్యోగాల కల్పన, యువతకు ఇతర ఉపాధి రంగాలకు కూడా గతేడాది కన్నా ఎక్కువ నిధులు కేటాయించే అవకాశాలు ఉంటాయని సమాచారం. అయితే అభివృద్ధి కూడా తమ లక్ష్యాల్లో భాగమని చెప్పుకొనేందుకుగాను గతేడాది కంటే ఎక్కువ నిధులను పెట్టుబడి వ్యయంగా చూపించేందుకు ఆస్కారం ఉందని అధికార వర్గాల సమాచారం. తాజా ప్రతిపాదనల్లో రూ. 2.50 లక్షల కోట్ల నుంచి 2.60 లక్షల కోట్ల వరకు రెవెన్యూ వ్యయానికే కేటాయించనున్నారని సమాచారం. పెట్టు బడి వ్యయానికి కేవలం 35 వేల కోట్ల వరకు కేటాయింపులు ఉండవచ్చునని చెబుతున్నారు.

రుణమాఫీ, ఉచిత ప్రయాణంపై ఆలోచన!

రైతులను ఆకర్షించేందుకుగాను రుణ మాఫీపై ప్రభుత్వం సమాలోచన చేసినట్లు తెలిసింది. గత ప్రభుత్వ హయాంలో రుణ మాఫీ అమలు చేసినా, తరువాత నిలిపివేశారు. అయితే ఎన్నికల సమయం కావడంతో మరోసారి రుణమాఫీపై చర్చించినట్లు తెలిసింది. అలాగే మహిళలకు ఉఉచిత బస్సు ప్రయాణంపై గత నెల్లోనే చంద్రబాబు ప్రకటించడం, దానిపై ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆర్టీసీ అధికారులతో చర్చించడం జరిగింది. ఇదే అంశాన్ని బడ్జెట్‌లో పెడితే ఎలా ఉంటుందన్న కోణంలో ఆర్థికశాఖతో చర్చలు జరిపినట్లు సమాచారం.

సదస్సులో మాట్లాడుతున్న ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెసి.జేమ్స్

రైల్వే ప్రైవేటీకరణ, ఆస్తుల అమ్మకం ఆపాలి

- ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెసి.జేమ్స్

ప్రజాశక్తి - అజిత్‌సింగ్‌నగర్ (విజయవాడ)

రైల్వేలో ప్రయివేటీకరణను, రైల్వే ఆస్తుల అమ్మకాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ తీర్మానించింది. "రన్నింగ్ స్టాఫ్‌పై అమానుష పని భారం - ప్రయాణికుల భద్రతకు ముప్పు' అనే అంశంపై విజయవాడ డిఆర్‌ఎం కార్యాలయం సమీపంలోని రైల్వే ఇనిస్టిట్యూట్‌లో మంగళవారం సదస్సు జరిగింది. సదస్సులో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కెసి.జేమ్స్ మాట్లాడుతూ రైల్వే శాఖ చర్యలతో ప్రయాణికుల భద్రతపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. రన్నింగ్ స్టాఫ్ ఖాళీలను భర్తీ చేయకపోవడంతో ఉన్న సిబ్బందిపై అధిక పని భారం పడుతోందని తెలిపారు. అపరిమిత పని గంటలతో అలసటకు గురవుతున్నారని, నిరంతరాయంగా సాగుతున్న రాత్రి విధులతో తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. వారాంతపు సెలవు లేకపోవడంతో ఎక్కువ కాలం కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తోందన్నారు. అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.బాలచంద్రన్ మాట్లాడుతూ అనారోగ్యం బారినపడినా సిక్ లీవ్‌లను తిరస్కరిస్తున్నారని తెలిపారు. సిబ్బందికి టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ఉంటోందన్నారు. ప్రకృతి సహజమైన కాలకత్యాలకు విరామ సమయం, భోజన విరామ సమయం లేకుండా పోతున్నాయని తెలిపారు. ఈస్ట్‌కోస్ట్ జోనల్ ప్రెసిడెంట్ ఎస్‌కె.చౌబే మాట్లాడుతూ అడ్మినిస్ట్రేషన్ ద్వారా భద్రతా ఉల్లంఘనలు, కఠినమైన, అనుచితమైన పనిష్మెంట్లతో మనోవేదనకు గురవుతున్నారని అన్నారు. వివిధ కమిటీల భద్రతా సిఫార్సులను అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ సదస్సులో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వి.వి.ఎల్.నరసింహులు మాట్లాడారు. విజయవాడ, గుంతకల్, గుంటూరు, నంద్యాల, రేణిగుంట, తిరుపతి, రాజమండ్రి, బిట్రగుంట తదితర దక్షిణ మధ్య రైల్వేలోని పలు ప్రాంతాల నుంచి రన్నింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

దొంగ ఓట్లపై విచారణకు డిమాండ్

- సిఇఒకు టిడిపి వినతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని దొంగ ఓట్లపై సిబిఐ విచారణ జరిపించాలని టిడిపి కోరింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనాకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో గెలవడం కోసం సిఎం వైఎస్ జగన్ తప్పుడు విధానాలను అనుసరిస్తున్నారని తెలిపారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించుకుంటూ ఎన్నికల్లో లబ్ధి పొందాలని జగన్ ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. వలంటీర్లను ఇంటింటికీ పంపి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. కులగణన పేరుతో వలంటీర్లు ప్రజల వేలిముద్రలతో సహా వ్యక్తిగత సమాచారం మొత్తం సేకరిస్తున్నారని, టిడిపి, ఇతర పార్టీల సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో నియమితులైన వారిలో కొందరు ఐప్యాక్ విభాగం సిబ్బంది ఉన్నారని, వీరు తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని పేర్కొన్నారు.

అసెంబ్లీ వేదికగా సిఎం అబద్ధాలు : యనమల

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన అసమర్థత, అస్తవ్యస్త పాలనను కప్పిపుచ్చుకోవడానికి అసెంబ్లీ వేదికగా అబద్ధాలను ప్రచారం చేసే ప్రయత్నం చేస్తున్నారని శాసనమండలి ప్రతిపక్షనేత యనమల రామకృష్ణుడు విమర్శించారు. వైసిపి ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు అప్పు చేసిందని, సిఐసికి కూడా తెలియని, చెప్పని అప్పులు వంటివి ఉన్నాయని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ, అధ్వానం అని, అప్పులపై వడ్డీలు చెల్లించేందుకు రోజువారీ ఖర్చులకు అప్పు తెస్తున్నారని అన్నారు.

చంద్రబాబు కోసమే పవన్ పార్టీ

- మంత్రి చెల్లుబోయిన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే వాళ్లే రాజకీయ పార్టీ పెడతారని, పవన్‌కల్యాణ్ మాత్రం చంద్రబాబు కోసమే జనసేన పార్టీని ఏర్పాటు చేశారని సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. లోకేష్‌ను అవినీతిపరుడని విమర్శించిన పవన్‌కల్యాణ్ ఇప్పుడు లోకేష్‌తో అంటకాగుతున్నారన్నారు. ఎన్‌టిఆర్ కుటుంబానికి ద్రోహం చేసిన చంద్రబాబుకు పవన్‌కల్యాణ్ వంతపాడుతున్నారన్నారు. పేదలకు సాయం చేస్తున్న జగన్‌ను ఓడిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు.

జగన్ వెంటే ఉంటా : తిప్పేస్వామి

సార్వత్రిక ఎన్నికల్లో తనకు వైసిపి టికెట్ ఇవ్వకున్నా.. తాను జగన్ వెంటే ఉంటానని మడకసిర ఎమ్మెల్యే ఎం తిప్పేస్వామి అన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వల్లే తాను రాజకీయాల్లోకి వచ్చానని, 45 ఏళ్లుగా వైఎస్ కుటుంబంతో తనకు అనుబంధం ఉందని చెప్పారు.

పార్టీ మారతానన్న వార్తల్లో నిజం లేదు : సుధాకర్

వైసిపిపై అసంతృప్తితో తాను పార్టీ మారాతానని వస్తున్న వార్తల్లో నిజం లేదని కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ తెలిపారు. వ్యవస్థలో మార్పులు చోటుచేసుకుంటున్న క్రమంలో కొన్ని ఇబ్బందులు ఉంటాయని, అంతమాత్రాన అసంతృప్తితో ఉన్నట్లు కాదని అన్నారు.

బిసి స్పీకరు అంటే టిడిపికి గౌరవం లేదు : జోగులు

టిడిపి సభ్యులు అసెంబ్లీలో బిసి స్పీకరుపై పేపర్లు చింపి విసరడం దుర్మార్గమని రాజాం ఎమ్మెల్యే కె జోగులు అన్నారు. బిసి స్పీకరు అంటే టిడిపికి కనీస గౌరవం లేదన్నారు. గవర్నరు ప్రసంగాన్ని టిడిపి రాజకీయం చేస్తోందన్నారు.

అన్నపై షర్మిల విమర్శలు తగవు : పేర్ని నాని

ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన జగన్ పక్షానే ప్రజలు ఉన్నారని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. షర్మిల శత్రువులతో కలిసి సొంత అన్నపై విమర్శలు చేస్తున్నారన్నారు. సిఎం జగన్‌పై లేనిపోని విమర్శలు చేయడాన్ని ఆయన అభిమానులు చూస్తూ ఊరుకోరన్నారు. తల్లిని తిట్టిన వాళ్ల పల్లకి మోసే పవన్‌కల్యాణ్‌కు బంధాలు, బంధుత్వాలు గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.

గవర్నరు ప్రసంగం

రాష్ట్రాభివృద్ధిని ప్రతిబింబించింది

- వైసిపి ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

శాసనసభలో గవర్నరు జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ప్రసంగంలో రాష్ట్రాభివృద్ధి ప్రతిబింబించిందని సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబు పేర్కొన్నారు. గవర్నరు అబ్దుల్ నజీర్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపై మంగళవారం శాసనసభలో టిజెఆర్ సుధాకర్‌బాబు మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలతోపాటు విద్య, వైద్య రంగాల్లో దేశంలో ఆదర్శనీయమైన కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.

వాస్తవాలను ఓర్వలేక పారిపోయిన టిడిపి : బి మధుసూదన్‌రెడ్డి

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి సంబంధించి వాస్తవాలను గవర్నరు ప్రసంగంలో వచ్చాయని, వాటిని ఓర్వలేక టిడిపి సభ్యులు సభ నుంచి పరారయ్యారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బి మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. టిడిపికి చిత్తశుద్ధి ఉంటే చర్చల్లో పాల్గొనాలని, అలా కాకుండా పారిపోవడం వారి పిరికితనానికి నిదర్శనమని అన్నారు. గవర్నరు ప్రసంగాన్ని అడ్డుకుని అవమానించడం తగదని అన్నారు.

అద్భుతమైన పనితీరు : అబ్బయ్య చౌదరి

జగన్ ప్రభుత్వం అద్భుతమైన పనితీరు కనబరుస్తోందని దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి అన్నారు. 2014 నుంచి 2019 మధ్య చంద్రబాబు ప్రభుత్వం కేవలం 34 వేల ఉద్యోగాలను కల్పించగా, జగన్ ప్రభుత్వం 4.93 లక్షల మందికి ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించిందన్నారు. విద్య, వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందన్నారు.

మండలి నుంచి టిడిపి వాకౌట్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, మెగా డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని కోరుతూ మండలిలో టిడిపి సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించినట్లు ఛైర్మన్ మోషెన్ రాజు ప్రకటించారు. దీంతో టిడిపి సభ్యులు పోడియం వద్దకు చేరి నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం సభను పది నిమిషాలు వాయిదా వేస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభం కాగానే టిడిపి సభ్యులు పోడియం వద్ద నిరసన తెలిపారు. చర్చకు ఛైర్మన్ అనుమతించకపోవడంతో ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా టిడిపి సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. టిడిపి సభ్యులు బిటి నాయుడు, చిరంజీవిరావు, భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, దువ్వారపు రామారావు వాకౌట్ చేశారు.

న్యాయవాదుల సంక్షేమ నిధి

సవరణ చట్టం బిల్లులు ఆమోదం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాల సంక్షేమ నిధి సవరణ చట్టంకు రూపొందించిన బిల్లులను శాసనసభ, శాసనమండలి మంగళవారం ఆమోదించాయి. రిజిస్ట్రర్ చేసుకున్న గుమస్తాలకు కూడా ఈ చట్టం సవరణ వర్తిస్తుందని బిల్లులను ప్రవేశపెట్టిన మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కోర్టుల్లో వకాలత్ హాజరు మెమోపై వున్న స్టాంప్ డ్యూటీని రూ.20 నుంచి రూ.250లకు పెంచుతూ ఆమోదించారు. ఇందులో న్యాయవాద సంక్షేమ నిధికి రూ.228, న్యాయవాద గుమస్తాలకు రూ.22లను జమచేయాలని చట్టసవరణ చేశారు. అయితే న్యాయవాద గుమస్తాలకు కనీస వేతనాలు కూడా అందటం లేదని, వారు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని పిడిఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చెప్పారు. ఎంతమంది న్యాయవాద గుమస్తాలు ఉన్నారని ప్రశ్నించారు. కేవలం 1500 మంది ఉన్నట్టు మంత్రి తెలపగా, గుంటూరు, కృష్ణా జిల్లాల్లోనే 1,500 మంది ఉన్నారని లక్ష్మణరావు పేర్కొన్నారు. అందరినీ ఈ నిధి పరిధిలోకి తేవాలన్నారు. అలాగే న్యాయవాదుల సంక్షేమ నిధి చట్టం అమలు కోసం 13 జిల్లాల నుంచి బార్ కౌన్సిల్ నుంచి ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేయాలని, ఇందులో ఒక సభ్యుడు రాయలసీమ జిల్లాల నుంచి వుండాలనే చట్టసవరణకు సభలు ఆమోదించాయి.

వలంటీర్లకు రాజకీయాలొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. కాబట్టే, ఆయనను ఒంగోలుకు ముఖ్యమంత్రి జగన్ ప్రమోషన్ ఇచ్చారని చంద్రబాబు దుయ్యబట్టారు. వైసిపి పాలనలో వేలాది టన్నుల ఎర్ర చందనం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిపోతోందని విమర్శించారు. స్మగ్లర్లు పోలీసులపై దాడులకు, హత్యలకు పాల్పడుతున్నారని, ఎఆర్ కానిస్టేబుల్ హత్యే దీనికి తాజా నిదర్శమని అన్నారు.

ఓట్ల దొంగలు ఉన్నారు... జాగ్రత్త

రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని చంద్రబాబు విమర్శించారు. ప్రతి ఓటరు తమ ఓటు ఉందో? లేదో? చెక్ చేసుకోవాలని సూచించారు. వైసిపి పాలనలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు, రైతులకు, మహిళలకు ఇలా... అందరికీ అన్యాయం జరిగిందని, అందరికీ ద్రోహం చేసిన పార్టీ వైసిపియేనని విమర్శించారు. రాజకీయ కక్షలు, వేధింపులతో పారిశ్రామికవేత్తలను, వ్యాపారులను రాష్ట్రం నుంచి తరిమేస్తోందని దుయ్యబట్టారు. ఈ సభలో మాజీ మంత్రి అమరనాథరెడ్డి, చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నాని, పూతలపట్టు అభ్యర్థి మురళీమోహన్, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దూడపై పెద్ద పులి దాడి

ప్రజాశక్తి - పోలవరం

ఆవు దూడపై పెద్ద పులి దాడి చేసి చంపిన ఘటన ఏలూరు జిల్లా పోలవరం మండలం ఉడతపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపికొండలు అభయారణ్యంలోకి వెళ్లిపోయిందనుకున్న పెద్దపులి ఏలూరు జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. ఆవు దూడపై పులి దాడి చేసి చంపిందని మంగళవారం ఉదయం గుర్తించిన ఉడతపల్లి గ్రామ గిరిజనులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ అధికారులు అక్కడికి చేరుకుని పులి అడుగుజాడలను గుర్తించారు. ఉడతపల్లి, గడ్డపల్లి పరిసర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం ఏడు గంటల వరకూ ఎవరూ బయట సంచరించ వద్దని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దావీదు రాజు హెచ్చరించారు. పగటి వేళలోనూ అడవిలోకి, వ్యవసాయ పనుల్లోకి ఒంటరిగా వెళ్లొద్దని, గుంపులుగా వెళ్లాలని సూచించారు.

బ్రేక్ దర్శనం సందర్శకులకు ఎస్ఎంఎస్ 'పే' సిస్టమ్

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి దర్శనం కోసం విచక్షణ కోటాలో కేటాయించే బ్రేక్ దర్శనం టికెట్లు పొందే సందర్శకుల సౌకర్యార్థం టిటిడి నూతనంగా ఎస్ఎంఎస్ పే సిస్టమ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి ఒకటో తేదీ నుండి ఈ విధానాన్ని అమలు చేస్తోంది. నూతన విధానంలో ఎస్ఎంఎస్ ద్వారా పే లింక్‌ను పంపుతారు. సందర్శకులు ఆ లింక్‌పైన క్లిక్ చేసి యుపిఐ లేదా క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు ద్వారా ఆన్‌లైన్‌లో సొమ్ము చెల్లించి ఎంబిసి-34 కౌంటర్ వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా బ్రేక్ దర్శన టికెట్లు ప్రింట్ తీసుకోవచ్చు. ఇప్పటికే ఆఫ్‌లైన్‌లో సిఆర్‌ఒలో లక్కీడిప్ ద్వారా ఆర్జిత సేవా టికెట్లు పొందుతున్న వారికి ఈ విధానం అమలు చేస్తున్నారు.

ఎస్‌సి కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాల, మాదిగ, రెల్లి ఎస్‌సి కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కెవిపిఎస్ రాష్ట్ర, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి మంగళవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జునకు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, సాంఘిక సంక్షేమశాఖ కమిషనరుకు మెయిల్ ద్వారా వినతులు పంపారు. శాసనసభలో ప్రవేశపెట్టనున్న ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో మాల, మాదిగ, రెల్లి కార్పొరేషన్‌లకు నిధులు కేటాయించాలని కోరారు. శ్మశానవాటికల కొనుగోళ్ల కోసం నిధులివ్వాలని, అర్హులైన ప్రతి డప్పు కళాకారుడుకూ పెన్షన్ ఇవ్వాలని కోరారు.

విషపు టీ తాగిన ఘటనలో మరో ఇద్దరు మృతి

- నాలుగుకు చేరిన మృతుల సంఖ్య

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

భర్త, పిల్లలకు ఎలుకల మందు కలిపిన టీ ఇచ్చిన ఘటనలో మరో విషాదం చోటుచేసుకుంది. ఇప్పటికే ఇద్దరు కుమారులు మృతి చెందగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఉమేశ్వర్ (3), గుంటూరు జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న తల్లి వసంతబాయ్ (28) మంగళవారం మృతి చెందారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలం నారాయణరెడ్డిపురంలో గత ఆదివారం భార్యాభర్తలైన రవినాయక్, వసంతబాయ్ మధ్య వివాదం వచ్చింది. కోపాన్ని తట్టుకోలేక వసంతబాయ్ టీలో ఎలుకల మందు కలిపి తన ముగ్గురు బిడ్డలతోపాటు భర్త రవినాయక్‌కు ఇచ్చి తానూ తాగింది. అదేరోజు ఈశ్వర్ (3) మృతి చెందగా మిగతావారంతా ఆస్పత్రి పాలయ్యారు. భానుప్రకాష్ (13), ఉమేశ్వర్ (3) పరిస్థితి విషమంగా ఉండడంతో సోమవారం హైదరాబాద్‌కు తరలిస్తుండగా భానుప్రకాష్ మార్గమధ్యలోనే మరణించారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ ఉమేశ్వర్ కూడా మంగళవారం మృతి చెందారు. మరోవైపు గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వసంతబాయ్ మంగళవారం సాయంత్రం మరణించారు. ఎలుకల మందు కలిపిన టీ తాగిన ఐదుగురిలో నలుగురు మృతి చెందగా రవినాయక్ నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. చిన్నారుల మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు పోలీసులు అప్పగించారు.

కాలయాపన తగదు

- సమ్మె విరమణ హామీలపై వెంటనే జిఒలు విడుదల చేయండి
- కలెక్టరేట్ల ఎదుట మున్సిపల్ కార్మికుల ఆందోళన

అనంతపురం కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి- యంత్రాంగం

సమ్మె విరమణ నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఉద్యమించారు. కాలయాపన చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ఆందోళన కొనసాగించారు. ఇంజనీరింగ్ విభాగం వర్కర్లకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు రూ.18,500 జీతం ఇవ్వాలని, సమ్మె విరమణ సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన హామీలపై వెంటనే జిఒలు విడుదల చేయాలని నినాదాలు చేశారు. జనవరి నెల ముగిసినా జిఒలు విడుదల చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనకు అనుమతి లేదంటూ శ్రీసత్యసాయి జిల్లాలో పలువురు సిఐటియు, మున్సిపల్ యూనియన్ నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు.

అనంతపురం కలెక్టరేట్ ఎదుట మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. ఎర్రటి ఎండలో రోడ్డుపైన కూర్చొని ఆందోళన చేపట్టారు. అనంతరం డిఆర్‌ఒను కలిసి వినతిపత్రం అందజేశారు. విజయనగరం, పార్వతీపురం మన్యం కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు. విజయనగరంలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ 16 రోజుల సమ్మె సందర్భంగా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ రాతపూర్వకంగా ఇచ్చిన హామీలకు జిఒలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. నెల్లూరులో విఆర్‌సి గ్రౌండ్ నుంచి మున్సిపల్ కార్మికులు ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకుని అక్కడే ధర్నా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జిఒ విడుదల చేయాలని నినదించారు. జనవరి కల్లా ఇస్తామన్న జిఒలు.. ఫిబ్రవరి వచ్చినా విడుదల చేయకపోవడాన్ని ఆక్షేపించారు. వైఎస్‌ఆర్ జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేటలో నిరసనలు తెలిపారు. శ్రీకాకుళంలో నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఏలూరులో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని యూనియన్ ప్రతినిధి బృందం అందించింది. జివిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు.



మాట్లాడుతున్న డిఇఒ వెంకటేశ్వరరావు

సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

- జిల్లా విద్యాశాఖాధికారి కె వెంకటేశ్వరరావు
- రాష్ట్ర స్థాయి సైన్స్ కళాజాతా ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శాస్త్రీయ దృక్పథాన్ని అలవరుచుకుని, సృజనాత్మకతను పెంపొందించుకుని మూఢనమ్మకాలను విడనాడాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం ఏడు రోడ్ల కూడలిలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన రాష్ట్ర స్థాయి సైన్స్ కళాజాతాను ఆయన ప్రారంభించారు. ఈ నెల 18న అనంతపురంలో ఈ జాతా ముగియనుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్‌తోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. శాస్త్ర, సాంకేతికత విజ్ఞానాన్ని భవిష్యత్ తరానికి అందించినప్పుడే దేశం అన్నిరంగాల్లో ముందడుగు వేస్తుందని తెలిపారు. మూఢనమ్మకాల పంజరాల్లో చిక్కుకున్న ప్రజలను విజ్ఞాన రంగాల వైపు మళ్లించేలా యువత ముందుకు రావాలని కోరారు. డిప్యూటీ డిఇఒ విజయ కుమారి మాట్లాడుతూ మూఢనమ్మకాలను సమాజం నుంచి దూరం చేయాలని పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి జి మురళీధర్ సైన్స్ కళాజాతా విశిష్టతను వివరించారు. జాతాలో కళా బృందాలు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా చైతన్యం కల్పించేలా నాటికలు, గీతాలతో కళారూపాలను ప్రదర్శించాయి. కార్యక్రమంలో విశ్రాంత డిఇఒ బి మల్లేశ్వరరావు, రెడ్‌క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి జగన్మోహనరావు, పూర్వ డైట్ ప్రిన్సిపల్ కె అప్పారావు, గరిమెళ్ల అధ్యయన వేదిక అధ్యక్షులు విజికె మూర్తి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి జి గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి ప్రాణదానం

- బ్రెయిన్‌డెడ్ మహిళ అవయవదానం

ప్రజాశకి - కర్నూలు హాస్పటల్

ఆ మహిళ నలుగురికి ప్రాణదానం చేశారు. తాను చనిపోయినా ఇతరులకు అవయవదానం చేసి వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు. కొంతకాలంగా మూర్ఛవ్యాధితో బాధపడుతున్న పావనీలత (28) బ్రెయిన్ డెడ్‌తో మంగళవారం చనిపోయారు. కుటుంబసభ్యులు అవయవదానానికి ముందుకు రావడంతో ఆమె రెండు కిడ్నీలు, రెండు కళ్లు, ఊపిరితిత్తులు, లివర్‌ను దానం చేశారు. ఒక కిడ్నీ కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి, మరో కిడ్నీ కర్నూలులోనీ కిమ్స్ ఆస్పత్రికి, ఊపిరితిత్తులను హైదరాబాదులోని కిమ్స్‌కు, లివర్‌ను విజయవాడలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. రెండు కళ్లను కర్నూలులోని రెడ్ క్రాస్ సంస్థకు అప్పగించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ అవయవాలను గ్రీన్ ఛానల్ ద్వారా తరలించారు.

కర్నూలుకు చెందిన పావనీలతకు మహబూబ్‌నగర్ జిల్లా నరసారావుపల్లెకు చెందిన శ్రీనివాస్‌రెడ్డితో వివాహమైంది. గత కొంతకాలంగా మూర్ఛవ్యాధితో ఆమె బాధపడుతున్నారు. మూడు సంవత్సరాల క్రితం భర్త శ్రీనివాస్‌రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతి చెందారు. పావనీలత మెదడుకు రక్త సరఫరా నిలిచిపోయి కోమాలోకి వెళ్లారు. కర్నూలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఒక్కగానొక కుమార్తె జోష్న (5) అనాథగా మిగిలారు. బాలికను చదివించడానికి రెడ్‌క్రాస్ సంస్థ ముందుకొచ్చింది.

ఎంజి మోటార్ 100 ఏళ్ల ఆఫర్లు

న్యూఢిల్లీ : ఎంజి మోటార్స్ తన 100 ఏళ్ల వేడుకల సందర్భంగా పలు ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. కొనుగోలుదారులకు తగ్గింపు ధరలతో తమ వాహనాలను అందిస్తున్నట్లు పేర్కొంది. ఎంజి జడ్ఎస్ ఇవి ఎగ్జిక్యూటివ్ వేరియంట్ రూ.18.98 లక్షల నుంచి ప్రారంభమవుతుందని పేర్కొంది. ఎంజి కామెట్ స్మార్ట్ ఇవిని రూ.6.99 లక్షలతో సొంతం చేసుకోవచ్చని తెలిపింది. ఎంజి హెక్టర్ రూ 14.94 లక్షల వద్ద ప్రారంభమవుతుందని వెల్లడించింది.

ఎల్ఐసి నుంచి కొత్త ఇండెక్స్ ప్లస్ పాలసీ

ముంబయి : బీమా దిగ్గజం ఎల్ఐసి కొత్త పాలసీని ఆవిష్కరించింది. ఇండెక్స్ ప్లస్ పేరిట యూనిట్ లింక్డ్, రెగ్యులర్ ప్రీమియం, వ్యక్తిగత లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీని అందుబాటులోకి తెచ్చినట్లు ఆ సంస్థ తెలిపింది. జీవిత బీమా కవరేజీతో పాటు పొదుపునకు ఇది మద్దతు చేస్తుందని ఎల్ఐసి చైర్మన్ సిద్దార్థ మోహంతి తెలిపారు. షరతులకు లోబడి ఐదేళ్ల లాకిన్ పీరియడ్ అనంతరం పాక్షికంగా ఉపసంహరించుకునే వీలుందన్నారు. గ్యారంటీడ్ అడిషన్స్ కూడా ఉంటాయన్నారు. నిర్దిష్ట గడువు ముగిసిన అనంతరం వార్షికంగా చెల్లించే ప్రీమియంలో కొంత శాతాన్ని గ్యారంటీ జోడింపుగా యూనిట్ ఫండ్‌కు జమ చేస్తామన్నారు. ప్లాన్‌లో చేరేందుకు కనీస వయసు 90 రోజులు. గరిష్ఠ వయో పరిమితి హామీ మొత్తం ఆధారంగా 50 లేదా 60 సంవత్సరాలుగా ఎల్ఐసి నిర్ణయించింది. పాలసీ వివరాలు.. కనీస హామీ మొత్తం వార్షిక ప్రీమియంకు 7 నుంచి 10 రెట్లు. మెచ్యూరిటీకి కనీస వయసు 18 సంవత్సరాలు కాగా గరిష్ఠ వయసు 75 లేదా 85 సంవత్సరాలు. కనీస కాలపరిమితి 10 లేదా 15 సంవత్సరాలు. కనీస ప్రీమియం ఏడాదికి రూ.30,000, అర్ధ సంవత్సరానికి రూ.15,000, త్రైమాసికానికి రూ.7,500, నెలవారిగా రూ.2,500గా నిర్ణయించింది. ఎన్ఎస్ఇ 100 ఇండెక్స్ లేదా ఎన్ఎస్ఇ నిఫ్టీ 50లలోని ఎంపిక చేసిన షేర్లలో పెట్టుపెడులు పెట్టే ఫ్లెక్సి గ్రోత్ ఫండ్ లేదా ఫ్లెక్సి గ్రోత్ ఫండ్‌లో ఏదైనా ఎంచుకునే అవకాశం ఉంది. మెచ్యూరిటీ సమయానికి పాలసీదారుడు జీవించి ఉన్నట్టయితే యూనిట్ ఫండ్ విలువతో సమానమైన మొత్తం చెల్లించనున్నట్లు ఎల్ఐసి తెలిపింది.

పర్చూరు ఎమ్మెల్యే కేసులో పోలీసులకు హైకోర్టు చీవాట్లు

- 41ఏ నోటీసులు ఇవ్వాలి..
- ఏలూరి వివరణ తీసుకోవాలని ఆదేశం

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై పెట్టిన అక్రమ కేసులో హైకోర్టు రాష్ట్ర పోలీసులకు చీవాట్లు పెట్టింది. ఏడేళ్లలోపు జైలు శిక్షకు వీలున్న కేసులలో సిఆర్‌పిసి సెక్షన్ 41ఏ నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేయడానికి ప్రయత్నించడమేంటని ప్రశ్నించింది. మంగళవారం రెండో రోజు ఎమ్మెల్యే ఏలూరి పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసు విషయమై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో 41ఏ నోటీసు నిబంధనలు అనుసరిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. ఈ మేరకు పోలీసులు మెమో దాఖలు చేశారు. మెమోలోని వివరాలను హైకోర్టు నమోదు చేసింది. నోటీసులు ఇచ్చి ఎమ్మెల్యే ఏలూరి వివరణ తీసుకోవాలని పోలీసులకు హైకోర్టు సూచించింది.

హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు..

పోలీసులు అరెస్టు చేస్తారని ఎంపి, ఎమ్మెల్యేలే భయపడుతుంటే సామాన్యుల పరిస్థితి ఏంటని హైకోర్టు సోమవారం ఘాటుగా వ్యాఖ్యానించింది. పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఏలూరి కోర్టును ఆశ్రయించి ముందస్తు మధ్యంతర బెయిలు మంజూరు చేయాలని సిఆర్‌పిసి 41ఏ నిబంధనలు పాటించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రెండో అనుబంధ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలో హైకోర్టు పై విధంగా స్పందించింది. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఇప్పటికే ఆరుగురిని అరెస్ట్ చేసి జైలుకు పంపడాన్ని హైకోర్టు దృష్టికి ఏలూరి తీసుకెళ్లారు. దీంతో కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించింది.

కక్షపూరితంగా కేసు : టిడిపి

పర్చూరు నియోజకవర్గంలో వైసిపి నేతలు నిబంధనలకు విరుద్ధంగా అర్హులైన వేలాది మంది ఓట్లు తొలగించేందుకు ఫాం-7లు దరఖాస్తు చేశారని టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై ప్రభుత్వ యంత్రాంగం వైసిపి నేతలకు అనుకూలంగా వ్యవహరించి నిబంధనలు తుంగలో తొక్కడంతో ఎమ్మెల్యే ఏలూరి పూర్తి సాక్షాధారాలతో హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. దీంతో హైకోర్టు పలువురు పోలీసు ఉన్నతాధికారులపై చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కొందరు ప్రభుత్వ పెద్దలు, అధికార యంత్రాంగం, వైసిపి నేతలు కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి కక్ష సాధిస్తున్నారని ఆరోపించారు. కోర్టు తీర్పుతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నిబంధనల ప్రకారం నడుచుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

ప్రతిమామూర్తికి డాక్టరేట్ అందజేస్తున్న నజీర్

ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి

- వైఎస్ఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో జస్టిస్ అబ్దుల్ నజీర్
- 60 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ (విజయవాడ)

ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు కృషి చేస్తోందని రాష్ట్ర గవర్నర్, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయ ఛాన్సలర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 26వ స్నాతకోత్సవం విజయవాడలోని ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో వివిధ కోర్సుల్లో ప్రతిభ కనబర్చిన 60 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాతో పాటు మెడల్స్, బహుమతులను గవర్నర్ ప్రదానం చేశారు. ప్రపంచంతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. డాక్టర్ ఆఫ్ సైన్స్ (హానరీస్ కాసా)లో డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించిన బెంగళూరులోని నిమ్హాన్స్ (నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ అండ్ న్యూరో సైన్సెస్) సైకియాట్రీ సీనియర్ ప్రొఫెసర్, డైరెక్టర్ డాక్టర్ ప్రతిమామూర్తిని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. సమాజంలో వైద్యరంగానికి ప్రత్యేక గుర్తింపు ఉందని, నిరుపేదలకు ఉపయోగపడేలా సేవాభావంతో వైద్యసేవలు అందించాలని, నిజాయితీగా పనిచేయాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగికి చికిత్స అందించడమే కాదు రోగి కళ్లలో ఆనందం నింపి క్షేమంగా ఇంటికి పంపించాలన్నారు. ఆరోగ్యశ్రీ క్రింద చికిత్స వ్యయపరిమితిని రూ.25 లక్షలకు పెంచడంతో పాటు 3,257 వైద్య ప్రక్రియలతో సహా అన్ని రకాల కేన్సర్ వ్యాధులకు ఎలాంటి వ్యయ పరిమితి లేకుండా ఉచితంగా చికిత్స అందించడం శుభ పరిణామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న 11 మెడికల్ కాలేజీలకు అదనంగా 17 కొత్త మెడికల్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతిమామూర్తి మాట్లాడుతూ..ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఏ రంగంలో అయినా నిరంతర జ్ఞానాన్వేషణ అవసరం అన్నారు. వైఎస్ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.కోరుకొండ బాబ్జి మాట్లాడుతూ.. యూనివర్సిటీకి సంబంధించిన ప్రతి సర్టిఫికెట్‌ను విద్యార్థులకు ఆన్‌లైన్‌లో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.వేమిరెడ్డి రాధికారెడ్డి, అకడమిక్ జాయింట్ రిజిస్ట్రార్ అజయ, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సుమిత శంకర్, జాయింట్ రిజిస్ట్రార్ (ఎగ్జామినేషన్స్) పి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

నిర్వాసితులందరికీ ఏక కాలంలో ప్యాకేజీ ఇవ్వాలి

- 'వెలుగొండ'ను పూర్తిస్థాయిలో నిర్మించాలి
- ప్రస్తుత బడ్జెట్‌లో రూ.1500 కోట్లు కేటాయించాలి
- సబ్ కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

ఏక కాలంలో తమకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూ పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోని ముంపు గ్రామాల నిర్వాసితులు, ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత రైతులు ప్రకాశం జిల్లా మర్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టును పూర్తిగా నిర్మించడంతో పాలకులు శ్రద్ధ చూపడంలేదన్నారు. 2010లో పూర్తవ్వాల్సిన ప్రాజెక్టు 2024కూ అరకొరగా ఉందన్నారు. రెండు దశల్లో వెలుగొండ పూర్తి చేస్తామన్నారని, నేటికీ అసంపూర్తిగానే ఉందని తెలిపారు. అయిన, ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీరు ఇవ్వకుండా జాతికి ఎలా అంకితం చేస్తారని ఎద్దేవా చేశారు. పశ్చిమ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని, ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొందరికే ప్యాకేజీ ఇచ్చి... మరికొందరికి తరువాత ఇచ్చేలా ప్రభుత్వం ఆలోచించడం సరికాదన్నారు. ఏకకాలంలో ప్యాకేజి అందించాలని, నిర్వాసితుల కాలనీలను సిద్ధం చేయాలని, అవసరమైన వారికి పక్కా గృహాలు నిర్మించాల కోరారు. వెలుగొండ కోసం ఈ బడ్జెట్‌లో రూ. 1500 కోట్లు కేటాయించాలని, ఆ నిధులను తక్షణమే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు విషయంలో స్పష్టమైన హామీ ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఫీడర్ కెనాల్ గండ్లు, వంతెనలను ఎప్పుడు నిర్మాణం చేపడతారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు డి సోమయ్య, డి తిరుపతిరెడ్డి, గంగిరెడ్డి రాజశేఖరరెడ్డి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య, సిఐటియు నాయకులు పి రూబెన్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు, డివైఎఫ్ఐ నాయకులు జి కొండయ్య, ఏనుగుల సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శాంసంగ్ నుంచి మిడ్ రేంజ్

- స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎక్స్ కవర్ 7.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ముంబయి: దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్ మేజర్ శాంసంగ్ తన శాంసంగ్ గెలాక్సీ ఎక్స్ కవర్7 ఫోన్‌ను మంగళవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రిమూవబుల్ బ్యాటరీ ఫెసిలిటీ గల శాంసంగ్ గెలాక్సీ ఎక్స్ కవర్ 7 రగ్డ్ ఫోన్‌ను గత నెలలోనే గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. భారత్ మార్కెట్లో స్టాండర్డ్ ఎడిషన్, ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్‌లలో లభిస్తుంది. 4050 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతోపాటు సింగిల్ 50-మెగా పిక్సెల్ రేర్ కెమెరా ఉంటుంది. భారత్ మార్కెట్లోనే తాము విడుదల చేసిన ఫస్ట్ ఎవర్ ఎంటర్ ప్రైజ్ ఫోకస్డ్ స్మార్ట్ ఫోన్ గెలాక్సీ ఎక్స్ కవర్7 అని శాంసంగ్ తెలిపింది. శాంసంగ్ గెలాక్సీ ఎక్స్ కవర్ 7 ఫోన్ స్టాండర్డ్ ఎడిషన్ ధర రూ.27,208, ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్ ధర రూ.27,530 పలుకుతుంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వర్షన్ తో ఈ ఫోన్ అందుబాటులో ఉంది. స్టాండర్డ్ ఎడిషన్ ఒక ఏడాది, ఎంటర్ ప్రైజ్ ఎడిషన్ ఫోన్‌కు రెండేండ్ల వారంటీ ఉంటుంది. శాంసంగ్ వెబ్ సైట్, ఆన్ లైన్ ఈపీపీ పోర్టల్ ద్వారా కార్పొరేట్, సంస్థాగత కస్టమర్లు కొనుగోలు చేయొచ్చు. గెలాక్సీ ఎక్స్ కవర్ 7 ఎంటర్ ప్రైజ్ ఎడిషన్ 12 నెలల నాక్స్ సూట్ సబ్ స్క్రిప్షన్ కూడా అందిస్తున్నది.

పెన్షనే దిక్కు

- కనీస పెన్షన్ రూ.9 వేలివ్వాలి
- రాష్ట్రంలో పలుచోట్ల పెన్షనర్ల దీక్షలు

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో దీక్షల్లో పాల్గొన్న పెన్షనర్లు

ప్రజాశక్తి-యంత్రాంగం

'14 ఏళ్లగా అలుపెరుగని పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టడంలేదు.. తమకు వెయ్యి రూపాయలలోపు పెన్షన్ వస్తోంది... దీంతో ఎలా బతకాలో తెలియడంలేదు... ఆరోగ్య సమస్యలు, అధిక ధరలతో సతమతమవుతున్నాం' అని ఇపిఎఫ్ పెన్షనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలని, ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని, వృద్ధులకు రైల్వే ఛార్జీల్లో రాయితీ కల్పించాలని కోరుతూ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్లు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శ్రీకాకుళం కలెక్టరేట్ సమీపంలోని జ్యోతిరావుపూలే పార్కు వద్ద ఇపిఎస్ పెన్షనర్లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఎల్ఐసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.నారాయణ దీక్షలను ప్రారంభించారు. విశాఖలోని ఇపిఎఫ్ కార్యాలయం వద్ద, ప్రకాశం కలెక్టరేట్ ఎదుట దీక్షలు చేపట్టారు.

తూర్పుగోదావరి, కాకినాడ జిల్లాల్లో ఇపిఎఫ్ కార్యాలయాల వద్ద దీక్షల్లో ఆర్‌టిసి, పేపర్‌మిల్లు, ఇతర సంస్థల రిటైర్డ్ ఉద్యోగులు కూర్చొన్నారు. సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.

నాసా డిజైన్ కాంపిటేషన్ చాంపియన్‌గా శ్రీచైతన్య

ప్రజాశక్తి - హైదరాబాద్

Sri Chaitanya School
Techno Curriculum
The right mentor for IIT (JEE), Medical, Olympiad & all other Competitive exams

నాసాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ(ఎన్ఎస్ఎస్) 12 నుంచి 18ఏళ్ల విద్యార్థులకు నిర్వహించిన అగ్రికల్చర్ మాడ్యూల్ డిజైన్ పోటీల్లో శ్రీచైతన్య ప్రపంచ చాంపియన్‌గా నిలిచినట్టు ఆ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ పోటీల్లో మొత్తం 47 ప్రాజెక్టులు రాగా 31 ప్రాజెక్టులు ఇండియా నుంచి ఎంపికైనట్టు తెలిపారు. కాగా ఇందులో 28 శ్రీచైతన్య విద్యార్థులవే ఎంపికైనట్టు వివరించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ సీమ మాట్లాడుతూ.. విద్యార్థులు బట్టీ పట్టే విధానానికి స్వస్తి పలుకుతూ కాన్సెప్ట్యువల్ టీచింగ్ మెథడాలజీ, యాక్టివిటీస్, ప్రాక్టికల్ ఓరియంటెడ్ టీచింగ్ ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు.

పొదిలిలో ఇండియన్ బ్యాంక్ కొత్త శాఖ ఏర్పాటు

ప్రకాశం : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్, అమరావతి జోన్ కొత్తగా ప్రకాశం జిల్లాలోని పొదిలిలో నూతన శాఖను ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ఈ శాఖను హైదరాబాద్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ గణేసరామన్ ఎ లాంచనంగా ప్రారంభించారు. ఖాతాదారులకు మెరుగైన రిటైల్, ఎంఎస్ఎంఇ, ఇతర బ్యాంకింగ్ సేవలను అందిస్తామని గణేసరామన్ హామీ ఇచ్చారు. ఉత్తమ పథకాలు, సర్వీసులు అందించడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ డిఎస్ మూర్తి, భవన యాజమాని యడ్ల వెంకటేశ్వర్లు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
'e' Procurement Tender Notice No: 96/2023-24/
SE(W-IV)/EE-VIII/DB/GVMC, Dt: 05.02.2024
Number of works: 02, Value of works Rs.224.40 Lakhs
Tender Opening Dt: 05-02-2024, Closing Date : 13-02-2024
O/o the EE-VIII, Cell No.8187897572
Sd/- Commissioner, GVMC, Visakhapatnam

సంపాదకీయం

చెంపపెట్టు!

కుట్రలు, కుతంత్రాలు, డబ్బు సంచులు, వేధింపులతో ప్రజాస్వామ్యాన్ని హననం చేసి, రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చే బిజెపి దివాళాకోరు రాజకీయాలకు బలపరీక్షలో జార్ఖండ్ ముక్తిమోర్చా నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ విజయం ఓ చెంపపెట్టు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రజల వద్దకు వెళ్లి వారి మద్దతు పొందాల్సిందే. అందుకు భిన్నంగా రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టి తమ పంచన చేరేలా చేయడం, లొంగకపోతే అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను వినియోగించడం, జైలులో పెట్టడం.. బిజెపి పాలనలో షరామామూలుగా సాగిపోతోంది. జార్ఖండ్ 2000లో ఏర్పడగా, చంపయి సొరేన్ 12వ ముఖ్యమంత్రి. అస్థిరత రాజ్యమేలే ఆ రాష్ట్రంలో జెఎంఎం నేతృత్వంలోని కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమి 81 స్థానాలకుగాను 48 స్థానాలతో స్పష్టమైన మెజారిటీతో 2019లో ఎన్నికైంది. ఆదివాసీలందరూ హిందువులేనంటూ సంఘ్‌పరివార్ ప్రచారం చేస్తుండగా, వారిని ప్రత్యేక మతస్థులుగా గుర్తించాలని హేమంత్ డిమాండ్ చేస్తున్నారు. హేమంత్ సొరేన్ ప్రభుత్వాన్ని ఏదో ఒకసాకుతో పడగొట్టేందుకు బిజెపి చేయని కుట్రల్లేవు. గనులు కేటాయింపులో అవినీతికి పాల్పడ్డారంటూ ఆయనను శాసన సభ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని గవర్నర్‌కు ఫిర్యాదు చేయడంతోపాటు 2022 సెప్టెంబర్‌లో అవిశ్వాసం పెట్టి బిజెపి అభాసుపాలైంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ స్వయంగా రంగంలోకి దిగి ఆపరేషన్ ఆకర్షలు, కమలాలు నడిపినా జెఎంఎం సంకీర్ణం సమిష్టిగా ఆ కుయుక్తులను తిప్పికొట్టింది.

లక్షల కోట్లు దోచుకున్న వారు, విదేశాలకు పారిపోయిన వారి జోలికి, లైంగిక వేధింపులుసహా క్రిమినల్ నేరాలకు పాల్పడిన వారి జోలికి వెళ్లని దర్యాప్తు సంస్థలు ముఖ్యమంత్రిగా ఉన్న హేమంత్ సొరేన్‌ను 30 గంటలపాటు వెంటాడాయి. ఆయన కనిపించకుండా పోయారంటూ ఇడితోపాటు బిజెపి గగ్గోలు పెట్టాయి. ఆయనను ప్రశ్నించడం ఆలస్యం కావడం వల్ల కల్లోలాలేవీ జరిగిపోవు. ఇంతకంటే తీవ్రమైన నేరాలున్న నేతలే బిజెపి పెద్దల ఆశీస్సులతో అస్సాంసహా పలు రాష్ట్రాల్లో రాజ్యమేలుతున్నారు. సిఎంగా ఉన్నప్పుడే అరెస్టు చేసి రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా సార్వత్రిక ఎన్నికల్లో 14 ఎంపి స్థానాల్లో మెజారిటీ స్థానాలను వశం చేసుకోవాలన్న బిజెపి ఎత్తులను హేమంత్ చిత్తు చేశారు. అరెస్టు మెమోపై సంతకం చేసేందుకు నిరాకరించి, చంపయి సొరేన్ ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం చేసుకున్నారు. అసెంబ్లీలో బలపరీక్ష సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కేంద్రం కక్షపూరిత రాజకీయాలను తేటతెల్లం చేసింది. తనపై అవినీతి ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడంతోపాటు జార్ఖండ్‌లోనే ఉండనని తేల్చిచెప్పారు. ఆదివాసీలను అంటరానివారిగా చూస్తున్నారని, గిరిజనులు ఎదగకుండా కుట్రలు పన్నుతున్నారని విమర్శలు ఎక్కుపెట్టారు. తాను ఏడవనని, సరైన సమయంలో ప్రతి కుట్రకూ సమాధానం చెబుతానని ప్రతినబూనారు.

ఎవరు నేరం చేసినా శిక్షించాల్సిందే! కానీ మోడీ హయాంలో దర్యాప్తు సంస్థల తీరు దారుణంగా ఉంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఎ) కింద ఇడి 5,500 కేసులు నమోదుచేస్తే... నేరారోపణ రేటు 23. వాటిలో 25 కోర్టులో ఉన్నాయి. వారిలో రాజకీయ నేతలెవరూ లేరు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మంత్రులను జైలులో పెట్టడం, సిఎంకు సమన్లు పంపడం, బిజెపిలో చేరాలంటూ ఒత్తిడి చేశారని, ఎమ్మెల్యేల కొనుగోలుకు కుట్ర పన్నారని కేజ్రీవాల్ ఆరోపణలు... కేంద్రం వేధింపులను తేటతెల్లం చేస్తున్నాయి. పార్టీలను చీల్చడం, సిఎంలను మార్చడం, వీలైతే సిఎం కుర్చీలో కూర్చోవడం, లేకపోతే రిమోట్ ప్రభుత్వాలను నడపడం రివాజుగా సాగుతున్న బిజెపికి జార్ఖండ్ పరిణామాలు చెంపపెట్టు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న కేరళ, తమిళనాడు, పంజాబ్, పశ్చిమ బెంగాల్ తదితర రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా మితిమీరి జోక్యం చేసుకోవడం, దర్యాప్తు సంస్థలతో దాడులు చేయించడం, నిధులు తొక్కిపెట్టడం వంటి చర్యలను బిజెపి ఇప్పటికైనా నిలిపివేయాలి. వీటిపై ఢిల్లీలో పోరాడేందుకు కేరళలోని వామపక్ష ప్రభుత్వం సన్నద్ధమవుతుండగా, డిఎంకె ప్రభుత్వం మద్దతు పలకడం ముదావహం. బిజెపియేతర పార్టీలన్నీ కేంద్రం కుట్రలను తిప్పికొట్టేందుకు, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడడానికి ఐక్యంగా కదలాలి.

మహనీయుల మాట



ప్రజలను ఒక తాటి పైకి తేవడం, వారిపై విశ్వాసం వుంచడం, వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడంలోనే 'విప్లవ నైతికత' వుంటుంది.

– హోచిమిన్

వ్యాఖ్య

భావ ప్రకటన గొంతు నులిమే బిల్లు

భావ ప్రకటనా స్వేచ్ఛను నియంత్రించడానికి, దాని గొంతు నులిమివేయడానికి మోడీ ప్రభుత్వం తీసుకువచ్చినదే బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు, 2023. దీనిపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ ముసాయిదా ప్రతిని 2023 నవంబరులో అందరికీ పంపిణీ చేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా అమలులో వున్న కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్స్ రెగ్యులేషన్ యాక్ట్, 1995 స్థానంలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు. దీనికి ముందుగా, టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ 2023, అంతకు ముందు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యవర్తి మార్గదర్శకాలు మరియు డిజిటల్ మీడియా నైతిక నిబంధనావళి) నిబంధనలు, 2021లను ప్రభుత్వం తీసుకువచ్చింది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందన్న కారణాలతో వీటిల్లో చివరిదానిపై ఇప్పటికే బాంబే, మద్రాసు హైకోర్టులు స్టే విధించాయి. వాస్తవానికి, ఐ.టి నిబంధనలు, 2021 మాదిరిగానే అలాంటి నిబంధనలనే తీసుకురావాలని బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్లు కూడా కోరుతోంది. ఈ చట్టాలు, నిబంధనలన్నీ కూడా ఒకే ఉమ్మడి అంశంతో రూపొందుతున్నాయి. విస్తరిస్తున్న మీడియా, డిజిటల్ డేటాపై ప్రభుత్వ నియంత్రణను పెంచడం, అస్పష్టంగా నిర్వచించబడే ప్రాతిపదికలపై ప్రసారాలను నిలిపివేయడానికి లేదా శిక్షించడానికి నిరంకుశ అధికారాలను పెంచడమన్నది ఆ ఉమ్మడి అంశం సారాంశంగా వుంది. టెలివిజన్ చానెళ్ళు, చిత్రాల నుండి ఒటిటి వేదికలు, స్వతంత్ర యూ ట్యూబ్ చానెళ్ల వరకు అన్ని రకాల మీడియాపై ప్రభుత్వ అదుపు, నియంత్రణను విస్తరించేందుకు సెన్సార్‌షిప్‌ను అందించే నిబంధనావళిని బ్రాడ్‌కాస్టింగ్ బిల్లు అందిస్తోంది. నియంత్రణా నిబంధనలను క్రమబద్ధీకరిస్తూ, హేతుబద్ధం చేసే పేరుతో అన్ని రకాల ప్రసారాలపై-అది టి.వి లేదా ఇంటర్‌నెట్ ఏదైనా కానీ, నిరంకుశ నియంత్రణా అధికారాల కోసం, శిక్షలు విధించడానికి ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించారు.

వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ మెసేజింగ్ సర్వీసెస్ వంటి సామాజిక మాధ్యమాల వేదికలను కూడా కలుపుకునేందుకు సెన్సార్‌షిప్ సరిహద్దులను విస్తరించేందుకు కూడా ఈ బిల్లు ప్రాతిపదిక కల్పిస్తోంది. బిల్లులో అందచేసిన నిర్వచనాలను ఒకసారి పరిశీలించినట్లైతే ఈ బిల్లు ఉద్దేశ్యపూర్వక నిరంకుశ స్వభావం బహిర్గతమవుతున్నది. ఉదాహరణకు, ఏదైనా ఆడియో, విజువల్ లేదా ఆడియో-విజువల్ సమాచారం, సైన్, సిగ్నల్స్, రాతలు, చిత్రాలు బ్రాడ్‌కాస్టింగ్ నెట్‌వర్క్‌ను ఉపయోగించి ప్రసారమైతే వాటిని 'కార్యక్రమాలు'గా సెక్షన్ 1(డిడి) నిర్వచిస్తోంది. వార్తలైనా, కరెంట్ అఫైర్స్ కార్యక్రమమైనా వాటిమీద కూడా దృష్టి సారిస్తారు. అవి కూడా నిబంధనావళికి కట్టుబడి వుండాల్సిందే. స్మార్ట్‌ఫోన్‌పై సందేశాలు లేదా కార్టూన్‌లు పంపేవారితో సహా అన్ని ఇంటర్‌నెట్, మీడియా వినియోగదారులు ఇందుకు బాధ్యులవుతారు. స్వతంత్ర యూ ట్యూబ్ జర్నలిస్టులు, వార్తా విశ్లేషకులు, డిజిటల్ వార్తా వెబ్‌సైట్‌లన్నింటికి వ్యతిరేకంగా పనిచేయడానికి ఈ బిల్లు ఒక సాధనంగా మారుతుంది. సైట్‌లు, యూ ట్యూబ్ చానెళ్ళను సబ్‌స్క్రైబ్ చేసుకునేవారిపై కూడా నిఘా వుంటుంది. సోషల్ మీడియా మధ్యవర్తుల నిర్వచనాలు దాదాపు ఐ.టి రూల్స్‌లో వాటిలాగే వున్నాయి. అన్ని బ్రాడ్‌కాస్టర్లు కూడా తమ సబ్‌స్క్రైబర్ల డేటాను క్రమం తప్పకుండా ప్రభుత్వానికి అందచేయాల్సిన అవసరం వుంది. ఆ రకంగా వారందరి గోప్యత గాలికి ఎగిరిపోయినట్లే. సమాచార సమీక్షా కమిటీ (కంటెంట్ ఎవాల్యుయేషన్ కమిటీ-సిఇసి)తో సమాచారాన్ని ముందుగా సర్టిఫై చేయించుకోవాలని బిల్లు కోరుతోంది. ఈ కమిటీలో ఎంతమంది సభ్యులుంటారు, ఎంతమంది వుంటే కోరం అనేది ప్రభుత్వం నిర్ధారిస్తుంది.

ఈ చట్టం ఉల్లంఘించబడుతోందని ఆథరైజ్డ్ (అధికారం పొందిన) అధికారి ఎవరైనా విశ్వసిస్తే వెంటనే సంబంధిత పరికరాలను స్వాధీనం చేసుకుని, జప్తు చేసుకోవచ్చని బిల్లు పేర్కొంటోంది. అలాగే, దేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను, భద్రతను పరిరక్షించేందుకు, ఇతర దేశాలతో స్నేహ సంబంధాలు కాపాడేందుకు, శాంతి భద్రతలు, పరువు మర్యాదలు, నైతికత వంటి వాటిని కాపాడేందుకు ఏ కార్యక్రమం ప్రసారాన్నైనా ఆథరైజ్డ్ అధికారి నిషేధించవచ్చు. ఈ అస్పష్టమైన, ముసుగు కప్పిన అధికారాలతో అడ్డూ అదుపు లేని ప్రభుత్వ సెన్సార్‌షిప్ అమలవుతుంది. అన్నింటికంటే మిన్నగా, కార్యక్రమ నిబంధనావళి, వాణిజ్య నిబంధనావళి ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను విచారించేందుకు, కేంద్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు బ్రాడ్‌కాస్టింగ్ అడ్వైజరీ కౌన్సిల్ (బిఎసి)ని ఏర్పాటు చేయాలని ఈ బిల్లు పేర్కొంటోంది. ఈ కౌన్సిల్‌లో అందరూ ప్రభుత్వం నియమించిన వారే వుంటారు. ఈ ఉన్నత సంస్థ స్వతంత్రంగా పరిశీలన చేస్తుందా, స్వతంత్ర తీర్పు ఇస్తుందా లేదా అన్నది సందేహాస్పదంగా వుంది. పైన పేర్కొన్న రెండు నిబంధనావళులకు అనుగుణంగా లేవని భావించినట్లైతే ఏ కార్యక్రమాన్నయినా కేంద్ర ప్రభుత్వం నియంత్రించవచ్చు లేదా ప్రసారానికి నిషేధించవచ్చని బిల్లు పేర్కొంటోంది. ప్రసుత్తం ఈ నిబంధనావళుల వివరాలు స్పష్టంగా లేవు. భావ ప్రకటనా స్వేచ్ఛకు, భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణకు అతి పెద్ద ముప్పుల్లో ఒకటి కార్పొరేట్ల చేతుల్లో మీడియా కేంద్రీకృతమై పోవడం. ఒకపక్క దీనికి సంబంధించి పూర్తిగా మౌనం పాటిస్తూనే, తమకు ముప్పుగా పరిణమించే సమాచారాన్ని అడ్డుకోవడానికి మాత్రమే ఈ మొత్తం ప్రక్రియ అంతా ఉద్దేశించబడిందనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు.

ఇతర చట్టాల విషయంలో జరిగిన విధంగానే, ఈ ముసాయిదా బిల్లుకు కూడా నిపుణులు, సంబంధిత పక్షాలు, ప్రజలు పంపించే వ్యాఖ్యలను, అభిప్రాయాలను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసే అవకాశం వుంది. బిల్లును చట్టంగా మార్చేందుకు అవసరమైన క్రమాన్ని మొదలు పెడతారు. దీని రాజ్యాంగ చెల్లుబాటును కోర్టుల్లో సవాలు చేయడానికి, ఫలితంగా వాటిపై ఆంక్షలు విధించడం లేదా మొత్తంగా రద్దు చేసేందుకు దారి తీసే అవకాశాలు కూడా లేకపోలేదు.

ప్రస్తుతమున్న చట్టాలను ఉపయోగించి కూడా స్వతంత్ర మీడియా సంస్థల్లో, కంటెంట్ క్రియేటర్లల్లో ఒక రకమైన భయాందోళనలను ఈ ప్రభుత్వం సృష్టిస్తోంది. అనేకమంది జర్నలిస్టులను జైళ్ళలో పెడుతోంది. తప్పుడు కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారి కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం కానివ్వకుండా అడ్డుకుంటోంది. ఈ పాలకపార్టీ, దాని హంగుదారులైన సంఘపరివార్ అనుబంధ సంఘాలు... సత్యం కోసం పోరాడే నిరసనకారుల గొంతులు నొక్కేందుకు వీధిగూండాలుగా, ట్రోలర్లుగా విరుచుకు పడుతున్నాయి. ఈ నిగూఢ శక్తుల విలయ విహారం నేపథ్యంలో చూస్తే నిరసనను, ధిక్కారాన్ని పీక నులిమే క్రూర ప్రయత్నమే ప్రసారబిల్లని స్పష్టమవుతుంది. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే అన్ని ప్రజాతంత్ర శక్తులు ఏకమై కలిసికట్టుగా దీనిపై పోరాడాలి.

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

నిపుణుల, సామాన్య వినియోగదారుల అభిప్రాయాలకు చెవి ఒగ్గి, రాజ్యాంగ సూత్రాలు, నిబంధనలకు కట్టుబడి ఈ బిల్లును మోడీ ప్రభుత్వం ఉపసంహరించుకుంటే మంచిది. భిన్నమైన అభిప్రాయాలు, ఆలోచనలు ప్రజాస్వామ్యంలో కీలకమని ఆమోదించడం అవసరం. అయితే, అసమ్మతి వాణి, వైవిధ్యమైన అభిప్రాయాల వల్ల రాజకీయాధికారంపై అది కూడా కొద్ది నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు వున్న తరుణంలో తనకు గల పట్టు తుడిచిపెట్టుకు పోగలదని పాలక బిజెపి, మోడీ నేత్వంలోని ప్రభుత్వం ఆందోళన చెందుతున్నట్లుగా కనిపిస్తోంది. అందువల్లే, బ్రాడ్‌కాస్టింగ్ సర్వీసెస్ బిల్లు వంటి చట్టాలను తీసుకురావడానికే మొగ్గు చూపుతోంది. ప్రస్తుతమున్న చట్టాలను ఉపయోగించి కూడా స్వతంత్ర మీడియా సంస్థల్లో, కంటెంట్ క్రియేటర్లల్లో ఒక రకమైన భయాందోళనలను ఈ ప్రభుత్వం సృష్టిస్తోంది. అనేకమంది జర్నలిస్టులను జైళ్ళలో పెడుతోంది. తప్పుడు కేసులు బనాయిస్తోంది. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారి కంటెంట్‌ను ప్రచురించకుండా లేదా ప్రసారం కానివ్వకుండా అడ్డుకుంటోంది. ఈ పాలకపార్టీ దాని హంగుదారులైన సంఘపరివార్ అనుబంధ సంఘాలు...సత్యం కోసం పోరాడే నిరసనకారుల గొంతులు నొక్కేందుకు వీధిగూండాలుగా, ట్రోలర్లుగా విరుచుకు పడుతున్నాయి. ఈ నిగూఢ శక్తుల విలయ విహారం నేపథ్యంలో చూస్తే నిరసనను, ధిక్కారాన్ని పీక నులిమే క్రూర ప్రయత్నమే ప్రసారబిల్లని స్పష్టమవుతుంది. భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే అన్ని ప్రజాతంత్ర శక్తులు ఏకమై కలిసికట్టుగా దీనిపై పోరాడాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

జనవాక్యం

డిఎస్సీ మెగా జగన్నాటకం

ఐదేళ్ల క్రితం పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర లోని రాజాం, శ్రీకాకుళంలో జరిగిన బహిరంగ సభలో...తాము అధికారం లోకి వస్తే 23 వేల టీచర్ పోస్టులతో భర్తీ చేస్తామని, ఏటేటా డిఎస్సీ ప్రకటిస్తామని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మెగా హామీనే ఇచ్చారు. తీరా ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లు కావస్తున్న మెగా కాదు కనీసం మినీ అయిన ప్రకటించకపోవడం విడ్డూరం. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుం డడంతో డిఎస్సీ నాటకానికి తెర తీశారు. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసి నిరుద్యోగుల ను నిలువునా దగా చేశారు. 6, 100 పోస్టులు టీచర్ పోస్టులు భర్తీ చాలంటూ నిరుద్యోగుల ఆశలను తుస్సు మనిపించారు. దానికి తోడు అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరించి 7 లక్షల మంది నిరుద్యోగుల కుటుంబాలతో చెలగాట మాడుతున్నారు. ఈ మాత్రం దానికి నాలుగున్నర ఏళ్లకు పైగా డిఎస్సీ సాగదీత ఎందుకు? విద్యకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకునే ఈ ప్రభుత్వం చెప్పిందేమిటి, చేస్తున్నదేమిటి? పాఠశాలలను రంగులతో సింగారిస్తే ఏం లాభం, పాఠాలను బోధించే ఉపాధ్యాయులు లేనప్పుడు. 2021–22 నాటికి రాష్ట్రంలో 50 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్రం పార్లమెంటు సాక్షిగా చెప్పింది కూడా పెడచెవి పెట్టి 6,100 పోస్టులు భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటం నిరుద్యోగులను నాలుగున్నర ఏళ్లుగా మోసం చేయడం కాదా. ఈ మాత్రం మినీ డిఎస్సీకి నాలుగున్నర ఏళుసాగదీసి ఇప్పుడు ప్రకటించడంతో వయోపరిమితి మించిపోయి డిఎస్సీ ధరఖాస్తు చేసేందుకు ఎంతోమంది అభ్యర్థులు విద్యాశాఖ, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అనర్హులుగా మిగిలి పోతున్నారు. కనీసం పదివేల పోస్టులనైనా భర్తీ చేస్తూ జనరల్ అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్ళ ఉండేలా చూసి న్యాయం చేయగలరు.

– తూలుగు రమణారావు, శ్రీకాకుళం.

అంతర్జాతీయం

ఎన్ని బాంబులు వేస్తే అంతగా లాభాలు!

గత సంవత్సరం అమెరికా విదేశాలకు అమ్మిన ఆయుధాల విలువ 238 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంక్షోభం ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తేలింది. ఐరోపాలోని అనేక దేశాలు తమ వద్ద ఉన్న పాత ఆయుధాలను ఉక్రెయిన్‌కు బదిలీ చేసి కొత్తవాటిని కొనుగోలు చేస్తున్నాయి. ఐరోపా వెలుపల ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, కతార్ తదితర దేశాలు ఎక్కువగా కొనుగోలు చేశాయి. ఆయుధాల అమ్మకం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజాన్ని ఇస్తున్నది. అమెరికా ప్రభుత్వం నేరుగా అమ్ముతున్న ఆయుధాలు, మిలిటరీ సేవల విలువ 2022తో పోలిస్తే గతేడాది 51.9 బి.డాలర్ల నుంచి 80.9కి పెరిగింది. ఆయుధ వ్యాపారులు నేరుగా అమ్మిన వాటి విలువ 157.5 బి.డాలర్లు. ప్రభుత్వమే నేరుగా ఆయుధ వ్యాపారం చేస్తున్నదంటే యుద్ధాలను ప్రోత్సహించే విదేశాంగ విధానాలను మరింతగా కొనసాగిస్తున్నదనేందుకు సూచిక.



'అక్కడ మిగిలిందేమీ లేదు' ఐరాస సహాయ సంస్థ గాజాలో పరిస్థితి గురించి తాజాగా చెప్పిన మాట ఇది. ఇజ్రాయిల్ ధ్వంసంగావించిన తమ ఆసుపత్రి చిత్రాన్ని చూపుతూ ఎక్స్‌లో వ్యాఖ్యానించింది. ఇజ్రాయిల్ నౌకల నుంచి జరుపుతున్న దాడుల కారణంగా తమ ఆహార సరఫరా వాహనాలకు ఆటంకం కలుగుతున్నదని సంస్థ డైరెక్టర్ థామస్ వైట్ పేర్కొన్నాడు. గాజాలో బందీలకు బదులుగా ఇజ్రాయిల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా వాసుల విడుదల గురించి అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ మధ్య ప్రాచ్య దేశాల పర్యటనలో ఉన్నాడు. అక్టోబరు ఏడు నుంచి ఇప్పటి వరకు గాజాలో 27,478 మందిని హత్య చేసిన ఇజ్రాయిల్ 66,835 మందిని గాయపరచింది. వారిలో 70 శాతం పైగా మహిళలు, పిల్లలే ఉన్నారు. ఇరాక్, సిరియా, ఎమెన్‌లపై దాడులకు పూనుకున్న అమెరికా యుద్ధాన్ని విస్తరిస్తున్నదని భద్రతా మండలిలో రష్యా విమర్శించింది. తమ దాడులు ఆరంభం మాత్రమేనని అమెరికా అంతకు ముందు ప్రకటించింది. నాటోతో కలసి తమకు ముప్పు తలపెట్టిన ఉక్రెయిన్ మీద రష్యా ప్రారంభించిన సైనిక చర్య 713వ రోజుకు చేరుకుంది. ఎంతగా వర్షాలు పడితే అంతగా పంటలు పండుతాయని రైతాంగం, జనం మురిసిపో తారు. కానీ యుద్ధోన్మాదులకు ఎన్ని బాంబులను కురిపిస్తే అంతగా లాభాలు వస్తాయని చరిత్ర రుజువు చేసింది. అందుకే ఏక్కడో ఒక దగ్గర ఉద్రిక్తతలను రెచ్చగొట్టి యుద్ధాల వరకు కొనిపోవటం నిత్యకృత్యంగా మారింది. ఐరోపాలో ఉక్రెయిన్ సంక్షోభం, మధ్య ప్రాచ్యంలో గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ సారమిదే. 1990 దశకంలో ప్రచ్ఛన్న యుద్ధంలో తామే గెలిచామని అమెరికా ప్రకటించుకున్నప్పటికీ వర్తమానంలో తిరిగి నాటి పరిస్థితిని అది సృష్టిస్తున్నది. దాని విదేశాంగ విధాన వైఫల్యాలు పెరుగుతున్న కొద్దీ ప్రపంచ మిలిటరీ ఖర్చు కూడా పెరుగుతున్నది. ఎనిమిది సంవత్సరాల వరుస పెరుగుదలలో 2022లో ప్రపంచ మిలిటరీ ఖర్చు 2.24 లక్షల కోట్ల డాలర్లకు చేరింది.



ఎం. కోటేశ్వరరావు

గత సంవత్సరం అమెరికా విదేశాలకు అమ్మిన ఆయుధాల విలువ 238 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంక్షోభం ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా తేలింది. ఐరోపాలోని అనేక దేశాలు తమ వద్ద ఉన్న పాత ఆయుధాలను ఉక్రెయిన్‌కు బదిలీ చేసి కొత్తవాటిని కొనుగోలు చేస్తున్నాయి. ఐరోపా వెలుపల ఆస్ట్రేలియా, దక్షిణ కొరియా, జపాన్, కెనడా, కతార్ తదితర దేశాలు ఎక్కువగా కొనుగోలు చేశాయి. ఆయుధాల అమ్మకం అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఉత్తేజాన్ని ఇస్తున్నది. అమెరికా ప్రభుత్వం నేరుగా అమ్ముతున్న ఆయుధాలు, మిలిటరీ సేవల విలువ 2022తో పోలిస్తే గతేడాది 51.9 బి.డాలర్ల నుంచి 80.9కి పెరిగింది. ఆయుధ వ్యాపారులు నేరుగా అమ్మిన వాటి విలువ 157.5 బి.డాలర్లు. ప్రభుత్వమే నేరుగా ఆయుధ వ్యాపారం చేస్తున్నదంటే యుద్ధాలను ప్రోత్సహించే విదేశాంగ విధానాలను మరింతగా కొనసాగిస్తున్నదనేందుకు సూచిక. ఆయుధాలను అమ్ముతూ ప్రపంచానికి ముప్పుగా పరిణమించిన రష్యాను దెబ్బ తీసేందుకే తామీపని చేస్తున్నట్లు చెప్పుకొంటున్నది. పుతిన్ దళాల నుంచి ఐరోపాను రక్షించే పేరుతో ఉక్రెయిన్‌కు 50 బిలియన్ డాలర్ల నిధులు ఇవ్వాలని ఐరోపా సమాఖ్య తాజాగా నిర్ణయించింది. అక్టోబరు ఏడున గాజాపై మారణకాండను ప్రారంభించిన ఇజ్రాయిల్ చర్య కూడా మిలిటరీ ఖర్చు, ఆయుధ విక్రయాలు పెరిగేందుకు దారి తీస్తున్నది.

అమెరికా తన ఆయుధాలను ఇతర ప్రాంతాలలో నేరుగా ప్రయోగించి వాటి పనితీరును ఎలా పరీక్షిస్తున్నదో ఇజ్రాయిల్ కూడా తన ఆయుధాలు, నిఘా పరికరాలను గాజా, పశ్చిమ గట్టు ప్రాంతాలలో పాలస్తీనియన్లు ప్రయోగ సమిధలుగా వాడుకుంటున్న దుర్మార్గానికి పాల్పడుతున్నది. హైఫా నగర కేంద్రంగా ఉన్న ఎల్‌బిట్ సిస్టమ్స్ అనే సంస్థ తాను రూపొందించిన ఐరన్ స్టింగ్ అనే మోర్టార్ బాంబు ఎలా పని చేసేదీ 2021 నుంచి తన వెబ్‌సైట్‌లో ప్రచారం చేసుకుంటున్నది. గాజాలో ఇప్పుడు హమాస్‌ను అణచే పేరుతో వాటిని ప్రయోగించి చూస్తున్నారు. పట్టణ ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాల్లో కూడా నిర్ణీత లక్ష్యాలను చేరే విధంగా వీటిని తయారు చేశారు. గాజా జనసమ్మర్దం గల పట్టణ ప్రాంతమన్నది తెలిసిందే. గురి తప్పకుండా ఇక్కడ లక్ష్యాలను చేరితే ప్రపంచవ్యాపితంగా ఎవరికి కావాల్సివస్తే వారికి అమ్మేందుకు ఈ ప్రయోగాలు చేస్తున్నారు. గతంలో ఇలాంటి ప్రయోగాల్లో మారణకాండను సృష్టించిన అనేక ఆయుధాలను ఇప్పుడు ఇజ్రాయిల్ ఎగుమతి చేస్తున్నది. అలాంటి వాటిలో ఏకంగా నలభై గంటల పాటు ప్రయాణించి నాలుగు క్షిపణులను మోసుకుపోగల ఇటాన్ అనే డ్రోన్‌ను ఇజ్రాయిల్ 2007లో గాజా పౌరుల మీద ప్రయోగించింది, అప్పుడు కూడా వీటి దాడిలో పిల్లలే ఎక్కువగా మరణించారు. ఇప్పుడు వాటిని భారీగా విక్రయిస్తున్నది. మన దేశం వందకు పైగా వీటిని కొనుగోలు చేసి అగ్రస్థానంలో ఉంది. ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేస్తున్న 130కి పైగా దేశాలలో కొలంబియా ఒకటి. అక్కడి అధ్యక్షుడు గుస్టావ్ పెట్రో గాజాలో జరుపుతున్న మారణకాండను ఉగ్రవాదంగా వర్ణిస్తూ ఖండించాడు. దాంతో కొలంబియాకు ఆయుధ విక్రయాలను ఇజ్రాయిల్ నిలిపివేసింది. ఆయుధ వ్యాపార ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ఆమోదించలేదు. మారణకాండ, మానవాళిపై నేరాలకు పాల్పడేవారికి ఆయుధాల విక్రయాన్ని ఆ ఒప్పందం నిషేధిస్తున్నది. అందువలన ఇజ్రాయిల్ జరిపే లావాదేవీలన్నీ రహస్యంగానే ఉంటాయి. ఎవరు, ఎవరికి అమ్మిందీ చెప్పదు, కొనుగోలు చేసిన వారు కూడా వెల్లడించరని 2019లో ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ప్రకటించింది. అందువలన లావాదేవీలు ఎంత అన్నది కూడా అంచనా కష్టం. దక్షిణాఫ్రికాలో స్థానిక ఆఫ్రికన్ జాతీయులను అణచివేసిన జాత్యహంకార పాలకులకు విక్రయించింది. అవసరమైతే అణ్వాయుధాలను కూడా ఇచ్చేందుకు సిద్ధపడినట్లు బహిర్గతం కావించిన పత్రాలు వెల్లడించాయి. ఎల్ సాల్వడార్‌లో తిరుగుబాటుదార్లను అణచివేసేందుకు అక్కడి నియంతలకు నాపాం బాంబులు, ఇతర ఆయుధాలను విక్రయించింది, వాటితో 75 వేల మంది పౌరులు మరణించారు. ఎనిమిది లక్షల మంది ప్రాణాలు కోల్పోయిన రువాండా మారణకాండలో కూడా ఇజ్రాయిల్ తయారీ తుపాకులు, బుల్లెట్లు, గ్రెనేడ్‌లు వాడినట్లు తేలింది. బోస్నియా మీద దాడులు చేసిన సెర్బియాకూ, మయన్మార్ మిలిటరీ పాలకులకూ, అజర్‌బైజాన్‌కూ ఆయుధాలను విక్రయించింది. అమెరికా, ఐరోపా దేశాల మాదిరి ఎలాంటి ఆంక్షలనూ విధించదు గనుక ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలను కొనుగోలు చేయాలని 2018లో నాటి ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు రోడ్రిగో డుటెర్టె ప్రకటించాడు. తాజాగా సవరించిన నిబంధనల ప్రకారం ఎలాంటి అనుమతులతో నిమిత్తం లేకుండా ఎవరికైనా ఆయుధాలను విక్రయించవచ్చు. ప్రస్తుతం గాజాలో మరణించిన, గాయపడిన పాలస్తీనియన్లను పరీక్షించినపుడు కాలిన, ఇతర గాయాలను చూసినపుడు అవి ఎలా జరిగాయన్నది వైద్యులకు సమస్యగా మారింది. గతంలో ఇలాంటి వాటిని చూడలేదని చెప్పారు. దీన్ని బట్టి కొత్త ఆయుధాలను ప్రయోగించారని అనుమానిస్తున్నారు.

యుద్ధం అనేక అనర్థాలకు మూలం అవుతున్నది. ప్రత్యక్షంగా ఎన్ని ప్రాణాలు పోతాయో, ఎంత మంది దిక్కులేనివారౌతారో, ఎన్ని కుటుంబాలు ఇబ్బందులు పడతాయో, ఎంత బాధ, వేదన కలుగుతుందో చెప్పలేము. పరోక్షంగా జనాల మీద ప్రత్యేకించి కష్టజీవుల మీద విపరీత భారాలను మోపుతుంది. కార్పొరేట్ మీడియా వార్తలను ఇస్తుంది తప్ప అది యుద్ధానికి వ్యతిరేకం కాదు. ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండను ఆత్మరక్షణ పేరుతో సమర్థిస్తున్న వారికి మద్దతు ఇస్తున్నది. రష్యాకు నాటో తలపెట్టిన ముప్పును మూసిపెట్టి అది జరుపుతున్న సైనిక చర్య మీద చిలవలు పలవలుగా వార్తలు ఇస్తున్నది. దీనంతటికి అమెరికా, దాన్ని సమర్థించే దేశాల లాభాల కాంక్ష, యుద్ధోన్మాదమే కారణం. ఏ నేతా శాంతి వచనాలు వల్లించటంలో వెనుకబడటం లేదు. ఆచరణలో ఏదో ఒక సాకుతో మిలిటరీ ఖర్చు పెంచుతున్నారు. గతంలో సోవియట్ యూనియన్‌ను మాత్రమే బూచిగా చూపే వారు, ఇప్పుడు రష్యా, చైనాలను పేర్కొంటూ ఆయుధాలను మరింత ఎక్కువగా అంటగట్టేందుకు పూనుకున్నారు. 2020లో డెమోక్రటిక్ పార్టీ మిలిటరీ ఖర్చును తగ్గిస్తామని చెప్పింది. గతంలో రిపబ్లికన్ డోనాల్డ్ ట్రంప్ మాదిరి జో బైడెన్ అధికారానికి వచ్చిన తరువాత ప్రతి ఏటా పెంచి మరోసారి ఎన్నికలకు సిద్ధమౌతున్నాడు. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ యుద్ధాలను రెచ్చగొట్టటం, ఆయుధాల వ్యాపారం, లాభాలు పిండుకోవటం మామూలే. మిలిటరీ ఖర్చు విషయానికి వస్తే 230 దేశాల్లో ఒక్క అమెరికా చేస్తున్న ఖర్చు 227 దేశాల మొత్తాని కంటే ఎక్కువ. ఆయుధాల ఎగుమతుల్లో కూడా అదే విధంగా ఉంది. నాటో దేశాలు మిలిటరీ ఖర్చును పెంచాలని డోనాల్డ్ ట్రంప్ తెచ్చిన ఒత్తిడిని జో బైడెన్ కూడా కొనసాగిస్తున్నాడు. అమెరికా చేస్తున్న ఖర్చులో రష్యా మొత్తం పదిశాతం కంటే తక్కువే.

తాము ఎదురులేని శక్తి అని విర్రవీగుతున్న అమెరికాకు ప్రతి చోటా పరాభవమే మిగులుతోంది. దాన్ని నమ్మితే ఇంతే సంగతులని అనేక దేశాలు అంతర్గతంగా భావిస్తున్నప్పటికీ మిలిటరీ శక్తిగా ఉన్నందున భయపడుతున్నమాట వాస్తవం. చైనా, రష్యాల ముందు అమెరికా పప్పులుడకవని తేలిపోయింది. ఈ పూర్వరంగంలోనే ఐరోపాకు సోవియట్ నుంచి ముప్పు ఉందని చెప్పి నాటోను ఏర్పాటు చేశారు. ఇప్పుడు అదే చెబుతూ రష్యాను చుట్టుముట్టేందుకు పూనుకున్నారు. దాన్ని మరింత బలపరుస్తున్నారు. మరోవైపు చైనా నుంచి ఆసియాకు ముప్పు అని ఏ క్షణంలోనైనా తైవాన్‌ను ఆక్రమిస్తుందని ప్రచారం చేస్తున్నారు. ఈ దశాబ్ది చివరికి చైనా వెయ్యి అణ్వాయుధాలను సమకూర్చుకోనుందని అమెరికా రక్షణ శాఖ తప్పుడు నివేదికలను ప్రచారంలో పెట్టింది. ఇవన్నీ 'చైనా ప్రపంచ మిలిటరీ శక్తిగా ఎదుగుతోంది జాగ్రత్త' అని ఇరుగు పొరుగుతో పాటు ప్రపంచ దేశాలను ఆయుధ పోటీకి ప్రోత్సహించే ఒక వ్యూహంలో భాగమే. అణ్వాయుధాలు ప్రపంచానికి ముప్పు అన్నది నిజం, ముందుగా ఎవరు మీట నొక్కినా కొద్ది క్షణాల్లో ఇతరులు కూడా అదేపని చేస్తారన్నది కూడా తెలిసిందే. అదే జరిగితే ప్రపంచం మిగలదు. ఎవరికి వారు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇతర దేశాలన్నీ తమ మీద కుట్ర చేస్తున్నట్లు, ముప్పు తలపెట్టినట్లు స్వజనాన్ని నమ్మించటం అమెరికా నిత్యకృత్యాలలో ఒకటి. ఆ పేరుతో అన్ని ఖండాలలోని 80 దేశాలలో 800కు పైగా చిన్నా, పెద్ద సైనిక కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంటే ఎక్కడికైనా కొద్ది గంటల్లోనే తన మిలిటరీని దింపగలదు. ఇంతవరకు అమెరికా మీద దాడి చేసిన దేశం ఒక్కటంటే ఒక్కటీ లేదు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత 1,776 నుంచి ఇప్పటి వరకు అమెరికా 68 దేశాల మీద దాడి చేసింది. అందువలన ముప్పు అమెరికా నుంచి రావాలి తప్ప మరొక దేశం నుంచి వచ్చే అవకాశమే లేదు. ★

ఎస్‌సి, ఎస్‌టిలను వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం

2004 తీర్పును పరిశీలిస్తాం : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : ఎస్‌సి, ఎస్‌టి కోటాలో 50 శాతం సబ్ కోటా కల్పిస్తూ పంజాబ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చెల్లుబాటుకు సంబంధించిన వాద ప్రతివాదాల్లో తాము ఇప్పుడు వెళ్లడం లేదని, దీనికి ముందు 2004లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాల్సి ఉందని సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తెలిపింది. 2010 చండీగఢ్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పంజాబ్ ప్రభుత్వం పిటీషన్‌తో సహా ఎస్‌సి, ఎస్‌టిల వర్గీకరణకు సంబంధించిన మొత్తం 23 పిటీషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారించింది. ఎస్‌సి కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలకు వాల్మీకీలు, మజభి సిక్కులకు తొలి ప్రాధానత్య ఇస్తూ ఎస్‌సి, బిసి (సర్వీసుల్లో రిజరేషన్) చట్టం 2006ను చండీగఢ్ హైకోర్టు కొట్టివేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్సెస్ ఇవి చిన్నయ్య కేసు సందర్భంగా 2004లో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఈ చట్టం ఉల్లంఘించడమే కాకుండా, రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును పంజాబ్ ప్రభుత్వం ఆశ్రయించింది. ఎస్‌సి, ఎస్‌టిల్లో వర్గీకరణ చేయకుండా రాష్ట్రాలను నిరోధించే అంశం రాజ్యాంగంలో లేదని పంజాబ్ ప్రభుత్వం తన పిటీషన్‌లో పేర్కొంది. పంజాబ్ వాదనలను విన్న సిజెఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం 2004లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. దీనిపై విచారణను బుధవారానికి వాయిదా వేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మున్సిపల్ అడ్మిన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (ఎ1) శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.1023/డిపిహెచ్ఇఓ/ఎటిఓ/ఎమ్‌టిఎమ్/1 నుండి 3, తేది : 03.02.2024

కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కాంపౌండ్ వద్ద డ్రైన్ల నిర్మాణం 3 పనుల కొరకు ఇ ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లును ఆహ్వానించడమైనది. అంచనా విలువ : 3 పనుల కొరకు రూ.87,69,327.00/-. రసీదు కొరకు చివరి తేది : 20.02.2024, ఉ.11 గం. వరకు. తదుపరి వివరాలను ఇ మార్కెట్ ప్లేస్ అనగా.. www.apeprocurement.gov.in వద్ద చూడగలరు.

సం/- జిల్లా ప్రజారోగ్య ఇంజనీరింగ్ అధికారి, మచిలీపట్నం

DIPRNo.12821/CL/ADVT/1/1/2021-22

రాజ్యాంగ పరిరక్షణకు

మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

ప్రజాశక్తి-బొబ్బిలి

రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ. అజశర్మ పిలుపునిచ్చారు. స్థానిక షాదీఖానాలో మంగళవారం యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయగౌరి అధ్యక్షతన లౌకికవాదం-రాజ్యాంగ పరిరక్షణపై సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో అమృత ఉత్సవాలు జరుపుకుంటున్న సమయంలో భారత రాజ్యాంగం పెద్ద ప్రమాదాన్ని ఎదుర్కొంటుం దన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నుకోబడిన కేంద్ర ప్రభుత్వంతోనే రాజ్యాంగానికి ప్రమాదం వస్తుందని విమర్శించారు. రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, లౌకికవాదం అంశాలకు పూర్తిగా బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇస్తుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి అధికారంలోకి రావడానికి ప్రధాన ఆయుధంగా ఎంచుకుందని విమర్శించారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవాన్ని రాజ్యాంగ విలువలకు భిన్నంగా ప్రభుత్వ కార్యక్రమంగా మార్చివేశరన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతను, ఆస్థలాన్ని రామమందిరానికి కేటాయించడంలో అనుకూలంగా తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రాజ్యసభ పదవీ మోడీ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతలోను రామమందిరం నిర్మాణం దేశవ్యాప్త సమస్యగా చేయడంలో ప్రధాన సూత్రధారి అయిన ఎల్.కె అద్వానీకు భారతరత్న ఇచ్చారన్నారు. 1991లో చేసిన చట్టానికి భిన్నంగా నేడు అనేక మసీదులను వివాదాస్పదం చేస్తుందన్నారు. వారాణసిలో జ్ఞానవాపి మసీదులో కోర్టు తీర్పు అనుకూలంగా రప్పించుకుని పూజలు ప్రారంభించిందన్నారు. మతాన్ని రాజకీయం చేయకూడదని, ప్రభుత్వం మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదని రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నదానికి భిన్నంగా మతాన్ని రాజకీయంగా వినియోంచుకోవడమే ఎజెండాగా మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తాజాగా మోడీ పార్లమెంటులో ప్రసంగిస్తూ మరోసారి తామే గెలుస్తామని, రాబోయే వెయ్యేళ్లకు సరిపడా పునాదిని భారతదేశంలో వేస్తామని ప్రకటించడం చూస్తే మత విద్వేషాలు ఎలా రెచ్చగొట్టి భారతదేశాన్ని మత రాజ్యంగా స్థాపించి ఆర్.ఎస్.ఎస్ ఎజెండాను అమలు చేయడమే లక్ష్యంతో పని చేస్తారన్నారు. ప్రపంచంలో అతిగొప్ప రాజ్యాంగం భారతదేశంలో ఉందని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే ప్రజల ముందున్న కర్తవ్యమని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మోడీ విధానాలకు వత్తాసు పలుకుతున్న పార్టీలను కూడా ఓడించడం రాష్ట్ర ప్రజలపై కర్తవ్యంగా ఉండాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా డిప్యూటీ కలెక్టర్ల బదిలీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెద్దయెత్తున డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాపట్ల డిఆర్‌ఒ పివి రమణను మచిలీపట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) విసిగా నియమించారు. కోనసీమ డిఆర్‌ఒగా ఎం వెంకటేశ్వర్లును నియమించారు. అక్కడ పనిచేస్తున్న సత్తిబాబును బాపట్ల డిఆర్‌ఒగా నియమించారు. డిప్యూటీ కలెక్టరు ఎంఎస్ మురళీని ద్వారకా తిరుమల ఇఒగా నియమించారు. ఎపిఐఐసిలో విసిఐసి కారిడార్ ఎస్‌డిసిగా పనిచేస్తున్న వి దేవేందర్‌రెడ్డిని కెఆర్‌ఆర్‌సి (కోనేరు రంగారావు కమిటీ) డిప్యూటీ కలెక్టరుగా నియమించారు. గుంటూరు డ్వామా పీడీగా పి ఉమాదేవిని నియమించారు. ఇప్పటి వరకూ గుంటూరు డ్వామా ప్రాజెక్టు డైరెక్టరుగా ఉన్న ఎ కుమార్‌ను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. అనంతపురం హౌసింగ్ డిఎంగా గుమ్మళ్ల రమణారెడ్డిని, వెయిటింగ్‌లో ఉన్న కె భవానీని తూర్పుగోదావరి ఐసిడిఎస్ పీడీగా నియమించారు. డిప్యూటీ కలెక్టరుగా ప్రమోషన్ పొందిన ముత్యాల శ్రీనివాసును తూర్పుగోదావరి హౌసింగ్ పీడీగా, హంద్రీనీవా సుజల స్రవంతి డిప్యూటీ కలెక్టరుగా వెన్నెల శ్రీనును నియమించారు. హౌసింగ్ విభాగంలో ఎస్‌డిసిగా ఉన్న కె భాస్కర్‌ను ఏలూరులోని కెఆర్‌ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న బిఎల్ఎన్ రాజకుమారిని ప్రకాశం జిల్లా విజిలెన్స్ విభాగ డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

నంద్యాల బిజి బంగ్లా రైల్వేలైన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా కె సుధారాణిని, జిఎన్ఎస్ఎస్-2 స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా ఉన్న ఖతీబ్ ఖౌసర్‌భానోను జిఎన్ఎస్ఎస్ స్పెషల్ కలెక్టరుగా మార్చారు. సోషల్ వెల్ఫేర్ జాయింట్ సెక్రటరీగా ఉన్న ఆర్ శివరావును మార్కాపురం ఆర్అండ్ఆర్ ఎస్‌డిసిగా నియమించారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సింధు సుబ్రమణ్యంను సాధారణ పరిపాలనశాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ఎటపాక-1 ఎస్‌డిసిగా ఉన్న మర్రిపూడి శ్రీనివాస్‌ను కాకినాడలోని ఎపి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా నియమించారు.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది) సిఐఎన్: ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిష్టర్డు ఆఫీసు:- కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై-600031.
టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022

IDFC FIRST Bank

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసు

దిగువ రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)** నుండి దిగువ పేర్కొనబడిన సెక్యూర్డ్ రుణాలు పొందియున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు రుణాలకుగాను హామీగా వారి సదరు ఆస్తులు తాకట్టుపెట్టబడినవి. సదరు రుణ ఒప్పందాల నియమాలను పాటించుటలో వారు విఫలంచెందినందున, ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం వారి రుణాలు ఇరెగులర్‌గా మారినందున ఎన్‌పిఏగా వర్గీకరించబడినవి. **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు వారిచే ఉన్న బకాయి మొత్తాలు దిగువ పట్టికలో మరింత వివరంగా జారీచేయబడిన సదరు నోటీసుల ప్రకారం పేర్కొనబడినవి మరియు సదరు మొత్తాల పై తదుపరి వడ్డీ కూడా వర్తించబడుతుంది మరియు దానిని సదరు తేదీల నుండి వర్తించుతూ కాంట్రాక్చువల్ రేటు ప్రకారం చార్జ్‌చేయబడుతుంది.

క్ర.సం	రుణ ఖాతా నం	రుణం విధానం	రుణగ్రహీతల మరియు సహ-రుణగ్రహీత పేరు	సెక్షన్ 13(2) నోటీసు తేది	సెక్షన్ 13(2) ప్రకటనల ప్రకారం బకాయి మొత్తాలు	ఆస్తి చిరునామా
1	40408941	ఆస్తి పై రుణం	1. చిన్నం దాసు, 2. చిన్నం కన్యాకుమారి	15.03.2023	INR 19,51,745.27/-	బాపులపాడు గ్రామం, బాపులపాడు మండలం, కనుమోలు సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. పిన్: 521106 యొక్క ఆర్.ఎస్.నం. 74-2 వద్దగల డోర్ నం. 3-22, ఆర్‌సిసి భవనంతో 207చ.గ.ల విస్తీర్ణపు సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** కోడూరు పెంటయ్య 60 లింకుల సైటు, **పడమర:** పిల్లి బుల్లియ్య 64 లింకుల సైటు, **ఉత్తరం:** 9 లింకుల వెడల్పు దారి & దాసరి కనక రత్నం 60 లింకుల సైటు, **దక్షిణం:** 69 లింకుల వీరిశెట్టి కోటేశ్వర రావు సైటు.
2	95121868	ఆస్తి పై రుణం	1. ఏద అజయ్, 2. ఏద బాలస్వామి	28.12.2023	INR 6,84,891.80/-	కప్పలదొడ్డి గ్రామం, గూడూరు మండలం, కృష్ణా జిల్లా, ఎస్.ఆర్?ఒ. పెదన, ఆం.ప్ర.-521149 వద్ద ఆర్.ఎస్.నం. 123-20ఎఫ్ లో డోర్ నం. 1-155లో 145.2చ.గ.ల విస్తీర్ణంలో ఆర్‌సిసి భవనము & సైటు యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి రోడ్డు, **పడమర:** పంచాయతి రోడ్డు, **ఉత్తరం:** బేతాల సుబ్బారావు ఇల్లు, **దక్షిణం:** గోటుప సుబ్బారావు ఇల్లు.
3	84843161	ఆస్తి పై రుణం	1. పూరిల రవి, 2. పూరిల నాగలక్ష్మి	25.01.2024	INR 7,25,951.96/-	దోకిపర్రు గ్రామం& గ్రామపంచాయతి, గుడ్లవల్లేరు మండలం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.-521332 వద్ద ఆర్.ఎస్.నం. 696/9 వద్దగల 193చ.గ.ల విస్తీర్ణంతో అసెస్మెంట్ నం. 1236, డోర్ నం. 9-78/7 యొక్క మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** పంచాయతి రోడ్డు, **పడమర:** గూర్ల వీరమ్మ ఆస్తి, **ఉత్తరం:** పామర్తి పెద్ద అచ్చయ్య & చిన్న అచ్చయ్యల ఆస్తి, **దక్షిణం:** మేడెం గంగాధర రావు ఆస్తి.

ఇందుమూలంగా మిమ్ములను కోరబడునది ఏమనగా, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు పై పట్టికలో వివరించినట్లుగా, కాంట్రాక్చువల్ రేటున దానిపై తదుపరి వడ్డీతో వారి సదరు తేదీ నుండి మరియు ఇతర ఖర్చులు మరియు చార్జీలతో మొ॥వాటితో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పేర్కొనబడినది, విఫలం చెందిన ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్, (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)**కు బకాయి వున్న మొత్తాల రియలైజేషన్‌కు ఇందు పై పేర్కొనబడిన తాకట్టుపెట్టిన ఆస్తులపై షార్ఫసీ యాక్ట్, యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 క్రింద చర్యలను తీసుకొనుట ప్రారంభించారు. తదుపరి మీరు అమ్మకం/లీజు లేదా ఇతర విధానాల ద్వారా కాని సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను బదిలీచేయుట నుండి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) క్రింద నిషేదింపబడినారు.

సం/-
అధీకృత అధికారి,
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్, ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది మరియు ప్రస్తుతం ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్‌గా తెలిసినది)కు

తేది: 07.02.2024
ప్రదేశం: కృష్ణా, ఆం.ప్ర.

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance

నమోదిత కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400051
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి తూర్పు, ముంబై-400059
శాఖా కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	మామిడిపాక వెంకట్రావు (రుణగ్రహీత), అననూయ మామిడిపాక (సహ రుణగ్రహీత)/ LHVJW00001499296.	21 11 7 4డి మధురానగర్, డో.నం.21 11/7-4డి ఎన్‌టిఎస్ నం.23/2 కొత్త మూల్యాంకనం నం.172639, ప్లాట్ నం.23 సాయి బాబా కాలనీ, 7వ లైన్ సంగశెట్టి వారి, మధురానగర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎపి మధురానగర్ 23 2 విజయవాడ ఆంధ్రప్రదేశ్ 520015. (రిఫ్.ఎల్ఎఎన్.నం.LHVJW00001499296) హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.22 ఎమ్ ఆస్తి, దక్షిణం : పి.వెంకట ఆస్తి, తూర్పు : ఎల్ అనురాధ ప్లాట్ నం.24- 15 0, పడమర : బి.దుర్గా ఆస్తి మరియు / స్వాధీనత తేది 02-ఫిబ్రవరి-24	17-11-2023 Rs. 26,73,960/-	విజయవాడ-బి
2.	మామిడిపాక వెంకట్రావు (రుణగ్రహీత), అననూయ మామిడిపాక (సహ రుణగ్రహీత)/ LHVJW00001503160.	21 11 7 4డి మధురానగర్, డో.నం.21 11/7-4డి ఎన్‌టిఎస్ నం.23/2 కొత్త మూల్యాంకనం నం.172639, ప్లాట్ నం.23 సాయి బాబా కాలనీ, 7వ లైన్ సంగశెట్టి వారి, మధురానగర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎపి మధురానగర్ 23 2 విజయవాడ ఆంధ్రప్రదేశ్ 520015. (రిఫ్.ఎల్ఎఎన్.నం.LHVJW00001503160) హద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.22 ఎమ్ ఆస్తి, దక్షిణం : పి.వెంకట ఆస్తి, తూర్పు : ఎల్ అనురాధ ప్లాట్ నం.24- 15 0, పడమర : బి.దుర్గా ఆస్తి మరియు / స్వాధీనత తేది 02-ఫిబ్రవరి-24	17-11-2023 Rs. 1,15,411.62/-	విజయవాడ-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 07 ఫిబ్రవరి, 2024
ప్రదేశం : విజయవాడ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

విమ్స్‌లో వైద్యుల భర్తీకి 9న ఇంటర్వ్యూ

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)

విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 19 వైద్య పోస్టులను ఈ నెల 9వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులకు రూ.92 వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ.1.60 లక్షలు వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వైద్యులు హనుమంతవాక జంక్షన్ వద్ద ఉన్న విమ్స్‌లో నిర్వహించే ఇంటర్వ్యూకు 9వ తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరుకావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు http://dme.ap.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఖాళీల వివరాలు

అనస్తీషియా-5, న్యూరో సర్జరీ-1, న్యూరాలజీ-2, కార్డియాలజీ-1, సర్జికల్ ఆంకాలజీ-2, ఎమర్జెన్సీ మెడిసిన్-1, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)-3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, మెడికల్ ఆంకాలజీ-1, ప్లాస్టిక్ సర్జరీ-1, ఎండోక్రైనాలజీ-1, పల్మనాలజీ-1 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్-భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించే క్రమంలో ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 06073 డాక్టర్ ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ స్పెషల్ ఫిబ్రవరి 5 నుంచి ఏప్రిల్ 29 వరకు ప్రతి సోమవారం రాత్రి 23.45 గంటలకు డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:15 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 11.17 గంటలకు బయలుదేరి సాయంత్రం 18.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా 06074 భువనేశ్వర్ - డాక్టర్ ఎంజిఅర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ 6 ఫిబ్రవరి నుండి 30 ఏప్రిల్ వరకు ప్రతి మంగళవారం రాత్రి 21.00 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మరుసటి రోజు తెల్లావారుజాము 03:42 గంటలకు దువ్వాడ చేరుకుంటుందని, మరలా 03.44 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 15.00 గంటలకు డాక్టర్ ఎంజిఅర్ చెన్నై సెంట్రల్‌కు చేరుతుందని అన్నారు. ఈ రైళ్లు గూడూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట దువ్వాడ, విజయనగరం, పలాస మీదుగా ప్రయాణిస్తాయని తెలిపారు.

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance

రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	నయ్యద్ నజీర్ బాష (రుణగ్రహీత), సయ్యద్ రజియా బేగం (సహ-రుణగ్రహీత) LHVJW00001415389	45158 ఆర్.ఎస్.నం.20/8, కందులపాడు, మైలవరం జగ్గయ్యపేట ఎన్ఎ జగ్గయ్యపేట ఆంధ్రప్రదేశ్-521175. (రిఫ్.ఎల్ఎఎన్ నం.LHVJW00001415389) హద్దులు : ఉత్తరం : జి.గోవర్ధనరావు ఆస్తి 45, దక్షిణం : పంచాయతీ బజార్ 45, తూర్పు : జి.పారమ్మ ఆస్తి, పడమర : పంచాయతీ బజార్ 37. స్వాధీనతా తేది: 02.02.2024	17-11-2023 Rs. 8,62,385/-	విజయవాడ-బి
2.	నయ్యద్ నజీర్ బాష (రుణగ్రహీత), సయ్యద్ రజియా బేగం (సహ-రుణగ్రహీత) LHVJW00001415399	45158 ఆర్.ఎస్.నం.20/8, కందులపాడు, మైలవరం జగ్గయ్యపేట ఎన్ఎ జగ్గయ్యపేట ఆంధ్రప్రదేశ్-521175. (రిఫ్.ఎల్ఎఎన్ నం.LHVJW00001415399) హద్దులు : ఉత్తరం : జి.గోవర్ధనరావు ఆస్తి 45, దక్షిణం : పంచాయతీ బజార్ 45, తూర్పు : జి.పారమ్మ ఆస్తి, పడమర : పంచాయతీ బజార్ 37. స్వాధీనతా తేది: 02.02.2024	17-11-2023 Rs. 6,63,786.94/-	విజయవాడ-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 07 ఫిబ్రవరి, 2024
ప్రదేశం: జగ్గయ్యపేట

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

హైదరాబాద్‌లో ఫిఫా ప్రపంచకప్-2026 క్వాలిఫయర్స్ మ్యాచ్‌లు

హైదరాబాద్: ఫిఫా ప్రపంచకప్-2026 క్వాలిఫయర్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం ఆతిథ్యమివ్వనుంది. ఈ ఏడాది జూన్ 6నుంచి జరిగే టోర్నమెంట్ తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జరనున్నాయి. ఈ విషయాన్ని తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్(టిఎఫ్ఏ) మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. అలాగే ఈ అపూర్వ అవకాశాన్ని టిఎఫ్ఏకి అప్పగించినందుకు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్(ఎఐఎఫ్ఎఫ్) ప్రెసిడెంట్ కళ్యాన్ చౌబేకి కృతజ్ఞతలు తెలిపారు. టిఎఫ్ఏ ఛైర్మన్ డా.కెటి మహి, కార్యదర్శి జిపి ఫాల్గుణ, మాజీ ఫుట్‌బాల్ ప్లేయర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఈ విషయమై వీరు చర్చలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర క్రీడా సంఘాలన్నింటికీ ఆర్థిక సహాయం అందించేందుకు నిధులు విడుదల చేసేందుకు సానుకూలంగా స్పందించారని తెలిపారు. తొలిసారి ఫిఫా ప్రపంచకప్ క్వాలిఫయర్స్ మ్యాచ్‌లకు తెలంగాణ ఆతిథ్యమివ్వడం ఇదే తొలిసారని, ఈ టోర్నమెంట్ తెలంగాణ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలుస్తుందని డాక్టర్ మహి తెలిపారు.

అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil Premier ARC

డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్‌కు సంబంధించి ఆర్థిక ఆస్తులకు ఏర్పాటుచేసిన ఆర్సిల్-ఎస్‌బిబిపిఎస్-073-1-ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దాని హోదాలో వ్యవహరిస్తోంది.
ఆర్సిల్ ఆఫీసు: రూబీ, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్) ముంబయి-400028
Website: www.arcil.co.in; CIN-U65999MH2002PLC134884

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6, 8& 9తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI చట్టం) క్రింద సంక్రమించిన అధికారాలతో ఆన్‌లైన్ ఇ-వేలంద ద్వారా అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణంగా ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారు/ తాకట్టుదారు(ల) ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, ఆర్సిల్ ఎస్‌బిపిఎస్-073-1-ట్రస్ట్ ("ఆర్సిల్")** యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది, **(డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ (గతంలో లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్,** ఇప్పుడు డిబిఎస్ బ్యాంకుతో విలీనమైనదిచే ఫైనాన్సియల్ అసెట్ యొక్క అసైనెమెంట్‌ను అనుసరించి) తేది.01.11.2022నాటి రిజిష్టర్డు అసైనెమెంట్ అగ్రిమెంట్ ఆధారంగా ఆర్సిల్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన వాటిని, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6, 8& 9తో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నియమాలను అనుసరించి దిగువ తెలిసిన తదుపరి వడ్డీ, చార్జీలు & ఖర్చులతోసహా బాకీపడిన బకాయిల రికవరీ కొరకు ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా **"ఎక్కడ ఉన్నది మరియు అక్కడ అలాగే" మరియు "రికోర్స్ లేకుండా ప్రతిపాదికన"** విక్రయించబడును.

రుణగ్రహీత పేరు	1) మెసర్స్ వెంకటేశ్వర సిండికేట్. (ప్రతినిధియైన దీని యజమాని (శ్రీ.రవి సింగయ్య) (రుణగ్రహీత) నమోదిత ఆఫీసు: డోర్ నెం.44/5, సప్తగిరి ఎస్టేట్, మహాలక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 003.
హామీదారులు/సహ-రుణగ్రహీతలు/ తాకట్టుదారుల పేరు	(1) శ్రీ. రవి సింగయ్య (2) శ్రీ. ఆర్.రవి (3) శ్రీమతి ఆర్. విజయ
SARFAESI నోటీసు తేది. 02.02.2024 ప్రకారం బాకీపడిన మొత్తం	02-02-2024 నాటికి రూ.6,74,98,504/- (భారతీయ రూపాయిలు ఆరు కోట్ల డెబ్బై నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల నాలుగు మాత్రమే), ఖర్చులు, ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి 19.09.2017 నుండి తదుపరి వడ్డీ 20.60% వార్షికంగా నెలవారిగా పెనల్ వడ్డీ 2% వార్షికంగాతోపాటుగా.
స్వాధీనతా	డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్ (గతంలో లక్ష్మీ విలాస్ బ్యాంక్ లిమిటెడ్, ఇప్పుడు డిబిఎస్ బ్యాంకుతో విలీనమైనది) 17.01.2018న SARFAESI చట్టం, 2002లోని నియమాల ప్రకారం లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినది.
తనిఖీచేయు తేది	అభ్యర్థనపై ఏర్పాటుచేబడును
ధరావత్తు (ఈఎండి)	రూ.10,80,000/- (భారతీయ రూపాయిలు పదిలక్షల ఎనభై వేలు మాత్రమే)"అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్", ప్రస్తుత ఖాతా: 02912320000561, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్: గ్రౌండ్ ఫ్లోర్, ఎక్స్‌ప్రెస్ టవర్స్, 'నారిమన్ పాయింట్, ముంబై, ఐఎఫ్ఎస్‌సి కోడ్: HDFC0000291 వారిపేరున ఆర్‌టిజిఎస్ రూపంలో ధరావత్తును డిపాజిట్‌చేయాలి.
బిడ్ & ఈఎండి దాఖలు చేయుటకు చివరితేది	27.02.2024 (బుధవారం) సా.17.00గం.లకు ముందు
రిజర్వు ధర	రూ.1,08,00,000/- (భారతీయ రూపాయిలు ఒకకోటి ఎనిమిది లక్షలు మాత్రమే)
బిడ్ పెంపుదల	రూ.30,000/- & సదరు మల్టీపుల్స్‌లో
ఇ-వేలం తేది& సమయం	28.02.2024 (బుధవారం) మ.14.30గం.ల నుండి సా.14.45గం.ల మధ్య ఎస్‌ఏ
టెండరు పత్రాల కొరకు లింక్	.....
ఆర్సిల్‌కు తెలిసిన లిటిగేషన్ పెండింగ్	N.A
ఆర్సిల్‌కు తెలిసిన రుణభారాలు/ బకాయిలు	. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (EPFO) - N.A . పనివారి బకాయిలు - N.A . ఉద్యోగుల బకాయిలు- N.A . అన్‌సెక్యూర్డ్ ఫైనాన్షియల్ క్రెడిటర్స్ - N.A . ఆపరేషనల్ క్రెడిటర్స్ యొక్క దావాలు - N.A . ఆదాయపు పన్ను బకాయిలు - N.A . అమ్మకపు పన్ను బకాయిలు - N.A
వేలంవేయబడు సెక్యూర్డు అసెట్ వివరణ	గుంటూరు న్యూ మున్సిపల్ కార్పొరేషన్ లిమిటెడ్స్, గుంటూరు సిటీలోపు రామచంద్రాపురం అగ్రహారం వద్దగల డి.నెం.45 మరియు 46 (రీ-సర్వే నెం.46), పాత సర్వే నెం.21 మరియు 23, పట్టా నెం.1053, ప్లాట్ నెం.10 గల 1348చ.గ.ల పశ్చిమవైపుపై ఖాళీ సైట్ మొత్తం (ఏరియా: 1248చ.గ.లు): **రవి సింగయ్యకు చెందిన ఆస్తి:** ఉత్తరం: ప్లాట్ నెం.11- 93 అడుగులు, దక్షిణం: 40' అ.ల వెడల్పు రోడ్డు-93.40 అడుగులు, తూర్పు: జగు సాంబయ్య మరియు ఇతరుల ప్లాట్ నెం.10లో మిగిలిన స్థలం, పడమర: సూర్యదేవర సత్యనారాయణ స్థలం.

నియమ నిబంధనలు:

1) SARFAESI చట్టం యొక్క నిబంధనల ప్రకారం మరియు ఇ-వేలం ద్వారా వేలం విక్రయాన్ని అధీకృత అధికారి నిర్వహిస్తారు. వేలం/ బిడ్డింగ్ వెబ్‌సైట్: **https://auction.arcil.co.in/ Login.aspx** ద్వారా **"ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ మోడ్"** ద్వారా మాత్రమే ఉంటుంది
ఇ-వేలం కోసం వేదికను ఏర్పాటు చేయడానికి సర్వీస్ ప్రొవైడర్.
2) వేలం బిడ్ డాక్యుమెంట్ యొక్క తదుపరి నిబంధనలు మరియు షరతుల ప్రకారం మరియు అందులో పేర్కొన్న విధానం ప్రకారం నిర్వహించబడుతుంది. ఆర్సిల్ వెబ్‌సైట్:**www.arcil.co.in** మరియు పైన పేర్కొన్న లింక్‌తోపాటు సర్వీస్‌ప్రొవైడర్ వెబ్‌సైట్ **www.arcil.co.in** ద్వారా వేలం/బిడ్ ఫారమ్‌ల కోసం, బిడ్ డాక్యుమెంట్‌ల కోసం, సెక్యూర్డ్ అసెట్ వివరాలను బిడ్డరుదారు పొందాలి.
3) బిడ్డర్లు ఇ-వేలం కోటింగ్/బిడ్డింగ్‌లో వారి స్వంత ఆఫీసు/తమకు నచ్చిన స్థలం నుండి పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉండాలి ప్రతి బిడ్డర్ స్వయంగా/తానే ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీకి నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొ॥వాటికి అధీకృత అధికారి/ ఆర్సిల్/ సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు,
4) ఇ-వేలంపై వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ కోసం, నిర్ణీత బిడ్డర్లు వీరిని సంప్రదించండి: **శ్రీ.మేరాజ్ సయ్యద్ - 9820485425 / శ్రీ. కమల్ మిశ్రా-9819820760 / శ్రీ.రమేష్ వి -9160599339,** ఇమెయిల్ ఐడిలు: **meraj.sayed@arcil.co.in, kamal.mishra@arcil.co.in, ramesh.viswanand@arcil.co.in**.
5) ఆసక్తిగల కొనుగోలుదారులు/ బిడ్డర్లు అందరూ పైన పేర్కొన్న పోర్టల్‌లో తమ పేరును **http://auction.arcil.co.in/Login.aspx** గా నమోదు చేసుకోవాలి మరియు పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఇ-వేలంలో పాల్గొనడానికి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి.
6) ఆస్తి తనిఖీ లేదా మరింత సమాచారం కోసం, నిర్ణీత బిడ్డర్లు వీరిని సంప్రదించండి: **శ్రీ.మేరాజ్ సయ్యద్ - 9820485425 / శ్రీ. కమల్ మిశ్రా-9819820760 /శ్రీ.రమేష్ వి-9160599339,** ఇమెయిల్ ఐడిలు: **meraj.sayed@arcil.co.in, kamal.mishra@arcil.co.in, ramesh.viswanand@arcil.co.in**.
7) వేలం యొక్క ఏ దశలోనైనా, కారణం మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా.అధీకృత అధికారి బిడ్/ఆఫర్‌ను అంగీకరించవచ్చు/తిరస్కరిస్తారు/సవరించవచ్చు/రద్దు చేయవచ్చు లేదా వేలం వాయిదా చేయవచ్చు.
8) సఫలీకృత కొనుగోలుదారు/బిడ్డారు ఏవైనా చట్టబద్ధమైన బకాయిలు, పన్నులు, చెల్లించాల్సిన రుసుములు, కొనుగోలు పరిశీలనపై వర్తించే జిఎస్టీ, స్టాంప్ డ్యూటీ, వర్తించే చట్టం ప్రకారం సెక్యూరు& ఆస్తిని అతని/ఆమె/దాని పేరున కన్వేయన్స్/బట్వాడా చేయడానికి చెల్లించాల్సిన రిజిస్ట్రేషన్ ఫీజు మొదలైనవి.
9) వేలంలో ఉంచబడిన సెక్యూర్డు అసెట్ యొక్క టైటిల్, భారాలకు సంబంధించి తమ స్వంత స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధతో ఉద్దేశించిన బిడ్డర్లు చేయాలి మరియు వారి బిడ్‌ను సమర్పించే ముందు చట్టబద్ధమైన బకాయిలు మొదలైన వాటితో సహా సెక్యూర్డు అసెట్‌ను ప్రభావితం చేసే దావాలు/హక్కులు/బకాయిలుకు సంబందించి వేలం ప్రకటనకు ఆర్సిల్ ఏ విధమైన నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని ఏర్పరచదు మరియు ఏర్పరచదు. ఏదైనా మూడవ పక్షం క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల కోసం ఏ విధంగానైనా ఆర్సిల్ యొక్క అధీకృత అధికారి బాధ్యత వహించదు.
10) వార్తాపత్రికలలో ప్రచురించబడిన వేలం నోటీసులో పేర్కొన్న వివరాలు దిగువ సంతకందారునికి వారికి ఉన్న సమాచారం మేరకు పేర్కొనబడినవి. ఏదేమైనప్పటికీ, ఏదైనా పొరపాటు, తప్పు ప్రకటన లేదా లోపానికి దిగువ సంతకందారు బాధ్యత వహించరు
11) ఏదైనా న్యాయస్థానం లేదా ట్రిబ్యునల్ జోక్యం/ఆదేశం కారణంగా అభివృద్ధి జరిగినప్పుడు మరియు తదుపరి అభివృద్ధిలో తగిన చట్టపరమైన అభిప్రాయం మరియు చట్టపరమైన పరిష్కారాన్ని సేవ్ చేయండి ఆర్సిల్ అందుబాటులో ఉంది, ఒకవేళ విక్రయాన్ని రద్దు చేయవలసి వస్తే, దరాత్తుకు వడ్డీ లేకుండా మరియు కొనుగోలుదారుకు మాత్రమే "ఈఎండి" మరియు/లేదా 'సేల్ ప్రొసీడ్స్'ను తిరిగిచెల్లిస్తుంది.
ఆర్సిల్‌కు లేదా దాని అధికారులకు వ్యతిరేకంగా, నష్టం, నష్టాలు, ఖర్చులు/వ్యయాలు, వ్యాపార అవకాశాల నష్టం మొదలైన వాటికి సంబంధించి ఎలాంటి క్లెయిమ్‌ను లేవనెత్తడానికి కొనుగోలుదారు/ బిడ్డర్‌కు హక్కు ఉండదు.
12) సదరు బకాయిలకు బాధ్యత వహించే రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు, పైన పేర్కొన్న వేలం అమ్మకంగురించి సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్‌లోని రూల్స్ 8 మరియు 9 కింద ఈ అమ్మకపు ప్రకటనను నోటీసుగా పరిగణించాలి.
13) ఇక్కడ షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైతే, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 మరియు SARFAESI చట్టం, 2002లోని రూల్ 8(5)లోని నిబంధనల ప్రకారం ఏదైనా ఇతర పద్ధతుల ద్వారా సెక్యూర్డు అసెట్స్‌ను క్రయించే హక్కును ఆర్సిల్ కలిగి ఉంటుంది.

తేది: గుంటూరు
తేది: 07-02-2024

సం/- అధీకృత అధికారి
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్
ARCIL-SBPS-073-I-ట్రస్ట్ యొక్క ట్రస్టీ

బహిరంగ ప్రకటన - ఆస్తుల వేలం మరియు అమ్మకం

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టబడినవి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క నియమాల క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాతో రిజిస్టరైన ఒక అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ, **అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (ఆర్సిల్)** యొక్క అధీకృత అధికారిచేత **లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకోబడినది.** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఆర్థిక ఆస్తులను బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి ఆర్సిల్ సేకరించింది. ఆస్తులను **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన దిగువ పేర్కొన్న షెడ్యూలు ప్రకారం ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం విక్రయించబడుతుంది.

క్ర.సం.	లోన్ ఖాతా నంబరు/ బ్యాంకు పేరు	ఒరిజినల్ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు	ట్రస్ట్ పేరు	ఆస్తి రకం/ సైజు/స్వభావం	02.02.2024 నాటికి పూర్తి బకాయి (కోట్లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	రిజర్వు ధర రూ.లలో	పరిశీలన తేది	వేలం తేది& సమయం	స్వాధీనతా విధానం
3.	409ZLH86341223/ 409ZLH86392539/ బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్,	మెసర్స్ ఓం దుర్గా (రుణగ్రహీత) ప్రతినిధియైన దీని యజమాని కె. సుధా రాణి, శ్రీ కె.వి.సుబ్బయ్య శ్రేష్టి (సహ-రుణగ్రహీత)& శ్రీమతి కిమ్‌సుధారాణి (సహ-రుణగ్రహీత)	ఆర్సిల్- రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో- 042-ఇ- ట్రస్ట్ ("ఆర్సిల్")	ల్యాండ్: వర్తించబడని నిర్మాణము/ ఫ్లాట్: 1200చ.అ.లు (ఫ్రీహోల్డ్)	Rs. 74,12,801.14	Rs. 2,97,300/-	Rs. 29,73,000/-	20 ఫిబ్రవరి, 2024 & 4 మార్చి, 2024	13 మార్చి, 2024న ఉ॥ 12.30గం.ల నుండి మ॥ 1.00గం.ల మధ్య	లాంఛనప్రాయ స్వాధీనం

హామీచూపిన ఆస్తి చిరునామా: కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ ఇబ్రహీంపట్నం, ఇబ్రహీంపట్నం మండలం, గొల్లపూడి గ్రామం& గ్రామపంచాయతి వద్దగల ప్లాట్ నం.68, డోర్ నం.4-134/5,ఎల్.పి. నం.64/1982, ఆర్.ఎస్.నం.552/2 పై నిర్మించిన సైటు నిర్మానం యొక్క పూర్తి విస్తీర్ణం 317చ.గ.లు లేదా 265.04చ.మీలకుగాను 40చ.గ.లు లేదా 33,445చ.మీ.ల విడదీయలేని స్థలభాగంతో 1200చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న కావ్య విహార్, గ్రౌండ్ ఫ్లోర్, నివాసిత ఫ్లాట్ నం.జి-101 మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** బి. లక్ష్మినారాయణ కు చెందిన ప్లాట్ నం.69 ఆస్తి, **దక్షిణం:** జి. కమలకు చెందిన ప్లాట్ నం.67 ఆస్తి, **తూర్పు:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **పడమర:** బి. కస్తూరమ్మ ఆస్తి.

వేలం ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన సమాచారం

1	వేలం తేది	ఇందు పై సిఫారసుచేసినట్లు	5	ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	వేలంకు 1 రోజు ముందు
2	బిడ్స్ దాఖలుచేయు ప్రదేశం మరియు వేలం ప్రదేశం	ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్, సికింద్రాబాద్-03, టెలి: 040-66028015. బ్రాంచి లొకాలిటీలో గల కోవిడ్ కారణంగా ఆన్‌లైన్/స్వయంగా బిడ్స్ దాఖలుచేయుటకు ఇ-మెయిల్: naidu.prabhakar@arcil.co.in ,b.upender@arcil.co.in, shailesh.gaikwad@arcil.co.in & mahesh.bangera@arcil.co.in	6	ధరావత్తుతోసహా చెల్లింపులు అన్నీ డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో -042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్") చెల్లించవలెను	హైదరాబాద్
3	వేలం కొరకు వెబ్‌సైట్	www.arcil.co.in	7	ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్ ఫోలియో -042-ఇ-ట్రస్ట్ ("ఆర్సిల్") పేరున డిమాండ్ డ్రాఫ్టు తీయవలెను	ట్రస్ట్ కాలంలో చూపిన పేరు
4	సంప్రదించాల్సిన వ్యక్తులు వారి ఫోన్‌నంబరు	శ్రీ ప్రభాకర్ నాయుడు-9642490456, శ్రీ బి. ఉపేందర్-9642495111, శ్రీ శైలేష్ గైక్వాడ్- 9867929121 & శ్రీ మహేశ్ బంగేరా- 9004173256.	8	పరిశీలన సమయం	ఉ॥ 10.00గం.ల నుండి సా॥ 5.00గం.ల మధ్య

ఇందు పై పేర్కొన్న వెబ్‌సైట్ చిరునామా పై ఆఫర్/టెండరు పత్రంతోపాటు ఏదైతే లభించు నిర్ణీత ఫార్మేట్‌లో దరఖాస్తుచేయుట ద్వారా వేలంలో బిడ్డరుదారులు వారి అభిరుచి మేరకు వేలంలో ఆన్‌లైన్ పాల్గొను సదుపాయంను వినియోగించుకోవచ్చును. ఆన్‌లైన్ బిడ్డింగ్ ఇందు పై పేర్కొన్నట్లుగా మరియు టెండరు పత్రంలో కలిగియున్న నియమాలు& నిబంధనల ప్రాతిపదికన వెబ్-సైట్ పై పెట్టబడుతుంది. టెండరు పత్రం మరియు వేలం కొరకు వివరణాత్మక నియమాలు& నిబంధనలను మా వెబ్‌సైట్ www.arcil.co.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. దానిని పై చూపినట్లుగా ఆర్సిల్ యొక్క సంబంధిత బ్రాంచి ఆఫీసు నుండి సేకరించవచ్చును. బిడ్ పత్రంలో చూపినట్లుగా నియమాలు& నిబంధనల ప్రాతిపదికన విక్రయించబడునని దయచేసి గమనించండి. అమ్మకం అనునది ఖచ్చితంగా ఈ ప్రకటనలో మరియు నిర్ణీత బిడ్/టెండరు పత్రంలో ఇన్‌కార్పొరేట్ నియమాలు& నిబంధనలు ప్రాతిపదికన ఉంటుంది. అధీకృత అధికారి ఏ కారణం చూపకుండానే ఏదేని/అన్ని బిడ్స్‌ను తిరస్కరించు అధికారాలు కలిగియుంటారు. ఈ ప్రకటనను ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8& 9 క్రింద 30 రోజుల ప్రకటనగా కూడా భావించవలెను.

తేది: 07.02.2024
ప్రదేశం: తెలంగాణ& ఆం.ప్ర.

సం/- అధీకృత అధికారి,
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

Arcil Premier ARC
అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, సిఐఎన్: U65999MH2002PLC134884, www.arcil.co.in
రిజిష్టర్డు ఆఫీసు: ది రూబి, 10వ అంతస్తు, 29, సేనాపతి బాపట్ మార్గ్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028. టెలి: +91-2266581300,
బ్రాంచి చిరునామా: ఫ్లాట్ నం.207, 2వ అంతస్తు, భువన టవర్స్, ఎస్.డి.రోడ్డు, ఎస్.డి.రోడ్డు, సికింద్రాబాద్-03, టెలి: 040-66028014.

నల్లమల అడవిలో మంటలు

ప్రజాశక్తి - మహానంది

మహానంది, సిరివెళ్ల మండలాల సరిహద్దు లోని నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారి పక్కన నల్లమల అటవీ ప్రాంతంలో సోమవారం రాత్రి మంటలు చెలరేగాయి. శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి కిలోమీటర్ దూరంలో వెదురు వనాలు ఉన్న ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో మంటలు వ్యాపించాయని ప్రయాణికులు తెలిపారు. అటవీ ప్రాంతంలో రోజుకు వేలాది వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ఈ మార్గంలో ప్రయాణించిన ప్రతి వాహనానికి కార్లకు 50 రూపాయలు, లారీ, బస్సుకు వంద రూపాయలు చొప్పున వసూలు చేస్తూ వేలాది రూపాయలు ఆదాయాన్ని సమకూర్చుకుంటున్న అటవీ అధికారులు... అటవీ సంరక్షణలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. నల్లమల అడవిలో మంటలు వ్యాపించడం వలన వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అధికారులు అటవీ ప్రాంతంలో అగ్ని ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

10 కేజీల గంజాయి పట్టివేత

• నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - పలాస

పలాస నుంచి తమిళనాడుకు తరలిస్తున్న పది కేజీల గంజాయిని కాశీబుగ్గ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడికి చెందిన నాగ అప్పారావు, కొనుగోలు చేసిన తమిళనాడు రాష్ట్రం తిరుచిరాపల్లిలోని వల్లకుండికి చెందిన రాజాగోపాల్, అతాపాల్ రాజ్, రాధామాతి వనంను అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ పారినాయుడు తెలిపారు. పర్లాకిమిడికి చెందిన అప్పారావు గంజాం జిల్లా జరంగ్ ప్రాంతంలో గంజాయి సాగు చేస్తూ విక్రయిస్తున్నాడు. 15 రోజుల కిందట 15 కేజీల గంజాయిని పలాసకు తీసుకొచ్చి విక్రయించాడు. గంజాయి కోసం తమిళనాడుకు చెందిన రాజాగోపాల్, అతాపాల్ రాజ్, రాధామాతి వనం ఫోన్‌లో నాగరాజును సంప్రదించారు. ఈనెల 6వ తేదీన కాశీబుగ్గ సాయిరాం ఆలయం వద్దకు వస్తే గంజాయి ఇస్తానని చెప్పడంతో, వారు మంగళవారం వచ్చారు. రహస్య సమాచారాన్ని అందుకున్న పోలీసులు కాశీబుగ్గ సిఐ ఎస్.హెచ్.బి ఆనంద్ ఆధ్వర్యాన ప్రత్యేక బృందంగా ఏర్పడి ఆలయం వద్దకు చేరుకున్నారు. గంజాయి చేతులు మారుతున్న సమయంలో దాడి చేసి పది కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

యువతరంతో ఉజ్వల భవిష్యత్తు

యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న నిక్

• ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే ప్రపంచాన్ని మార్చొచ్చు
• ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిక్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

యువతరం ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే ప్రపంచాన్ని మార్చే శక్తిని అందిపుచ్చుకుంటారని ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిక్ అన్నారు. మంగళవారం విశాఖలోని ఎయు ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఆశీష సంస్థల్లో హాజరైన యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ముందుగా 'హలో వైజాగ్' అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. జీవితంలో ఉన్నతమైన కలలు కనాలని, వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడాలని అన్నారు. తాను ఆరేళ్ల వయసులో బొమ్మలు కొనుక్కోవడానికి సొంతంగా పని చేసి డబ్బులు సంపాదించిన సందర్భాన్ని వివరించారు. ప్రతి వ్యక్తి ముందుగా తనకు లభించిన ఈ జీవితానికి కృతజ్ఞత చెప్పాలన్నారు. దాని విలువను, ప్రాధాన్యతను, సార్థకతను తెలుసుకోవాలని సూచించారు. కృతజ్ఞత, నమ్మకం, ఐక్యత బలాన్ని తన ప్రసంగంలో నిక్ వివరించారు. మనకు ఉండే నమ్మకాలు, కుటుంబం, స్నేహితులు, ఆర్థిక బలం, మానసిక స్థైర్యం, కష్ట తమాషా వ్యక్తిత్వం ఆరోగ్యానికి ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. మానవత్వపు ఆలోచనలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎంత సంపద పెంచామనే దానికంటే ఎంత ప్రేమను పంచుతున్నామనేదే ప్రధానమన్నారు. ఎపిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టడం, అమ్మఒడి పథకం అమలు వంటి వాటిని నిక్ ప్రశంసించారు. తాను ఎనిమిదోసారి భారత్‌కు వచ్చానని, ఇప్పటి వరకూ 81 దేశాలను సందర్శించానని, ఒక్క భారత దేశంలోనే తన జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చారని తెలిపారు. అందుకు భారత్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఎయు విసి ఆచార్య పివిజిడి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఎం.జేమ్స్ స్టీఫెన్, పెద్దసంఖ్యలో ఎయు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యువత పాల్గొన్నారు. ముందుగా వేదికపై ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, ఎయు రంగస్థల విభాగం విద్యార్థుల మైమ్ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దీక్షల్లో కూర్చున్న హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు కార్మికులు

'ఉక్కు' ప్రయివేటీకరణ ఆగే వరకూ పోరాటం

• హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ఆగే వరకూ పోరాటం కొనసాగుతుందని హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారానికి 1041వ రోజుకు చేరాయి. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.కిషోర్, జె.ఈశ్వరరావు, ఎస్.లోకేష్, టి.అచ్యుతరావు, పి.పైడిరాజు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ అభివృద్ధికి స్టీల్‌ప్లాంటే కారణమన్నారు. వేలాది మందికి ఈ కర్మాగారం వల్లే ఉపాధి అవకాశాలు దక్కాయని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన మోడీ సర్కారు ప్రయివేటుపరం చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ఒక్కతాటిపై నిలిచి కేంద్రంతో పోరాటం చేసి ప్లాంట్‌ను కాపాడాలని కోరారు. బిజెపికి మద్దతు తెలిపి, ప్రయివేటీకరణకు సహకరించే వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1. శ్రీమతి కూకట్ల కళ్యాణి (ఋణగ్రహీత 1), ఫ్లాట్ నెం.505, 5వ అంతస్థు, స్కై లార్క్ టవర్స్, శ్యామలా నగర్, గుంటూరు-522006.
2. శ్రీ గొడుగుల మదన్ కుమార్ (ఋణగ్రహీత 2), ఫ్లాట్ నెం.505, 5వ అంతస్థు, స్కై లార్క్ టవర్స్, శ్యామలా నగర్, గుంటూరు-522006.

మీలో నెం.1 & 2 ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా గుంటూరు బ్రాంచి నుండి గృహఋణ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతా లో తేది.01.02.2024 నాటికి రూ.28,90,237/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంబై వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, కట్టేవరం గ్రామ పంచాయితీ, డి.నెం.321/4, డోర్ నెం.7-6లో ఉన్న 192.5 చ॥గ॥ లేదా 161.7 చ॥మీ॥ల భూమి మరియు అందుగల ఆర్‌సిసి నివాసం భవనము యావత్తు ఆస్తినకు హద్దులు: తూర్పు: తోట నాగభూషణం మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: గల్లీ బజార్, పడమర: బజార్, ఉత్తరం: గ్రామ కంఠం.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం ది.29.01.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తేది.01.02.2024 నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 06.02.2024
ప్రదేశం : గుంటూరు
సం/-అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

పేట్రేగిన ఎర్రచందనం స్మగ్లర్లు

• కానిస్టేబుల్‌ను వాహనంతో ఢీకొట్టి చంపిన దుండగులు
• రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
• ఇద్దరు అరెస్టు

గణేష్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - పీలేరు(అన్నమయ్య జిల్లా), అమరావతి బ్యూరో

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లు పెట్రేగిపోయారు. ఎపిఎస్‌పి 14వ బెటాలియన్ కానిస్టేబుల్ బి.గణేష్(40)ను వాహనంతో ఢీకొట్టి చంపారు. మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కంభంవారిపల్లె మండలం చీనెపల్లె వద్ద ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి సమాచారం అందింది. సుండుపల్లె సరిహద్దు గొల్లపల్లె వద్ద పోలీసులు వాహన తనిఖీ చేపట్టారు. ఎర్రచందనం తరలిస్తున్న వాహనాన్ని సిబ్బంది, కానిస్టేబుల్ గణేష్ ఆపేందుకు ప్రయత్నించారు. తప్పించుకునే క్రమంలో స్మగ్లర్లు గణేష్‌ను ఢీకొట్టి వేగంగా ముందుకు వెళ్లి పల్లపు ప్రాంతంలో ఆగిపోయారు. కారులో నుంచి దూకి డ్రైవర్ సహ ముగ్గురు పారిపోగా, ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది పట్టుకున్నారు. వీరిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. ఏడు దుంగలు, కారును స్వాధీనం చేసుకున్నారు. గాయపడిన గణేష్‌ను పీలేరు ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య అనూష, ఇద్దరు కుమారులు దేహాన్ష్, రాజ్ కిషోర్ ఉన్నారు. గణేష్ స్వగ్రామం శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణం గుంటకింద పల్లె. బుధవారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

రూ.30 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం

గణేష్ మృతి పట్ల ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటామని, మృతుడి భార్యకు ఉద్యోగం ఇస్తామని టాస్క్‌ఫోర్స్ డిఐజి శ్రీనివాస్ తెలిపారు.

జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదు : చంద్రబాబు

స్మగ్లర్లకు టికెట్లు ఇచ్చే జగన్ ప్రభుత్వంలో పోలీసులకూ భద్రత లేదని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎర్రచందనం దొంగల చేతిలో కానిస్టేబుల్ చనిపోవడం బాధాకరమని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్మగ్లర్లకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చే సంస్కృతి ఉన్న పార్టీ అధికారంలో ఉందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో స్మగ్లింగ్‌ను అరికట్టడం కోసం పటిష్టంగా పనిచేసిన టాస్క్‌ఫోర్స్‌ను ఈ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. గణేష్ మృతికి అధికారులు, ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, స్మగ్లర్లపై ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెడ్ శాండిల్ మాఫియాగా వైసిపి అవతారం ఎత్తిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మరో ప్రకటనలో విమర్శించారు.

ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను సత్కరిస్తున్న వర్శిటీ విసి, తదితరులు

కొలకలూరి రచనలు సమాజానికి దిశానిర్దేశం

• ఇనాక్ రచనలపై జాతీయ సదస్సులో వక్తలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు జిల్లా)

పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచనలన్నీ కన్నీరు, శ్వేదం, రక్తంతో కలగలిపి వచ్చాయని ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి అన్నారు. ఆచార్య కొలకలూరి ఇనాక్ సమగ్ర రచనలపై ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల, తెలుగు విభాగాలు సంయుక్తంగా మంగళవారం జాతీయ సదస్సు నిర్వహించాయి. సదస్సులో మధుజ్యోతి మాట్లాడుతూ.. ఇనాక్ రచనలన్నీ ప్రభుత్వాలకు మార్గదర్శనం చేసేలా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాల నుంచి పన్నుల రూపంలో కోతలు పెడుతూ వ్యాపారులకు పన్ను రాయితీలు ఇవ్వడాన్ని ఆయన రచనల్లో ఎప్పుడో తప్పు పట్టారని చెప్పారు. ఆయన సాహిత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సిన బాధ్యత నేటి పరిశోధకులకు, అనువాదకులకు ఉందని అన్నారు. వర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజశేఖర్ మాట్లాడుతూ... ఎంతమంది దళిత కవులు ఉన్నా గుర్రం జాషువా తర్వాత ఆ స్థానం కొలకలూరి ఇనాక్‌కు దక్కుతుందన్నారు. సమాజ రూపాంతరానికి కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను విసి ఘనంగా సన్మానించారు. అనంతరం కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ.. తన రచనలన్నీ బడుగు, బలహీన వర్గాలు, దళితులు, గిరిజనులు, మైనార్టీల జీవిత చిత్రాలను ఇతివృత్తాలుగా తీసుకొని సాగించినట్లు తెలిపారు. ప్రతి రచనలో కూడా పాత్రలు హుందాగా వారి హక్కుల కోసం ఓపికగా పోరాడాలే తప్ప ఆవేశంలో కోపంతో ఏమి సాధించలేమని తెలియజేస్తాయని పేర్కొన్నారు. విశ్వ మానవ సమానత్వం మానవ సంబంధాలు మంచిగా ఉండాలని తలంపుతో తాను రచనలు చేశానని, ఇకను చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. స్వరూపారాణి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ తదితరులు ప్రసంగించారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య జి. చెన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్నారు.

పాముకాటుతో వలస మహిళా కూలీ మృతి

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

మిర్చి పొలంలో పని చేస్తుండగా పాము కాటుకు గురై మహిళా వలస కూలీ మృతి చెందిన ఘటన పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మొరసపెంటలో మంగళవారం చోటుచేసుకుంది. తోటి కూలీల కథనం ప్రకారం.. నల్గొండ జిల్లా చెన్నంపేట మండలం కంబాలపల్లి గ్రామ దళిత కుటుంబాలకు చెందిన 25 మంది పనుల నిమిత్తం వెల్దుర్తి మండలం మొరసపెంట గ్రామానికి 20 రోజుల క్రితం వచ్చారు. వీరిలో కందుల మరియమ్మ (45), ఆమె కుమార్తె, అల్లుడు ఉన్నారు. ఈ క్రమంలో ఓ రైతుకు చెందిన పొలంలో మిరపకాయలు కోస్తుండగా మరియమ్మను పాము కరిచింది. వెంటనే ఆమెను సమీప గ్రామమైన కళ్లకుంటకు ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లారు. అనంతరం 108 ద్వారా మాచర్ల ప్రభుత్వాస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

అప్పుల బాధతో మహిళ బలవన్మరణం

ప్రజాశక్తి-వేటపాలెం (బాపట్ల జిల్లా)

అప్పుల బాధతో మహిళ ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన బాపట్ల జిల్లా వేటపాలెం పరిధిలోని నాయనపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. చీరాల మండలం, ఈపురుపాలెంకి చెందిన గుత్తి భ్రమరాంబ (35)కు పదేళ్ల క్రితం వేటపాలెం మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన శ్రీమన్నారాయణతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలున్నారు. ఐదేళ్ల క్రితం ఈపురుపాలెంలో రోల్డ్‌గోల్డ్ షాప్ నిర్వహించేవారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో సుమారు రూ. ఐదు లక్షలు అప్పులయ్యాయి. దీంతో షాపును మూసివేశారు. అప్పుల వారి వేధింపులతో తరచూ దంపతులు గొడవపడేవారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఇద్దరు పిల్లలను స్కూలుకు పంపించిన తర్వాత ఇంటిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని భ్రమరాంబ ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

నెం.580 నుండి 581/2023-24, తేది : 01.02.2024
పల్నాడు జిల్లా పరిధిలోని జిజిఎంపి క్రింద మంజూరైన 2 పనులకు అంచనా విలువ : రూ.30.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. టెండర్లు ది.08.02.2024 నుండి ఇ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్ : 08647-296574
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుధ్య విభాగము, నరసరావుపేట.
DIPRNo.12813/CL/ADVT/1/1/2021-22

నీ శవం నుంచైనా డబ్బు వసూలు చేస్తాం

• ఫైనాన్స్ సంస్థ బెదిరింపుతో టైలర్ ఆత్మహత్యాయత్నం

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటరామయ్య

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)

ఓ ప్రయివేట్ ఫైనాన్స్ సంస్థ వేధింపులు తట్టుకోలేక టైలర్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనా పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణ పరిధిలోని గణపవరంలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసుల వివరాల ప్రకారం.. గణపవరానికి చెందిన వింజమూరి వెంకటరామయ్య టైలర్, ఆయన భార్య వెంకటసుబ్బమ్మ అంగన్‌వాడీ సెంటర్‌లో ఆయాగా పని చేస్తున్నారు. 2022 జనవరిలో ఫైనాన్స్ సంస్థ ద్వారా ఓ ఫ్రిజ్‌ను కొనుగోలు చేశారు. కిస్తీలను సకాలంలో చెల్లించడంతో ఆ సంస్థ వారు మళ్లీ ఫోన్ చేసి మరో రూ. రెండు లక్షల రుణం ఇస్తామని చెప్పారు. ఇందుకు వారు అంగీకరించడంతో 2022 అక్టోబర్ 27న వెంకటరామయ్య ఖాతాలో రూ.1,31,849 లక్షలు జమ చేశారు. అప్పటి నుంచి 14 నెలల పాటు నెలకు రూ.6030 చొప్పున మొత్తం రూ.84,546 చెల్లించారు. అయితే వెంకటరామయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో మూడు నెలలుగా కిస్తీలు చెల్లించలేదు. దీంతో ఈ నెల ఒకటిన ఫైనాన్స్ సంస్థ సిబ్బంది వచ్చి ఇంకా రూ.93,098 బకాయి ఉందని, కిస్తీలు చెల్లించాలని ఒత్తిడి చేశారు. అయితే తాను రూ.84,546 చెల్లించానని, రూ.47,303 మాత్రమే చెల్లించాల్సి ఉందని, ఆరోగ్యం కుదుటపడగానే చెల్లిస్తానని బాధితుడు చెప్పినా వారు పట్టించుకోలేదు. 'నీవు చచ్చినా నీ శవం నుంచి డబ్బులు వసూలు చేస్తామ'ంటూ బెదిరించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన వెంకటరామయ్య అదేరోజు సాయంత్రం శీతలపానీయంలో ఎలుకల మందు కలుపుకొని తాగారు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో వాంతులు చేసుకోవడంతో కుటుంబ సభ్యులు ప్రశ్నించగా అసలు విషయం చెప్పారు. దీంతో ఆయనను చిలకలూరిపేటలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. బాధితుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.15 లక్షల కోట్లకు టిసిఎస్ మార్కెట్ కాపిటలైజేషన్

ముంబయి : దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) తొలిసారి రూ.15 లక్షల మార్కెట్ కాపిటలైజేషన్‌కు చేరింది. యూరోప్ అసిస్టెన్స్ సంస్థతో ఒప్పందం కుదిరినట్లు వెల్లడించడంతో మంగళవారం టిసిఎస్ షేర్ 3.93 శాతం పెరిగి రూ.4,129 ఆల్‌టైం గరిష్ట స్థాయిని తాకింది. గ్లోబల్ అసిస్టెన్స్ అండ్ ట్రావెల్ ఇన్సూరెన్స్ సంస్థ యూరోప్ అసిస్టెన్స్‌తో ఒప్పందంలో భాగంగా ఆ సంస్థకు 'ఎండ్ టు ఎండ్ ఐటి అప్లికేషన్ సర్వీసెస్' అందించేందుకు యూరప్ అంతటా తాము డెలివరీ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు టిసిఎస్ తెలిపింది.

గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ

గిరిజన సహకార సంస్థ ఎండి సురేష్‌కుమార్

ప్రజాశక్తి - కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా)

గిరిజనుల్లో జీవన నైపుణ్యాల పెంపునకు, స్వయం సహాయక సంఘాల అభ్యున్నతికి గిరిజన సహకార సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని దేవుకోనలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన్ దన్ కేంద్రాలను మంగళవారం సందర్శించారు. అనంతరం ఆయన ఇందిరాక్రాంతిపథకంతో కలిసి జిసిసి సమన్వయం చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా 415కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గిరిజన ప్రాంతాల్లో జిసిసి పలు కార్యక్రమాల్లో గిరిజనులకు జీవనాధారంలో చేయూతనిస్తున్న సంగతి తెలిసిందేనన్నారు. వన్ దన్ కేంద్రాల్లోనూ జిసిసి ఇందిరా క్రాంతి పథకంతో పనిచేస్తూ వారి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నట్లు తెలిపారు. గిరిజనుల జీవన నైపుణ్యాలు పెంపునకు జిసిసి ఇతోధికంగా తోడ్పడుతుందన్నారు. ముఖ్యంగా వారు పండించే అటవీ వ్యవసాయ ఉత్పత్తులు వేల్యూ యాడెడ్ చేసి వారికి కావాల్సిన వసతులు కల్పించేందుకు ప్రాజెక్ట్ ఆఫీసర్ల ద్వారా ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ మహేంద్ర కుమార్, వెలుగు ఎపిడి సత్యంనాయుడు, మార్కెటింగ్ మేనేజరు శేఖర్, రమనమూర్తి, ప్రవీణ, జిసిసి సిబ్బంది, ఉద్యోగులు, గిరిజనులు ఉన్నారు.

డిమాండ్ నోటీసు
ఈడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ మరియు నమోదిత కార్యాలయం: ఈడెల్‌వీజ్ హౌజ్, ఓఎఫ్ఎఫ్ సిఎస్‌టి రోడ్డు, కలిన, ముంబాయి 400098.

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 (1)తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(2) క్రింద.

ఆ, అసైనర్ ఈడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ దీని సొంత/ దీని సామర్థ్యంతో దిగువ పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీగా వ్యవహరిస్తుంది (ఇకపై "ఇఎఆర్‌సి"గా సూచించబడుతుంది) అగ్రిమెంట్స్ అసైన్మెంట్ ప్రకారం సర్ఫేసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఇఎఆర్‌సి అసైనర్ యొక్క షూస్‌లోకి ప్రవేశించింది మరియు అసైనర్ యొక్క అన్నీ హక్కులు, శీర్షిక మరియు వడ్డీలు తో ఆర్థిక ఆస్తులతో పాటు అంతర్లీన సెక్యూరిటీ ఇంట్రస్ట్‌లు, హామీలు, రుణగ్రహీత ద్వారా లభించే ఆర్థిక సహాయానికి సంబంధించి తాకట్టు ఇఎఆర్‌సిలో ఉన్నాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటర్ గా ఇఎఆర్‌సి దీని అన్నీ హక్కులను ఉపయోగించుకుంటుంది.

దిగువసంతకందారు అయినా ఈడల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ("ఇఎఆర్‌సి") యొక్క అధీకృత అధికారి అయిన దిగువసంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ దిగువ ఇచ్చిన వారికి సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించుటకు దిగువ రుణగ్రహీత(లు) పిలుస్తూ చట్టం యొక్క సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. పై దానిని అనుసరించి, మరొకసారి నోటీసు ఇవ్వడమేమనగా, ఇఎఆర్‌సి చెల్లించుటకు రుణగ్రహీతలకు, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోపల చెల్లించాలని తెలుపడమైనది, ఇక్కడ మొత్తాలు దిగువ పేర్కొనబడ్డాయి, సదరు డిమాండ్ నోటీసులో వివరణాత్మక తదుపరి వడ్డీతో కలిపి, చెల్లింపులు/లేదా తెలిసిన మేరకు తేది(ల) నుండి దిగువ పేర్కొన్న తేది వరకు, ఇతర పత్రాలు/వ్రాసిన వాటితో ఇతర ఒప్పందాలు చదువుతూ రుణం క్రింద చెల్లించబడతాయి, ఏవైనా, సదరు రుణగ్రహీత(లు) ద్వారా అమలుచేయబడతాయి. రుణం యొక్క చెల్లింపు వలన సెక్యూరిటీగా, సదరు రుణగ్రహీత(లు) ద్వారా ఇఎఆర్‌సికి తనాఖాపెట్టిన దిగువ ఆస్థి, రుణం యొక్క బకాయి తిరిగిచెల్లింపునకు సెక్యూరిటీగా.

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) పేరు/లోను ఖాతా నంబర్	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	ట్రస్ట్ వివరాలు మరియు అసైనర్
3.	1. మెసెర్స్.దివ్యశ్రీ టింబర్ డిపో ("రుణగ్రహీత") 2. శ్రీ.జ్యోతి కోట ("సహ-రుణగ్రహీత") 3. శ్రీ.వెంకట సత్యనారాయణ కోట ("సహ-రుణగ్రహీత") ఎల్ఎఎన్ : 6826448	19.01.2024 and Rs. 28,02,910.14	ఇఎఆర్‌సి ట్రస్ట్ ఎస్‌సి 482 మరియు హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఆస్తి వివరణ: గుంటూరు జిల్లా, నల్లపాడు ఉపజిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామంలో ప్రస్తుత జిఎంఎస్ నం.279, ఎం.ఎ. మరియు యు.డి. శాఖ (ఇఎల్ఇ.2) బ్లాక్ నం.10, గుంటూరు కొత్త మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో అంకిరెడ్డిపాలెం గ్రామం, విజిటిఎమ్ యుడిఎ ఎల్.పి.నం.2/2008/ జిఎన్‌టి ప్రకారం డో.నం.747 మరియు 748, లేఅవుట్ ప్లాన్ ప్లాట్ నం.1 కొలిచే పరిధి 350 చ.గ.లు. ప్లాట్ నం.లు. 1ఎ, 2ఎ, 3ఎ, 4ఎ, 5ఎ సైట్ మరియు తరువాత అదే ప్లాట్ నం.1గా పరిగణించబడింది మరియు ప్లాట్ నం.1 లో ఉత్తరం-తూర్పు సైట్ విస్తీర్ణం 2127 చ.గ.లు., మరియు సైట్ మొత్తం విస్తీర్ణం 2417 చ.గ.లు. **హద్దులు : తూర్పు** : జి.శ్రీనివాసరావు స్థలం కొంత మేరకు మరియు వాగు పోరంబోకు కొంత మేరకు 197'-5", **దక్షిణం** : ఇతరుల స్థలం 131'-9", మరలా **తూర్పు** : మన్నవ నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలం 17'-6", మరలా **దక్షిణం** : ఆకుల కోటేశ్వరరావు మరియు ఇతరుల ప్లాట్ నం.116 సైట్ 60'-6", **పడమర** : 40 అ.లు. వెడల్పు రోడ్డు 47'-9", **ఉత్తరం** : తాడికొండ ఉమా శంకర్ ప్లాట్ నం.2 సైట్ 60', మరలా **పడమర** : ప్లాట్ నం.2 సైట్ కొంత మేరకు 34' (మరియు అక్కడ నుండి ప్లాట్ నం.3 సైట్ కొంత మేరకు 34 అ.లు., ప్లాట్ నం.4 సైట్ కొంత మేరకు- 34 అ.లు., ప్లాట్ నం.5 సైట్ కొంత మేరకు-34 అ.లు., మరియు ప్లాట్ నం.6 కొంత మేరకు-9'-2' మరియు మొత్తం-145') మరలా **ఉత్తరం** : పై ఆస్తిలో ఇతరుల స్థలం 65'-8" 65'-8" : మొత్తం సైట్ పరిధి 2477 చ.గ.లు., మరియు పల్లవి సుధా హైట్స్ పేరు తో ఆ అపార్ట్‌మెంట్‌లో అవిభక్త మరియు పేర్కొనబడని వాటా సైట్ మరియు గ్రౌండ్ ఫ్లోర్ లో డబుల్ బెడ్‌రూము ఫ్లాట్ నం.204 తో ఫ్లింత్ ఏరియా 1000 చ.అ.లు. (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ ఏరియా తో సహా) **హద్దులు : తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర** : ఓపెన్ టు స్పేస్, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై మరియు మెట్ల రూముతో ఈ సరిహద్దుల ఫ్లాట్ తో పాటు అన్నీ ఇతర సౌకర్యాలు.

పైన చెప్పిన ఇఎఆర్‌సికి చెల్లించాల్సింది సదరు రుణగ్రహీతలు విఫలమైనయెడల, ఇఎఆర్‌సి చట్టం యొక్క సెక్షన్ 13 (4) మరియు వర్తించే నియమాలు క్రింద పై సెక్యూర్డ్ అస్సెట్స్ ఎదురుగా ముందుకు సాగును మొత్తం సదరు రుణగ్రహీత(లు) వ్యయాలు మరియు పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. రుణగ్రహీతలు సదరు ఆస్తులను విక్రయించుట, లీజు లేదా వేరే ఏ రకంగాను ఇఎఆర్‌సిని ముందస్తుగా సంప్రదించకుండా చేయుట చట్టం క్రింద నిషేదంచడమైనది. ఎవరైనా వ్యక్తి ఉల్లంఘించిన లేదా ప్రేరేపించిన చట్టం లేదా పొందుపరిచిన నియమాల యొక్క నిబంధనలు ఉల్లంఘించిన, చట్టం క్రింద జైలు శిక్ష మరియు/లేదా జరిమానా విధించబడును.

తేది: 07.02.2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/- అధీకృత అధికారి
ఈడెల్‌వీస్ అస్సెట్ రికన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్., తరపున
Edelweiss Asset Reconstruction

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ◆ DEPOSITS Translating Dreams into Reality
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
(CIN : L85110KA1987PLC008699)
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు, కొరిటెపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్ : 0863-2333064, సెల్ : 7625079146, ఇ-మెయిల్ : guntur@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (నెం.54 ఆఫ్ 2002)

దిగువ వారికి
1. శ్రీమతి పోలారెడ్డి కుమారి (ఋణగ్రహీత 1), భర్త: బోసు రెడ్డి, డోర్ నెం.11-96, మున్నంగి-522304, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.
2. శ్రీ పోలారెడ్డి సుబ్బారెడ్డి(ఋణగ్రహీత 2), తండ్రి: బోసు రెడ్డి, డోర్ నెం.11-96, మున్నంగి-522304, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.
3. శ్రీమతి పోలారెడ్డి కవిత (హామీదారు), భర్త: పోలారెడ్డి సుబ్బారెడ్డి, డోర్ నెం.11-96, మున్నంగి-522304, కొల్లిపర మండలం, గుంటూరు జిల్లా.

మీలో నెం.1 & 2 ఈ దిగువ ఉదహరించిన ఆస్తులను తనఖా ఉంచి మా గుంటూరు బ్రాంచి నుండి గృహఋణ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణఖాతా లో తేది.01.02.2024 నాటికి రూ.15,27,290/- (అక్షరాల పదిహేను లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల తొంబై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో మరియు సదరు బకాయి మొత్తంపై అంగీకరించిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలకు మీరు కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు బకాయి ఉన్నారు.

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, కొల్లిపర సబ్ డిస్ట్రిక్ట్, కొల్లిపర మండలం, మున్నంగి గ్రామం, డోర్ నెం.11-99 ఉత్తరం భాగం, బ్లాక్ నెం.11, సర్వే నెం.403/8లో ఉన్న 363 చ॥గ॥ లేదా 304.92 చ॥మీ॥ల భూమి అందు గల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ నివాస భవనము యావత్తు ఆస్తినకు హద్దులు: తూర్పు: బొంతు వెంకట రెడ్డి సరిహద్దు గోడ, దక్షిణం: ఉమ్మడి గల్లీ ం బొంతు కాంతమ్మ స్థలం, పడమర: బొంతు సంజీవరెడ్డి స్థలం, ఉత్తరం: అరగ కోటిరెడ్డి మరియు ఇతరుల స్థలం.

పైన పేర్కొనబడిన SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును బ్యాంకు మీకు జారీచేసినది. దిగువ సంతకందారుడు సదరు నోటీసులను ఋణగ్రహీత/లు చివరిగా తెలిపిన చిరునామాల ఆవరణల యందు అతికించడమైనది. అందువల్ల ఈ పత్రికా ప్రకటన ఇవ్వబడినది. మా జారీ షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున మీ ఖాతా క్రమము తప్పి NHB మార్గదర్శకాల ప్రకారం ది.29.01.2024 నాటి నుండి ఎన్.పి.ఏగా వర్గీకరించబడినది. ఈ నోటీసు ప్రకటన తేది నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తేది.01.02.2024 నుండి వడ్డీ+ ఇతర ఖర్చులు మరియు ఛార్జీలతో కలిపి పైన తెలిపిన సదరు మొత్తమును 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీ పైన SARFAESI చట్టంలోని నిబంధనలు అమలు చేసేందుకు చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటర్ అగు దిగువ సంతకందారు సంసిద్ధులైతారు. ఇంకా తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలు/హామీదారులు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

తేది : 06.02.2024
ప్రదేశం : గుంటూరు
సం/-అధీకృత అధికారి,
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.
శాఖ : నాలుగవ అంతస్తు, ఎమ్ఎస్ఆర్ బ్లాక్, కృషి సప్పిర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్డు, మాదాపూర్, హైదరాబాద్-500 081.
టెలి: 040-64807999, సిఐఎన్: L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

స్వాధీనతా నోటీసు

ఏదైతే సెక్యూరిటైజేషన్ ఆండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సదరు యాక్ట్") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తో సమ్మిళితమైంది తేది 17 మార్చి 2023 గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి-ముంబై వైడ్ ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన విలీనం పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా సమ్మిళితమైంది) (హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను చెల్లింపు మరియు/లేదా రాబట్టుకునే తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేదీ నుండి 60రోజుల్లోగా సదరు నోటీసులలో తెలిపిన విధంగా వర్తింపబడే రేటు వంతున ఆపై వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుచున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ చట్టపరమైన వారసులు మరియు చట్టపరమైన ప్రతినిధుల పేరు	అసాధారణ బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ అసెట్(ల) వివరణ
1	శ్రీ.చంద్రశేఖర రెడ్డి టి. (రుణగ్రహీత)	రూ.48,67,640/- (నలభై ఎనిమిది లక్షల అరవై ఏడు వేల ఆరు వందల నలభై రూపాయలు మాత్రమే) 31-అగస్టు-2023 నాటికి బకాయి.	25-SEP-2023	03-ఫిబ్రవరి-2024 (లాంఛనప్రాయ స్వాధీనత)	రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసరి మండలం, పీర్జాదిగూడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొత్తం సర్వే నం.11, 11/ఇ, 12 మరియు 13 లో ప్లాట్ నం.32 పై ఇంటి కొలత 200 చ.గ.లు. లేదా 167.2 చ.మీ.లు. మరియు **హద్దులు : ఉత్తరం** : ప్లాట్ నం.33, **దక్షిణం** : ప్లాట్ నం.31, **తూర్పు** : ప్లాట్ నం.27, **పడమర** : 30' వెడల్పు రోడ్డు.

చెల్లింపు తేది మరియు/ లేదా రాబట్టుకునే తేది వరకు వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి.
అయితే, బకాయి మొత్తాలు తిరిగి చెల్లించుటలో ఇందులో పైన రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తిని పైన తెలిపిన తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకించి రుణగ్రహీత/చట్టబద్ధ వారసుడు/లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.
పై సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించరాదనియూ, సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో జరిపే ఏవేని లావాదేవీలు హెచ్‌డిఎఫ్‌సి యొక్క తనఖాకు లోబడివుంటాయని ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.
రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు పొందుపరచబడినాయి.

తేది : 06-ఫిబ్రవరి-2024
ప్రదేశం : హైదరాబాద్
నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (వెస్ట్), ముంబై-400013.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్., తరుపున అధీకృత అధికారి

ఎస్టీ జాబితాలోకి బోండో, ఖోండ్, పరంగి

- రాజ్యాంగ సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం
- రాజ్యసభలో మూడు, లోక్‌సభలో నాలుగు బిల్లులకు ఓకే

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బోండో పోర్జా, ఖోండ్ పోర్జా, పరంగి పెర్జా తెగలను షెడ్యూల్డు తెగలు (ఎస్టీ) జాబితాలో చేర్చేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లును రాజ్యసభ మంగళవారం ఆమోదించింది. ఈ బిల్లుతో పాటు మొత్తం ఏడు బిల్లులు పార్లమెంట్ ఉభయ సభల్లో ఆమోదం పొందాయి. వీటిలో మూడు రాజ్యసభలోనూ, నాలుగు లోక్‌సభలోనూ ఆమోదం పొందాయి. ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో ఎస్సీ, ఎస్టీల జాబితాను సవరించడానికి ఉద్దేశించిన రెండు బిల్లులను రాజ్యసభ ఆమోదించింది. రాజ్యసభ రాజ్యాంగ (షెడ్యూల్డ్ తెగలు) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2024, రాజ్యాంగ (షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ తెగలు) ఆర్డర్ (సవరణ) బిల్లు, 2024ని మూజువాణి ఓటుతో సభ ఆమోదించింది. మొదటి బిల్లులో ఆంధ్రప్రదేశ్‌లోని షెడ్యూల్డ్ తెగల జాబితాను సవరించాలని కోరగా, బోండో పోర్జా, ఖోండ్ పోర్జో, పరంగి పెర్జా తెగలను షెడ్యూలు తెగల జాబితాలో చేర్చారు. రెండో బిల్లు ఒడిశాలోని షెడ్యూల్డ్ తరగతులు, షెడ్యూల్డ్ తెగల జాబితాను సవరించాలని పేర్కొన్నది. అలాగే నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) సవరణ బిల్లు 2024ను కూడా రాజ్యసభ ఆమోదించింది.

జమ్మూకాశ్మీర్‌కు సంబంధించి మూడు బిల్లులు

జమ్మూకాశ్మీర్‌కు సంబంధించి ఒకే రోజు మూడు బిల్లులను లోక్‌సభ ఆమోదించింది. వీటిలో జమ్ముకాశ్మీర్ స్థానిక సంస్థల్లో ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసి) రిజర్వేషన్ కల్పించే బిల్లు ప్రధానమైనది. దీనిపై జరిగిన చర్చకు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్

పోటీ పరీక్షల్లో అక్రమాలను నిరోధించే బిల్లుపై జరిగిన చర్చలో మాట్లాడుతున్న శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్

సమాధానమిచ్చారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు. బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు త్వరగా నిర్వహించాలని, నిర్దిష్ట గడువుతో టైమ్‌లైన్ ప్రకటించాలని నేషనల్ కాన్ఫరెన్స్ ఎంపి హస్నైన్ మసూది తదితరులు డిమాండ్ చేశారు. టిఎంసి ఎంపి సౌగతా రాయ్ కూడా జమ్మూకాశ్మీర్‌లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికల ఆవశ్యకతను, సుప్రీంకోర్టు ఉత్తర్వులను గుర్తు చేశారు. ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే కూడా జమ్ముకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలను వెనువెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు, రాష్ట్ర హోదాపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. జమ్మూ కాశ్మీర్ స్థానిక సంస్థల చట్టాల (సవరణ) బిల్లు అక్కడ ఇతర వెనుకబడిన తరగతులకు (ఒబిసి) న్యాయం చేస్తుందని బిజెపి ఎంపి జుగల్ కిషోర్ శర్మ అన్నారు. వైసిపి ఎంపి చింతా అనురాధ బిజెపి ప్రభుత్వానికి వత్తాసు పలికారు. ఇది ప్రగతిశీల చట్టమని, పంచాయతీలతో సహా స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి ఈ బిల్లు దోహదపడుతుందని తెలిపారు. దీంతో పాటు జమ్ముకాశ్మీర్ షెడ్యూల్ క్యాస్ట్ ఆర్డర్ రాజ్యాంగ సవరణ బిల్లు – 2023, జమ్ముకాశ్మీర్ షెడ్యూల్ ట్రైబల్ ఆర్డర్ రాజ్యాంగ సవరణ బిల్లు – 2023లను లోక్‌సభ ఆమోదించింది.

పోటీ పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించే పోటీ పరీక్షల్లో జరిగే అక్రమాలను అడ్డుకునేందుకు వీలుగా రూపొందించిన 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్ఫెయిర్ మీన్స్) బిల్లు–2024'కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ప్రతిభావంతులైన విద్యార్థులు, అభ్యర్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ఉద్దేశించిన బిల్లుగా దీన్ని పేర్కొన్నారు. ఈ బిల్లుకు సంబంధించి ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన కొన్ని సవరణలు తిరస్కరణకు గురయ్యాయి. అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది. ఇది అమల్లోకి వస్తే పేపరు లీకేజీకి పాల్పడినా, మాల్ ప్రాక్టీస్ చేసినా, నకిలీ వెబ్‌సైట్లను సృష్టించినా గరిష్ఠంగా 10 సంవత్సరాలు జైలు శిక్ష, రూ.కోటి వరకూ జరిమానా విధించనున్నారు. యుపిఎస్సి, ఎస్ఎస్సి, ఆర్ఆర్బి, ఐబిపిఎస్, ఎన్టిఎ వంటి పోటీ పరీక్షలతోపాటు నీట్, జెఇఇ, సియుఇటి వంటి ప్రవేశ పరీక్షలకూ ఈ బిల్లు వర్తిస్తుంది.

కాంగ్రెస్ పాలనపై శ్వేతపత్రం!

కేంద్ర ప్రభుత్వం పదేళ్ల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాల్సివుండగా..విస్మయకర రీతిలో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆర్థిక నిర్వహణపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు నిర్ణయించింది. ఇందుకోసం పార్లమెంటు బడ్జెట్ సమావేశాలను ఒక రోజు పొడిగించారు. శనివారం పదేళ్ల క్రితం కాంగ్రెస్ పాలనలో ఆర్థిక నిర్వహణ శ్వేత పత్రం విడుదల చేయనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో శ్వేత పత్రం విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకారం జనవరి 31న ప్రారంభమైన 10 రోజుల బడ్జెట్ సమావేశాలు ఈ నెల 9తో ముగియనున్నాయి. అయితే, వచ్చే శనివారం వరకు సమావేశాలను పొడిగించనున్నారు.

పిఎం కిసాన్ మొత్తాన్ని పెంచే ప్రసక్తే లేదు ..

దేశవ్యాప్తంగా అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద అందించే మొత్తాన్ని పెంచాలని సర్వత్రా వస్తున్న డిమాండ్‌పై మోడీ సర్కార్ నీళ్లు కుమ్మరించింది. అలాంటి ప్రసక్తే లేదని తేల్చిచెప్పింది. పిఎం కిసాన్ మొత్తాన్ని పెంచే ఆలోచన ఏదీ తమకు లేదని బిజెపి ప్రభుత్వం పేర్కొంది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి అర్జున్ ముండా లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పిఎం కిసాన్ మొత్తాన్ని ఏడాదికి రూ.12 వేలకు పెంచే ఉద్దేశమేదీ లేదని స్పష్టం చేశారు. మహిళా రైతులకు కూడా పెంచే ఆలోచన లేదన్నారు. 11 కోట్ల మంది రైతులకు 15 విడతలుగా మొత్తం రూ.2.81 లక్షల కోట్లు చెల్లించినట్లు చెప్పారు. పిఎం–కిసాన్ అందుకున్న రైతుల్లో ఏపి నుంచి 43 లక్షలు, తెలంగాణ నుంచి 30 లక్షల మంది ఉన్నారు. ప్రస్తుతం ఈ పథకం కింద మూడు విడతలుగా రూ.2 వేలు చొప్పున రూ.6 వేలు మాత్రమే కేంద్రం అందిస్తోంది.

జాన్ బ్రిట్టాస్‌కు లోక్‌మత్ పురస్కారాన్ని అందజేస్తున్న గడ్కరీ, విజయ్ దర్డా, వేదికపై ప్రఫుల్ పటేల్, రాందాస్ అథవాలే తదితరులు

జాన్‌బ్రిట్టాస్‌కు లోక్‌మత్ పురస్కారం

- తొలిసారి ఎన్నికైన కేటగిరిలో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎంపిక

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటుకు తొలిసారి ఎన్నికైన ఎంపీల్లో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా లోక్‌మత్ పురస్కారానికి సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ ఎంపికయ్యారు. మంగళవారం నాడిక్కడ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాజకీయ రంగానికి చెందిన ప్రముఖులతో నిర్వహించిన వేడుకలో కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, సహాయ మంత్రి రాందాస్ అథవాలే సమక్షంలో జాన్ బ్రిట్టాస్‌కు 'విశిష్ట లోక్‌మత్ పార్లమెంటరీ అవార్డు 2023'ను అందజేశారు. కాగా లోక్‌సభలో అత్యుత్తమ కృషితో లోక్‌మత్ అవార్డును ఎంపి శశిథరూర్ అందుకున్నారు. లోక్‌సభ ఎంపిలు డానిష్ అలీ, మేనకా గాంధీ, హర్‌సిమ్రత్ కౌర్, రాజ్యసభ ఎంపిలు రాం గోపాల్ యాదవ్, సస్మిత్ పాత్ర, సరోజ్ పాండే కూడా లోక్‌మత్ అవార్డులను అందుకున్నారు. జ్యూరీ ప్రెసిడెంట్, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్, లోక్‌మత్ మీడియా గ్రూప్ చైర్మన్ విజయ్ దర్డా తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాన్ బ్రిట్టాస్ చాలా ప్రతిభావంతుడైన పార్లమెంటు సభ్యులని ప్రఫుల్ ప్రశంసించారు. రాజ్యసభలో ప్రశ్నలు, ప్రైవేట్ బిల్లులు, చర్చలు, జోక్యాల్లో పాల్గొనడం మొదలైన వాటితో సహా పార్లమెంటరీ కార్యక్రమాలలో ప్రావీణ్యం వల్లనే ఈ అవార్డుకు ఆయనను ఎంపిక చేసినట్లు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, లాల్ కష్ణ అద్వానీ, మురళీ మనోహర్ జోషి, శరద్ పవార్, ములాయం సింగ్ యాదవ్, శరద్ యాదవ్, సీతారాం ఏచూరి, జయా బచ్చన్, సుప్రియా సూలే, ఎన్నికాంత్ దూబే, హేమా మాలిని, భారతీ పవార్, అసదుద్దీన్ ఒవైసి వంటి సీనియర్ నాయకులు గతంలో లోక్‌మత్ అవార్డును అందుకున్నారు.

వైసిపి, బిజెపి బంధం స్పష్టం

- మాణిక్యం ఠాగూర్

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

వైసిపి ఎంపి విజయసాయి రెడ్డి మాటలతో వైసిపి, బిజెపి మధ్య బంధం స్పష్టమైందని కాంగ్రెస్ ఏపి వ్యవహారాల ఇన్ ఛార్జ్ మాణిక్యం ఠాకూర్ విమర్శించారు. మంగళవారం నాడిక్కడ మాణిక్యం ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 33 నిముషాల ప్రసంగంలో 30 నిముషాలు కాంగ్రెస్ గురించి విజయసాయిరెడ్డి మాట్లాడారని ఎద్దేవా చేశారు. బిజెపిని కీర్తిస్తూ మాట్లడటం వారి మధ్య ఉన్న బంధాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. వైసిపి ప్రధాన శత్రువు కాంగ్రెస్సే అని తేలిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా గురించి తాము పనికిమాలిన ప్రసంగాలు చేస్తున్నామని విజయసాయిరెడ్డి మాట్లాడుతున్నారని, దీనిపై రాజ్యసభ చైర్మన్ కి ఫిర్యాదు చేశామని మాణిక్యం ఠాగూర్ తెలిపారు. 25 సీట్లు ఇస్తే ప్రత్యేక హోదా తెస్తామని జగన్ గతంలో ఎన్నికల ప్రచారంలో చేసిన ప్రసంగాన్ని మాణిక్యం ఠాగూర్ చూపించారు. మోడీ ప్రభుత్వానికి జగన్ సరెండర్ అయ్యారని, జమ్మూకాశ్మీర్ విభజన, సిఎఎలతో సహ అనేక బిల్లులు, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసిపి, టిడిపి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. వ్యవసాయ చట్టాలకు పార్లమెంట్‌లో మద్దతు ఇచ్చి, బయట భారత్ బంద్‌కు మద్దతు ఇచ్చారని పేర్కొన్నారు. జగన్ బిజెపితో ఉన్నారని, బిజెపికి నమ్మకమైన వ్యక్తి జగన్ అని విమర్శించారు. బిజెపికి జగన్ ఎటిఎం లాంటి వారని, మోడీకి జగన్ సరెండర్ కావడం వెనుక ముఖ్యపాత్ర విజయసాయిరెడ్డిదేనని తప్పుబట్టారు. అవినీతి కేసుల నుంచి బయట పడటానికి బిజెపి చెంత చేరారని, మోడీ, అమిత్ షాకి విజయసాయిరెడ్డి లొంగిపోయారని విమర్శించారు.

డిఎంకె ఎంపి వ్యాఖ్యలపై అట్టుడికిన సభ

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగన్ మంత్రిగా ఉండటానికి తగరని డిఎంకె లోక్‌సభ పక్షనేత టిఆర్ బాలు చేసిన వ్యాఖ్యలు లోక్‌సభలో మంగళవారంనాడు తీవ్ర గందరగోళానికి దారితీశాయి. దళితులను అవమానించేలా బాలు వ్యాఖ్యలు ఉన్నాయని బిజెపి సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుల కారణంగా జరిగిన నష్టాలపై ప్రశ్నోత్తరాల సమయంలో చర్చ జరుగుతుండగా ఈ గందరగోళం చెలరేగింది. డిఎంకె ఎంపిలు ఎ రాజా, ఎ గణేశన్ ఈ అంశంపై మాట్లాడుతూ, డిసెంబర్‌లో భారీ వర్షాలు, వరదలతో చెన్నై, పరిసర ప్రాంతాలు బాగా దెబ్బతిన్నాయని, నష్టాన్ని అంచనా వేయడానికి కనీసం కేంద్ర ప్రభుత్వం బృందాన్ని కూడా పంపలేకపోయిందని తప్పుబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే సహాయం కోసం ప్రాధేయపడినా..కేంద్రం సహకరించడం లేదని, ఒక వేళ సహాయం చేసివుంటే ఆ వివరాలు అందజేయాలని కేంద్ర హోంమంత్రి దీనిపై బదులివ్వాలని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో తమిళనాడుకు చెందిన బిజెపి ఎంపి, కేంద్ర సహాయ మంత్రి ఎల్ మురుగన్ జోక్యం చేసుకోగా..బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'సొంత రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోని మీరు ఇలా అడ్డుతగలడం భావ్యం కాదు. జోక్యం చేసుకోవడానికి మీరెవరు? దయచేసి కూర్చోండి. మీరు పార్లమెంటు సభ్యుడిగా, మంత్రిగా అనర్హులు' అంటూ మురుగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీంతో ప్రకృతి విపత్తుల నష్ట నివారణకు కేంద్ర సహాయంపై బదులివ్వాల్సిన కేంద్రం మురుగన్ జోక్యంతో సభను పూర్తిగా పక్కదారి పట్టించింది. మురుగన్‌ను డిఎంకె సభ్యులు క్షమాపణ చెప్పాలని, ఆయనను విమర్శించడం అంటే దళితులను అవమానించడమేనని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ అభ్యంతరం తెలిపారు. ఎస్‌సి మంత్రిని అసమర్థుడని ఎలా అంటారు? ఇది దళితులను అవమానించడమేనని పేర్కొన్నారు. చివరకు స్పీకర్ ఓం బిర్లా ఆ వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగించారు. కేంద్రం తీరును నిరసిస్తూ డిఎంకెతో పాటు కాంగ్రెస్, వామపక్ష పార్టీల ఎంపిలు సభ నుంచి వాకౌట్ చేశారు.

16న దేశవ్యాప్త నిరసనలు

- భూమి అధికార్ ఆందోళన్ పిలుపు

న్యూఢిల్లీ : ఫాసిజాన్ని పోకడలతో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను నిరసించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ ఈ నెల 16న దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టాల్సిందిగా భూమి అధికార్ ఆందోళన్ పిలుపిచ్చింది. కార్పొరేట్, మతోన్మాద కూటమి అనుసరించే విధ్వంసకర, నిరంకుశ విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామిక స్పృహ కలిగిన ప్రతి ఒక్క పౌరుడు గొంతెత్తి తన నిరసన తెలియచేయాలని కోరింది. ఈ మేరకు హన్నన్ మొల్లా, ప్రేమ్‌సింగ్ గెహ్లావాట్, సత్యవాన్, అశోక్ చౌదరి, రోమా, విజూ కృష్ణన్, పి.కృష్ణప్రసాద్, సంజీవ్ కుమార్, ఉల్కా మహాజన్, మేధా పాట్కర్, డాక్టర్ సునీలమ్‌లు ఒక ప్రకటన జారీ చేశారు. అటవీ వనరులు యథేచ్ఛగా దోపిడీకి గురవుతున్నాయని, ఆదివాసీ తెగలను నిర్వాసితులను చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ చట్టానికి ఏకపక్షంగా చేసిన సవరణలను తిరస్కరించాలని కోరారు. న్యాయం, స్వయంప్రతిపత్తి కోసం రైతులు, కార్మికులు చేసే పోరాటాలకు సంఘీభావాన్ని ప్రకటించారు. అటవీ హక్కుల చట్టాన్ని నీరు గార్చడాన్ని అడ్డుకుని, పరిరక్షించాలని. 2006 నాటి ఎఫ్ఆర్ఎ చట్టాన్ని, 2013 నాటి ఎల్ఎఆర్ఆర్ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేయాలని, జీవ వైవిధ్య, అటవీ సంరక్షణ చట్టాల్లోని సవరణలను రద్దు చేయాలని, అన్ని పంటలకు కనీస మద్దతు ధరను సి2 ప్లస్ 50శాతంగా అమలు చేయాలని, కార్మికులకు నెలవారీ రూ.26వేల వేతనాన్ని అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని వారు కోరుతున్నారు.

వ్యవసాయ పాత్రికేయులు రవివర్మ ఇకలేరు

కొచ్చి : వ్యవసాయ రంగ జర్నలిజంలో సుప్రసిద్ధలైన ఆర్‌టి రవి వర్మ తన 100వ ఏట మంగళవారం తుదిశ్వాస విడిచారు. కొచ్చిన్ రాజకుటుంబానికి చెందిన రవివర్మ త్రిసూర్‌లోని తన నివాసంలో మరణించారు. మధ్యాహ్నం 3 గంటలకు శాంతి ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. 'సిరి' అనే కలం పేరుతో సుపరిచితులైన ఆయనను అగ్ర జర్నలిజంలో మార్గదర్శకులుగా పరిగణిస్తారు. పూణే వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి పట్టభద్రుడై ఆ తర్వాత కేరళ వ్యవసాయ విభాగంలో చేరారు. మూడు దశాబ్దాల పాటు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని వ్యవసాయ పత్రికలకు సంపాదకులుగా పనిచేశారు. పదవీవిరమణ తరువాత కేరళ విశ్వ విద్యాలయంలో జర్నలిజం విభాగంలో సేవలందించారు.కర్షకశ్రీ పత్రికకు వ్యవస్థాపక సంపాదకులుగా వ్యవహరించారు.

కేంద్రం తీరుతో ప్రమాదంలో సమాఖ్య వ్యవస్థ

- పరిరక్షణ కోసం ప్రతిఘటన అవశ్యం
- కేరళ నిరసనోద్యమానికి స్టాలిన్ మద్దతు
- రేపు జంతర్‌మంతర్ వద్ద ఆందోళన

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరుతో సమాఖ్య వ్యవస్థ ప్రమాదంలో పడిందని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. సమాఖ్య వ్యవస్థను కాపాడుకునేందుకు కేంద్రాన్ని ప్రతిఘటించాల్సిన అవసరముందని ఆయన పేర్కొన్నారు. సమాఖ్య వ్యవస్థను పరిరక్షించుకోవడానికి కేరళ ప్రభుత్వం చేపట్టనున్న నిరసనోద్యమానికి తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని స్టాలిన్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు స్టాలిన్ ఒక లేఖ పంపారు.

రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించిన 'సమాఖ్య' ప్రాథమిక సూత్రాలు మోడీ సర్కార్ విధానాల వల్ల తీవ్ర ముప్పులో పడ్డాయని లేఖలో ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు కోరుతూ కేరళ ప్రభుత్వం రాసిన లేఖను ఆ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి పి రాజీవ్ ఇదివరకే స్టాలిన్‌కు అందజేసిన

ఎంకె స్టాలిన్ , పినరయి విజయన్ (ఫైల్)

సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కేరళ ప్రభుత్వ చర్యలకు తమిళనాడు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్టాలిన్ హామీ ఇచ్చారు. అలాగే, ఈ నెల 8న దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కేరళ ముఖ్యమంత్రి, ఆయన సహచర మంత్రివర్గం చేపట్టే నిరసన కార్యక్రమంలో డిఎంకె కూడా పాల్గొంటుందని స్టాలిన్ తెలిపారు. డిఎంకె ఎంపిలు నల్లచొక్కాలు ధరించి పార్లమెంట్ ఆవరణలో ఆందోళన కూడా చేస్తారని తెలిపారు.

'పినరయి విజయన్‌తో సహా రాజ్యాంగానికి కట్టుబడి మాట్లాడే ఇతర నాయకులతో గొంతు కలుపుతాం సహకార సమాఖ్య వ్యవస్థను స్థాపించి రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి సాధించే వరకు మా గొంతుక విశ్రమించదు. స్వయం ప్రతిపత్తి కోసం రగిలే ఉద్యమాగ్నిని ఆర్పడం ఫాసిస్ట్ బిజెపి తరం కాదు' అని స్టాలిన్ ఉద్ఘాటించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 293 ప్రకారం దాని అధికారాలను దుర్వినియోగం చేయడంతో రాష్ట్రాలకు రుణాలు తీసుకునే అవకాశాన్ని కేంద్రం పరిమితం చేస్తోందని విమర్శించారు.

దీంతో పాటు అభివృద్ధి కార్యాక్రమాలకు కూడా కేంద్రం మోకాలడ్డుతోందని పేర్కొన్నారు. చెన్నై మెట్రో రైలు ఫేజ్–2 ప్రాజెక్టును సెంట్రల్ సెక్టార్ ప్రాజెక్టగా ఆమోదించడంలో ఉద్దేశపూర్వక జాప్యాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా ఉదహరించారు. జిఎస్టి అమలుతో రాష్ట్రాల ఆర్థిక స్వయం ప్రతిపత్తి ఇప్పటికే తీవ్రంగా కుదించివేశారని, జిఎస్టికి ముందు ఉన్న పాలనతో పోల్చితే తమిళనాడు ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20,000 కోట్ల ఆదాయ లోటును ఎదుర్కొంటోంది. పరిహార విధానాన్ని పొడిగించడానికి కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధోరణిని భావసారూప్య ప్రగతిశీల రాష్ట్రాలు ప్రతిఘటించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. సమాఖ్య వ్యవస్థను పరిరక్షించడంలో కేరళ ప్రభుత్వ నిబద్ధతకు తాము సంపూర్ణ మద్దతిస్తున్నామని తెలిపారు.

అజిత్ పవార్ గ్రూపుదే అసలైన ఎన్‌సిపి

- ఇసి వెల్లడి

న్యూఢిల్లీ : మహారాష్ట్రలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ (ఎన్‌సిపి) గుర్తింపు అజిత్ పవార్ నేతృత్వంలోని చీలిక గ్రూపునకే చెందుతుందని ఎన్నికల సంఘం (ఇసి) మంగళవారం ప్రకటించింది. అలాగే ఎన్‌సిపి ఎన్నికల గుర్తు 'గోడ గడియారం' కూడా ఆ గ్రూపునకే కేటాయిస్తున్నట్లు వెల్లడించింది. ఇసి తీర్పుపై ఎన్‌సిపి నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతిలో ఇసి కీలుబొమ్మగా మారిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడమేనని సీనియర్ నేత అనిల్ దేశ్‌ముఖ్ అన్నారు. ఇసి నిర్ణయం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎన్‌సిపి వ్యవస్థాపకులు శరద్ పవార్‌తో విబేధించి పార్టీలో చీలిక తీసుకొచ్చి కొందరు ఎమ్మెల్యేలతో గత ఏడాది జులైలో అజిత్ బిజెపి పంచన చేరిన సంగతి తెలిసిందే.

ఉత్తరాఖండ్ అసెంబ్లీలో ఉమ్మడి పౌరస్మృతి బిల్లు

డెహ్రాడూన్ : దేశంలోని తొలిసారిగా ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) బిల్లును ఉత్తరాఖండ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మంగళవారం ఈ బిల్లును ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సభలో ప్రవేశపెట్టారు. కాగా బిల్లుపై మరింత అధ్యయనం చేయాలని, తమ అభిప్రాయాలను చెప్పడానికి అనుమతించాలని ప్రతిపక్ష సభ్యులు స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. దీనికి స్పీకర్ అనుమతించారు. ఎస్‌టిలను మినహాయించి ఉత్తరాఖండ్‌లో మిగిలిన ప్రజలందరికీ మతంతో సంబంధం లేకుండా వివాహం, విడాకులు, భూమి, ఆస్తి, వారసత్వంపై ఉమ్మడి చట్టాన్ని ఈ బిల్లు ప్రతిపాదిస్తుంది. అలాగే ఈ బిల్లు ప్రకారం సహ జీవనాలను ఒక నెలలోగా నమోదు చేసుకోవాలి. లేకపోతే నేరంగా పరిగణించి మూడు నెలల జైలు శిక్ష లేదా రూ.10 వేల జరిమానా లేదా ఈ రెండూ విధిస్తారు. ఈ బిల్లు ఆమోదం పొందితే దేశంలోని యుసిసిని ఆమోదించిన తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలుస్తుంది.

పాక్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఓటు హక్కును కాలరాస్తున్న పురుషాధిక్యత

దుర్నాల్, పాకిస్తాన్ : పాకిస్థాన్ గ్రామీణ ప్రాంతాల్లో పితృస్వామ్య పురుషాధిక్య భావజాలం అక్కడి మహిళల ఓటు హక్కును కాలరాస్తోంది. వయోజనులందరికీ ఓటు వేసే హక్కు వున్నప్పటికీ సామాజికంగా ఛాందసవాద భావాలు కలిగిన పాక్‌లోని మారుమూల ప్రాంతాల్లో ఇంకా గ్రామపెద్దల పితృస్వామ్య వ్యవస్థ చెల్లుబాటు అవుతోంది. వారి కమ్యూనిటీల్లో వీరు గట్టి ప్రభావాన్ని చూపిస్తారు. పంజాబ్‌లోని దుర్నాల్ గ్రామంలో 50 ఏళ్ళ పై చిలుకు నుండి ఈ నిషేధం అమలవుతోంది. ఇందుకు వారు అనేక చిల్లర కారణాలను చూపిస్తారు. పురుషులతో బాటూ ఆడవారు కూడా ఓటు వేయడానికి వెళితే ఇంట్లో పనిపాటలు, పిల్లల సంరక్షణ ఎవరు చూస్తారు? అని కొంతమంది, స్థానిక అల్లర్లు, ఘర్షణల నుండి ఆడవారిని కాపాడేందుకే అని మరికొందరు సాకులు చెబుతున్నారు. నిరక్షరాస్యత బాగా వున్న రోజుల్లో ఏళ్ళ క్రితం జరిగిన చిన్నా చితక సంఘటనలను ఇందుకు కారణాలు చూపిస్తున్నారు. మరికొంతమంది ఇదొక సాంప్రదాయం అంతేనని ముక్తాయింపులు ఇస్తున్నారు. ఖైబర్ పంఖ్తుఖ్వా ప్రావిన్స్‌లోని కొహిస్తాన్ పర్వత ప్రాంతంలో గత నెల్లో మత పెద్దలు సమావేశమై ఎన్నికల ప్రచారంలో మహిళలు పాల్గొనడం ఇస్లామ్ విరుద్ధమని ప్రకటించారు. ఓటు వేయాలని వున్నా తమ భర్తలు విడాకులు ఇస్తారేమోనన్న భయం తమను వెనక్కి లాగుతోందని రాబినా కౌసర్ తెలిపారు. ఆమె హెల్త్‌కేర్ వర్కర్‌గా చేస్తున్నారు. మహిళలు ఓటింగ్‌లో పాల్గొనకపోతే ఆ నియోజకవర్గంలో ఎన్నిక చెల్లదని చెప్పేందుకు తమకు అధికారం వుందని పాక్ ఎన్నికల కమిషన్ చెబుతున్నప్పటికీ వాస్తవానికి పురోగతి మందకొడిగానే వుంది.

మయన్మార్ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం

- అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ : భారత్–మయన్మార్ సరిహద్దు వెంబడి కంచె నిర్మించనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ప్రకటించారు. మొత్తం 1,643 కిలో మీటర్ల మేర ఈ కంచె నిర్మించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ చర్యతో ఇరు దేశాల మధ్య ఉన్న స్వేచ్ఛా సంచార (ఫ్రీ మూవ్‌మెంట్ రిజిమ్– ఎంఎఫ్ఆర్) ఒప్పందానికి తెరపడనుంది. ఎఫ్ఎంఆర్ ప్రకారం.. సరిహద్దుల్లో నివసించే ప్రజలు 16 కిమీ వరకూ ఎలాంటి పత్రాలు లేకుండానే ఇరు దేశాల్లోకి స్వేచ్ఛగా ప్రయాణం సాగించవచ్చు. మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్ మయన్మార్‌తో సరిహద్దును కలిగివున్నాయి. సరిహద్దు యావత్తు నిర్మించడంతో పాటు పటిష్టమైన నిఘా కోసం గస్తీ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తామని అమిత్‌షా తెలిపారు. ఇప్పటికే మణిపూర్‌లో 10 కిలోమీటర్లు మేర కంచె పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు.

ఎర్ర సముద్రంలో అమెరికా, బ్రిటీష్ నౌకలపై హౌతీ దాడులు

మనామా యెమెన్, సిరియా, ఇరాక్‌లపై అమెరికా, బ్రిటన్ దాడులకు ప్రతిగా ఎర్ర సముద్రంలో అమెరికా, బ్రిటిష్ నౌకలపై హౌతీలు తాజాగా దాడి చేశారు. అమెరికా నౌక స్టార్ నసియా, బ్రిటన్ నౌక మార్నింగ్ టైడ్ లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని హౌతీ అధికార ప్రతినిధి యాహ్యా సారీ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఎక్స్ (పూర్వ ట్విట్టర్) లో ఈ మేరకు ఒక ప్రకటన పోస్ట్ చేశారు. ఆత్మ రక్షణ చర్యగా నావికా క్షిపణులతో మరిన్ని దాడులు చేస్తామని ఆ ప్రకటనలో హెచ్చరించారు. బ్రిటిష్‌కు చెందిన సరుకుల నౌకపై డ్రోన్ దాడి జరిగినట్లు భద్రతా సంస్థ ఆంబ్రే ధవీకరించింది.హౌతీ తిరుగుబాటుదారుల ఆధీనంలో ఉన్న ఓడరేవు నగరం హొడెయిడాలో ఈ దాడి జరిగింది. క్షిపణికి గురికాకుండా ఉండేందుకు ఓడ కూడా వేగం పెంచి గమనాన్ని మార్చేందుకు ప్రయత్నించింది. బార్బడోస్ జెండాతో వెళ్తున్న ఓడ దెబ్బతిన్నట్లు సమాచారం. ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఆంబ్రే తెలిపారు.ఓడ బాబ్ అల్ మందాబ్ జలసంధి వైపు వెళ్తుండగా ఈ దాడి జరిగిందని బ్రిటిష్ మారిటైమ్ కార్గో ఆపరేషన్స్ అసోసియేషన్ తెలిపింది.మంగళవారం ఉదయం యెమెన్‌లోని సాదా నగరంలోని తూర్పు ప్రాంతాల్లో అమెరికా, బ్రిటన్‌లు మూడుసార్లు వైమానిక దాడులు చేశాయని అల్జజీరా తెలిపింది. సోమవారం వేర్వేరు సమయాల్లో, హొడెయిడాకు ఉత్తరాన అల్ కతిబ్ ప్రాంతం, సాదా , హొడైదా గవర్నరేట్‌లలో 15 వైమానిక దాడులు చోటుచేసుకున్నాయని అల్‌జజీరా తెలిపింది.

గాజాలో ఆగని ఇజ్రాయిల్ మారణకాండ

- తాజా దాడుల్లో 107మంది మృతి

గాజా : గాజాలో ఇజ్రాయిల్ విధ్వంసకాండ కొనసాగుతునే వుంది. శనివారానికి గడిచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 107 మంది పాలస్తీనియన్లు మరణించారు. గాజాలో మూడు వంతుల ప్రాంతాల నుండి ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించిన ఇజ్రాయిల్ సైన్యం ఇప్పుడు రఫా నగరంపై దృష్టి సారించింది. ఇంతవరకు సేఫ్ జోన్‌గా పరిగణించిన దక్షిణ రఫాపై సైనిక దాడులను ఇజ్రాయిల్ అధికారులు సమీక్షిస్తున్నారు. ఇక అక్కడ సైనిక చర్యలు ప్రారంభించడానికి ముందుగా రఫా నుండి ప్రజలు ఖాళీ చేయాల్సిందేనని, సైన్యం తదుపరి లక్ష్యం రఫానే అని ఇజ్రాయిల్ రక్షణ మంత్రిని ఉటంకిస్తూ మీడియా పేర్కొంది. గత వారం రోజుల్లో దాదాపు 2లక్షల మంది పాలస్తీనియన్లు ఖాన్ యూనిస్ నగరం నుండి రఫాకు పారిపోయారు. దాంతో రఫా నగరం జనంతో కిక్కిరిసిపోయింది. నిర్వాసితులైన వీరందరూ ఈజిప్ట్ సరిహద్దు గోడకు పక్కనే శిబిరాలు వేసుకున్నారు. ఇక్కడ ఎలాంటి సేవలు అందడం లేదని, ఆహారం లేదని, కేవలం నీరు మాత్రమే అది కూడా ఈజిప్ట్ వాటర్‌లైన్ ద్వారా అందుబాటులో వుందని శరణార్థిగా వచ్చిన హనీన్ చెప్పారు. తుపాకీ గురిపెట్టి మరీ బెదిరించడంతో తామందరం వారం రోజుల క్రితమే ఇక్కడకు చేరుకున్నామని చెప్పారు.

ఉత్తర గాజాలో చోటు చేసుకున్న విధ్వంసం స్థాయిని పరిశీలించిన యుఎన్ఆర్‌డబ్ల్యుఎ (పాలస్తీనా శరణార్థులకు సహాయమందించే ఐక్యరాజ్య సమితి సంస్థ), ఇక అక్కడ మిగిలిందేమీ లేదని వ్యాఖ్యానించింది. గాజాలోకి సాయం అందకుండా ఇజ్రాయిల్ మితవాద ఆందోళనకారులు అడ్డుకుంటున్నారని, వారాల తరబడి ఈ పరిస్థితి కొనసాగుతోందని తెలిపింది.

ఇజ్రాయిల్ దాడులకు లక్ష్యంగా మారిన ఖాన్ యూనిస్ నగరంలోని నాజర్ ఆస్పత్రిలో వైద్య సిబ్బంది, రోగులు, తలదాచుకున్న నిర్వాసితులు ఆహారం లేకుండా రోజులు వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం ఆ ఆస్పత్రిలో 300 మంది వైద్య సిబ్బంది, 450 మంది క్షతగాత్రులు, పదివేల మందికి పైగా నిర్వాసితులు వున్నారు. ఇంధన కొరతతో మరో నాలుగు రోజుల్లో విద్యుత్ కూడా నిలిచిపోనుంది. ఆస్పత్రిని, దాని పరిసర ప్రాంతాలను సైన్యం దిగ్బంధనం చేసింది. ఇప్పటివరకు గాజాపై దాడుల్లో 27,585 మంది పాలస్తీనియన్లు మరణించగా, 66,978 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి.

బ్రిటన్ రాజు చార్లెస్‌కు కేన్సర్

లండన్ : బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్‌కు కేన్సర్ వ్యాధి సోకిందని ఆయనకు ప్రస్తుతం చికిత్స కూడా ప్రారంభమైందని బకింగ్‌హ్యామ్ ప్యాలెస్ ప్రకటించింది. పాలనా పగ్గాలు చేపట్టిన 18 నెలల్లోనే ఈ పరిస్థితి ఎదురవడం గమనార్హం. ప్రస్తుతం చార్లెస్ బహిరంగ ప్రజా విధులను నిర్వర్తించకపోయినా ప్రభుత్వ విధులు, కార్యకలాపాలను కొనసాగిస్తారని ప్యాలెస్ పేర్కొంది. దేశాధినేతగా తన రాజ్యాంగ విధులను ఎవరికీ బదలాయించడం లేదని తెలిపింది. అయితే చార్లెస్‌కు ఏ రకమైన కేన్సర్ వచ్చిందన్న వివరాలను వెల్లడించలేదు. గత నెల్లో లండన్ ఆస్పత్రిలో ప్రోస్టేట్‌కు చేయించుకున్న చికిత్సకు దీనితో సంబంధం లేదని తెలిపింది. ఆ చికిత్స సమయంలో విడిగా ఆందోళనకర అంశం బయటపడిందని మాత్రమే వ్యాఖ్యానించింది. అనంతరం జరిపిన పరీక్షల్లో ఒక తరహా కేన్సర్‌ను గుర్తించినట్లు ప్యాలెస్ ఒక ప్రకటన చేసింది. ప్రస్తుతం ఆయన ఔట్ పేషంట్‌గానే చికిత్స తీసుకుంటున్నారు. ప్రజల్లో ఊహాగానాలు నివారించేందుకు తన వ్యాధి సమాచారాన్ని అందచేయాలనే రాజు భావించారని, ఆ మేరకే ఈ ప్రకటన వెలువరించినట్లు తెలిపింది.

మీ కోసం

కందిపప్పు నిల్వ చేసుకునే డబ్బాలో ఎండు కొబ్బరి వుంచితే పప్పు త్వరగా పాడవ్వదు.

జీవన సౌరభం

ఆదర్శాలు గొప్పవైనంత మాత్రాన ప్రయోజనం ఉండదు. వాటిని ఆచరణలో పెట్టినప్పుడే సార్ధకత.

రైతు గౌరవం

భీమ్గఢ్ అనే ఊరిలో రామాచారి అనే రైతు ఉన్నాడు. అతను చాలా మంచివాడు. వ్యవసాయం చేసి పండించిన ధాన్యం గిర్నిలో పట్టించి వచ్చిన బియ్యంతో రోజులు గడిపేవారు. తిండి గింజల కోసం ఇంటికి ఎవరు వచ్చినా కాదనకుండా సాయం చేసేవాడు.

రామాచారి స్నేహితుడు రాజశేఖర్ ఒకరోజు పట్నం నుంచి ఊరికి వచ్చాడు. రామాచారి ఇంటికి వెళ్లాడు. అది ఒక చిన్న ఇల్లు. పెరట్లో కొన్ని పూల మొక్కలు, రెండు పశువులు ఉన్నాయి. ఖరీదైన వస్తువులు ఏవీ ఆ ఇంట్లో లేవు. రాజశేఖర్ అక్కడికి వెళ్లేసరికి ఇంటి ముందు జనం గుమిగూడి ఉన్నారు. వాళ్లతో రామాచారి పిచ్చాపాటి మాట్లాడుతున్నాడు. వాళ్లందరి ముందూ తన దర్పం చూపించుకోవాలని, స్నేహితుని పేదరికాన్ని హేళన చేయాలని అనుకున్న రాజశేఖర్ 'ఏరా రామాచారి, నా దగ్గర చాలా డబ్బులు ఉన్నాయి, నీ దగ్గర ఏముంది?' అంటూ ప్రశ్నించాడు.

ఆ మాటలకు రామాచారితో పాటు అక్కడ ఉన్న వారందరూ ఆశ్చర్యపోయారు. రాజశేఖర్ అవేమీ పట్టించుకోకుండా అక్కడే ఉన్న కుర్చీలో కాలు మీద కాలేసుకుని కూర్చొన్నాడు.

అప్పుడే రామాచారి ఇంట్లోకి వెళ్లి తట్టలో బియ్యం తెచ్చాడు. అక్కడ ఉన్న జనాలకు తలా కొంత పంచిపెట్టాడు. ప్రజలంతా 'దండాలు బాబు' అంటూ రామాచారికి నమస్కరించి వెళ్లారు. 'చూడు రాజశేఖర్ వీళ్లంతా నాతోటి రైతులు. పంట పండితే కడుపునిండా తింటారు. లేకపోతే లేదు. ఈసారి వీళ్లకి బాగా నష్టం వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో నేనేమైనా సాయం చేస్తానేమోనని ఇక్కడికి వచ్చారు. నా దగ్గర డబ్బు లేదు. కానీ వీళ్లని ఒట్టి చేతులతో పంపడం ఇష్టం లేక ధాన్యం ఇచ్చాను. చాలా చిన్న సాయమే చేశాను. అయినా వాళ్లు ఎంతో సంతోషంతో వెళ్లారు. ఆకలితో ఉన్న వీళ్లకి అన్నం పెడితే ఆనందిస్తారు. అలాగే ఎంత డబ్బు ఉన్నా తిండి గింజలు పండించే రైతును అవమానించకూడదు' అని చెప్పాడు. రాజశేఖర్ ఆలోచనలో పడ్డాడు. తన తప్పుకు క్షమించమని రామాచారిని అడిగాడు. ఆ తరువాత రైతులను ఎప్పుడూ తక్కువగా చూడలేదు.

- ఎం.పూజ,
8వ తరగతి, జెడ్‌పిహెచ్‌ఎస్, హవేలీ ఘనపూర్, మెదక్ జిల్లా.

నేను గీసిన బొమ్మ



మోరు కుమార్ రాంబాబు,
5వ తరగతి,
ఎంపిపిఎస్, చటాకాయ,
కైకలూరు మండలం,
ఏలూరు జిల్లా,
99519 24512.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మెదడు, నరాలకు ఆధునిక శస్త్ర చికిత్సలు

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఉరుకులు, పరుగుల జీవితాలను గడుపుతున్నారు. ఉద్యోగమో, వ్యాపారమో, లేదా వివిధ వృత్తుల్లో ఉంటున్న వారు తమ ఆరోగ్యంపై పెద్దగా దృష్టి సారించటం లేదు. ఏదో రూపంలో ఒత్తిళ్లకు గురై అనారోగ్యం పాలౌతున్నారు. కొంతమంది మెదడుకు సంబంధించిన వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. మెదడు, నరాల సమస్యలతో బాధపడేవారికి నేడు ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. తద్వారా ఎలాంటి క్లిష్టమైన న్యూరో సమస్యలనైనా సులభంగా తొలగించుకోవచ్చు.

మెదడు మానవ శరీరంలోని అత్యంత ముఖ్యమైన భాగం. దీని ద్వారా జ్ఞాపకశక్తి, స్పర్శ, దృష్టి, సహజ నైపుణ్యాలు, భావోద్వేగాలు, ఆలోచన, శ్వాస, ఆకలి, శరీరాన్ని సమతుల్యం చేసే అన్ని ప్రక్రియల వంటి ప్రధాన నియంత్రణలను కలిగి వుంటుంది. న్యూరో అనేది నరాలు లేదా నాడీ వ్యవస్థ కలయికను సూచిస్తుంది. చూపు, వాసన, మాట్లాడటం దగ్గరనుంచి ప్రతిదాన్నీ మన నాడీ వ్యవస్థ నిర్వహిస్తుంది. అయితే మానవ జీవన శైలిలో మార్పులు, ఉరుకులు, పరుగుల జీవనంతో నేడు నాడీ సంబంధిత సమస్యలు చాలామందిలో ఎక్కడో ఒకచోట కనిపిస్తుంటాయి. నరాల వ్యాధులు, నరాల బలహీనత వంటివి మనిషిని కృంగదీసే సమస్యలు. ట్యూమర్ల (కణతులు)లో చాలా రకాలున్నాయి. అయితే మొదటిది హానికరం కాని ట్యూమర్లు (బినైన్), రెండోది హానిచేసే ట్యూమర్లు (మాలిగ్నెంట్). రెండోరకం ట్యూమర్లే క్యాన్సర్ వ్యాధులకు దారితీస్తాయి. సర్జరీ ద్వారా మెదడులో కణతులను తొలగిస్తారు. మెదడులో కణితి (ట్యూమర్) ఏర్పడినా భయపడాల్సిన పనిలేదు. అయితే మొదట్లోనే గుర్తిస్తే కొన్ని పూర్తిగా నయం చేయొచ్చు. ముదిరితే నియంత్రణకు కొంత సమయం పడుతుంది.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- మంచి ఆహారపు అలవాట్లు పాటించాలి
- మెదడుకు శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి.
- జ్ఞాపకశక్తి చురుగ్గా ఉండేలా చూసుకోవాలి.
- శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.
- వీలైనంతవరకూ పౌష్టికాహారాన్ని తీసుకోవాలి.
- ఒత్తిడులకు దూరంగా ఉండాలి.
- మెదడు సమస్యలొస్తే న్యూరో సర్జన్‌ను సంప్రదించాలి.
- న్యూరోవి చిన్న సమస్యలైనా నిర్లక్ష్యం వద్దు. పెద్దవి కాకుండా చూసుకోవాలి. తద్వారా శరీర వ్యవస్థ, మెదడుపై తీవ్ర ప్రభావం పడకుండా ఉంటుంది.
- డాక్టరు సలహామేరకే చికిత్స పొందాలి. తద్వారానే త్వరగా కోలుకోవటానికి అవకాశం ఉంటుంది

అప్రమత్తత అవసరం

బ్రెయిన్‌లో మెటాస్టాటెక్ ((ప్రైమరీ, సెకండరీ), కార్సినోమేటస్ మెనింజైటిస్ సెకండరీ ట్యూమర్లు కూడా ఎక్కువగా కన్పిస్తున్నాయి. పెద్దవారిలో ఎక్కువగా మెదడు కణితుల్లో దాదాపు 60 శాతం ఇలాంటివే ఉంటున్నాయి. చిన్న పిల్లల్లో గ్రేడ్-1 నుంచి గ్రేడ్-4 వరకూ అన్ని రకాల ట్యూమర్లు కనిపిస్తాయి. మెదడులో కణితి ఉన్నంత మాత్రాన క్యాన్సర్ కానవసరం లేదు. మామూలు కణితులూ ఉండొచ్చు. శస్త్ర చికిత్స చేయకపోతే స్టిరియో టాక్టిక్ రేడియేషన్ అవసరం. శస్త్ర చికిత్స కూడా అవసరమే. మందులతో మెడికల్ ట్రీట్‌మెంట్ కూడా ఉంది. పీయూష (పిట్యూటరీ) గ్రంథిపై తలెత్తే మామూలు కణితులు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. కాళ్లు చేతులు బాగా పెరిగిపోయి, పొడువుగా అవుతుంటారు. (యాక్రోమెగాలే), పీయూష గ్రంథి వెనుకాల కణితుల మూలంగా మగవారిలో, ఆడవారిలో రొమ్ముల్లో నుంచి పాలు రావొచ్చు.

నిర్ధారణ, చికిత్స

క్యాన్సర్‌ను అనుమానిస్తే ఎంఆర్ఐ స్కాన్ చేయాల్సి వుంటుంది. ఒక్క కణితులతోనే కాదు. మెదడులో క్షయ, ఇతరత్రా ఇన్‌ఫెక్షన్లతోనూ ఫిట్స్ రావొచ్చు. రక్తనాళం చిట్టి రక్తం గడ్డకట్టినా ఫిట్స్ రావొచ్చు. ఇంటి సమస్యలేమైనా ఉన్నాయేమో తెలుసుకోవటానికి ఎంఆర్ఐ విత్ స్పెక్ట్రోస్కోపీ చేస్తారు. కణితి నుంచి చిన్న ముక్కను తీసి పరీక్షిస్తారు. (బయాప్సీ). క్యాన్సర్ ఉంటే నిర్ధారణ అవుతుంది. కణితి చాలా లోతులో ఉంటే (బ్రెయిన్‌స్టెమ్‌గ్లియోమాల వంటివి) బయాప్సీ చేయటానికి మాత్రమే కుదురుతుంది. పూర్తిగా తీసివేయటానికి సాధ్యం కాదు. అలాంటి పరిస్థితుల్లో రేడియేషన్ కీమోథెరపీ వంటివి అవసరమవుతాయి. మెదడు కణతులకు ఇచ్చే కీమో థెరపీ, మందులు ప్రత్యేకమైనవి.

కణితల తొలగింపు కష్టమే!

మామూలు కణితులు శస్త్ర చికిత్సలతోనే నయం అవుతాయి. కానీ క్యాన్సర్ కణితలకు కీమోథెరపీ, రేడియో థెరపీ అవసరమవుతుంది. మామూలు కణితులు మళ్లీ వచ్చే అవకాశం తక్కువ. కాకపోతే 10 శాతం తిరిగి రావొచ్చు. కానీ క్యాన్సర్ కణితులను పూర్తిగా తొలగించటం, నివారించటం సాధ్యం కాదు. అందుచేత రేడియేషన్ కీమో థెరపీ ఇస్తారు. రోగులు ఎవరైనా కణితుల సమస్యలు ఉంటే ఆందోళన చెందకుండా అవగాహన పెంపొందించుకుని నిపుణులైన వైద్యుల వద్ద చికిత్స చేయించుకుంటే ఎలాంటి కణితి సమస్యలైనా సులభంగా తగ్గించుకునే వీలుంది.

కెజిహెచ్‌లో 24 గంటలూ ట్రామా కేర్

విశాఖపట్నంలోని కింగ్‌జార్జి ఆసుపత్రిలో 24 గంటలపాటు ట్రామా కేర్ సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. చాలా ప్రయివేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో లేని అత్యంత అధునాతన న్యూరో సర్జికల్ యూనిట్ ఇక్కడ అందుబాటులో ఉంది. సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు నూతన పద్ధతుల్లో అందిస్తున్నాం. మెదడు అన్యూరిజం శస్త్ర చికిత్సలు కూడా ఉన్నాయి. ఫేషియల్ పెయిన్ సింద్రోమ్స్ (ట్రైజెమినల్ న్యూరాల్జియా, గ్లోసోఫారింజియల్ న్యూరాల్జియా), మైక్రో వాస్కులర్ డికంప్రెషన్ సర్జరీలు అరుదైనవి. తల, వెన్నెముకకు గాయమైతే 24 గంటలపాటు ట్రామా సర్వీసులు అందిస్తున్నాం. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ న్యూరో సర్జికల్ ఆపరేటింగ్ మైక్రోస్కోప్‌లు వంటి అధునాతన పరికరాలు (జీస్, మొల్లెర్‌విడెల్, లైకా)లతో వైద్య సేవలు అందిస్తున్నాం. హైస్పీడ్‌డ్రిల్స్ (మెడ్‌ట్రానిక్స్, స్ట్రైకర్), కూసా వంటి కణితి కట్టింగ్ సదుపాయాలుగా కూడా అందుబాటులో ఉన్నాయి. కార్ల్ స్టోర్జ్ మెదడు ఎండోస్కోపిక్‌తో కూడా చిత్ర చికిత్సలు అందిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఈ ఆసుపత్రికి వచ్చి నాణ్యమైన వైద్య సేవలు పొందొచ్చు.

- డాక్టర్ బి. హయగ్రీవరావు
ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆఫ్ న్యూరో సర్జరీ, కింగ్ జార్జి ఆసుపత్రి, ఆంధ్రా మెడికల్ కళాశాల, విశాఖపట్నం.

సార్‌ని చూస్తే చాలనుకున్నాను..

సాయి పల్లవి ప్రస్తుతం శివకార్తికేయన్ 'ఎస్‌కే 21'లో కథానాయికగా నటిస్తున్నారు. ఆర్.మహేంద్రన్, వివేక్ కృష్ణానిలతో కలిసి కమల్‌హాసన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె కమల్ హాసన్‌పై తన అభిమానాన్ని చాటుకున్నారు. 'కమల్‌హాసన్ సార్ నా ఫేవరెట్ యాక్టర్. 'మహానది' సినిమా అంటే నాకు పిచ్చి. ఎన్నిసార్లు చూశానో లెక్కేలేదు. కమల్‌సార్‌ని చూస్తే చాలు అనుకునేదాన్ని. ఇప్పుడు ఆయన ప్రొడక్షన్‌లో నటిస్తున్నాను. ఆయనతో ఇప్పటివరకూ నటించే అవకాశం రానందుకు బాధగా ఉంది. ఈ సినిమా షూటింగ్ టైమ్‌లో కమల్‌సార్‌ని కలిశాను. ఆయన నవ్వుతూ పలకరించిన తీరు జీవితంలో మరిచిపోలేను. అదొక గుర్తుండిపోయే అనుభవం. ఇక ఈ చిత్రంలోని నా పాత్ర విషయానికొస్తే.. ప్రేయసిగా, భార్యగా, ఓ బిడ్డకు తల్లిగా రకరకాల పార్శ్వాలతో కూడుకున్న పాత్ర నాది. అరుదుగా మాత్రమే ఇలాంటి పాత్రలు దొరుకుతుంటాయి. తమిళం, తెలుగులో ఒకేసారి ఈ సినిమా విడుదలవుతుంది. అందరికీ నచ్చుతుందని అనుకుంటున్నాను' అని చిత్ర విశేషాలపై కూడా సాయిపల్లవి ముచ్చటించారు. రాజ్‌కుమార్ పెరియస్వామి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది.

9న లాల్‌సలాం విడుదల

తమిళ హీరో రజనీకాంత్ మొయిద్దీన్ భాయ్‌గా నటించిన చిత్రం లాల్‌సలాం. ఈనెల 9న విడుదల కానుంది. చెన్నైలో జరిగిన ఈ సినిమా ఆడియో విడుదల కార్యక్రమంలో రజనీకాంత్ మాట్లాడారు. ఆయన కుమార్తె ఐశ్వర్య కొంత విరామం తర్వాత దర్శకత్వం వహించిన చిత్రం ఇది. విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించారు. క్రికెట్ నేపథ్యంలో రూపొందించిన ఈ యాక్షన్ మూవీలో టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్‌దేవ్ అతిథిగా నటించారు.

సెప్టెంబరు 27న 'ఓజీ'

పవన్ కల్యాణ్ నటిస్తున్న ఓజీ' చిత్రం విడుదల తేదీ ఖరారు అయింది. సెప్టెంబర్ 27న చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ మేరకు డి.వి.వి ఎంటర్‌టైనమెంట్ సంస్థ ట్విట్టర్ వేదికగా ఓ పోస్టర్ పోస్ట్ చేసింది. గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇతివృత్తంగా రూపొందుతున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకుడు. డి.వి.వి దానయ్య నిర్మిస్తున్నారు. ఇందులో ప్రియాంక ఆరుళ్ మోహన కథానాయిక. ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రకాష్‌రాజ్, శ్రియా రెడ్డి, హరీష్ ఉత్తమన్, అజయ్‌ఘోష్ కీలక పాత్రధారులు. తమన్ సంగీతం అందిస్తున్నారు.

కొత్త పార్టీ యోచనలో విశాల్?

కోలీవుడ్ హీరో దళపతి ఇటీవల రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. 'తమిళ వెట్రి కళగం' పేరుతో తన రాజకీయ పార్టీని కూడా ప్రకటించారు. విజయ్ బాటలోనే హీరో విశాల్ కూడా రాజకీయ రంగ ప్రవేశం చేయబోతున్నారని తమిళనాడులో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఆయన పార్టీ ఏర్పాటుకు సంబంధించిన సన్నాహాలు ప్రారంభించినట్లుగా సమాచారం. 2026లో వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా త్వరలోనే పార్టీని పెట్టబోతున్నట్లుగా గతంలోనే ఆయన ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో చెన్నై ఆర్కే నగర్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో ఆయన పోటీ చేసేందుకు నామినేషన్ కూడా వేశారు. అయితే ఆ నామినేషన్ కొన్ని కారణాలతో తిరస్కరణకు గురైంది. తాజాగా రాజకీయరంగ ప్రవేశానికి రంగం సిద్ధమవుతున్నట్లుగా తమిళనాడులో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఆయన పలు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

'ఈగల్' టికెట్ ధరల తగ్గింపు

రవితేజ నటించిన 'ఈగల్' సినిమా ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా విడుదల సందర్భంగా చిత్ర బృందం తాజాగా ఓ కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ ధరలు తగ్గించినట్లు ప్రకటించింది. తెలంగాణ మల్టీప్లెక్స్‌లలో రూ.200, సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో రూ.150కే ఈ చిత్రం టికెట్ ధరలను పరిమితం చేసింది. అగ్ర హీరోల సినిమాలు విడుదల అప్పుడు సాధారణ ధరల కంటే మల్టీప్లెక్స్‌లలో అదనంగా పెంచి, రూ.295 నిర్ణయిస్తారు. కానీ ఈ సినిమాకి తగ్గించారు. అనుపమా పరమేశ్వరన్, కావ్యా తాపర్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ సినిమాని కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించారు. పీపుల్

'పోచర్'కు నిర్మాతగా ఆలియాభట్



బాలీవుడ్ కథానాయిక ఆలియాభట్ నిర్మాతగా మారారు. అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి ఆమె ఓ వెబ్ సిరీస్‌కు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఎమ్మీ అవార్డు విన్నర్, దర్శకుడు రిచీ మెహతా రూపొందించిన క్రైమ్ సిరీస్ పోచర్. ఇప్పటికే చిత్రీకరణ పూర్తయ్యింది. స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. ఈనెల 23న అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో అందుబాటులోకి రానుంది. నమేషా సజయన్, రోషన్ మాథ్యూ కీలకపాత్రలు పోషించారు. 'ఒక అద్భుతమైన ప్రాజెక్టులో భాగస్వామిని అయినందుకు సంతోషంగా ఉంది. ఈ భూమ్మీద జీవించే అన్ని జీవరాశులపై కరుణ, జాలి ఉండాలనే బలమైన సందేశాన్ని పోచర్ ఇస్తుందని నమ్ముతున్నా' అని ఆలియాభట్ పేర్కొన్నారు.

కుర్రాళ్లు.. కేక

- ఫైనల్‌కు భారత యువజట్టు
- సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై సంచలన విజయం
- ఐసిసి అండర్-19 ప్రపంచకప్

జొహన్నెస్‌బర్గ్: ఐసిసి(అండర్-19) వన్డే ప్రపంచకప్‌లో యువ క్రికెటర్లు కేక పుట్టించారు. దక్షిణాఫ్రికాతో మంగళవారం జరిగిన తొలి సెమీస్‌లో ఓటమి అంచుల్లోకి వెళ్లిన టీమిండియా.. విజయతీరాలకు చేరిన తీరు వర్ణణాతీతం. సఫారీ యువ జట్టు నిర్దేశించిన 245పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత యువజట్టు 32పరుగులకే టాప్ ఆర్డర్ నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో కెప్టెన్ ఉదయ్ సహారన్(81) అర్ధసెంచరీకి తోడు.. సచిన్ ధాస్(96) తృటిలో సెంచరీని చేజార్చుకొన్నారు. వీరిద్దరూ కలిసి 5 వికెట్‌కు ఏకంగా 171పరుగులు జతచేశారు. ఆ తర్వాత వీరి ఔటైనా.. ఆల్‌రౌండర్ లింబాని(13నాటౌట్; 4బంతుల్లో ఫోర్, సిక్సర్) మ్యాచ్‌ను ముగించాడు. దీంతో భారత్ 48.5ఓవర్లలో 8వికెట్లు కోల్పోయి 248పరుగులు చేసి విజయం సాధించి వరుసగా రెండోసారి ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. విల్లోమోర్ పార్క్ వేదికగా జరిగిన తొలి సెమీస్‌లో టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా.. నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్లు కోల్పోయి 244 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా యువ జట్టులో లువాన్ డ్రి ప్రిటోరియస్ (76; 102బంతుల్లో, 6ఫోర్లు, 3సిక్సర్లు), రిచర్డ్ సెలెట్స్వేన్ (64; 100బంతుల్లో, 4ఫోర్లు, 2సిక్సర్లు) రాణించారు. సఫారీలు ఐదో ఓవర్లోనే తొలి వికెట్‌ను కోల్పోయారు. ఓపెనర్ స్టీవ్ స్టాక్(14)ను రాజ్ లింబాని ఔట్ చేశాడు. వన్ డౌన్‌లో వచ్చిన డేవిడ్ టీగర్ పరుగులేమీ చేయకుండానే నిష్క్రమించాడు. 46పరుగులకు రెండు వికెట్లు కోల్పోయిన సఫారీలను ప్రిటోరియస్-రిచర్డ్‌లు ఆదుకున్నారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 72పరుగులు జోడించారు. భారీషాట్లు ఆడకపోయినా వికెట్లు కాపాడుకుంటూ ఆడుతున్న ఈ జోడీని ముషీర్ ఖాన్ విడదీశాడు. 30వ ఓవర్లో రెండో బంతికి ప్రిటోరియస్.. మురుగన్ అభిషేక్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ప్రిటోరియస్ ఔట్ అయినా రిచర్డ్.. ఒలీవర్ వైట్‌హెడ్ (22)తో కలిసి నాలుగో వికెట్‌కు 45 పరుగులు జోడించాడు. ఒలీవర్‌ను కూడా ముషీర్ ఖాన్ ఔట్ చేశాడు. అర్ధ సెంచరీ చేసుకున్నాక రిచర్డ్.. నమన్ తివారి బౌలింగ్‌లో ప్రియాన్షుకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖర్లో కెప్టెన్ జువాన్ జేమ్స్ (24, 19 బంతుల్లో ఫోర్, సిక్సర్), ట్రిస్టిన్ లూస్ (23నాటౌట్, 12 బంతుల్లో ఫోర్, 2సిక్సర్లు) దూకుడుగా ఆడటంతో సఫారీ స్కోరుబోర్డు 244లకు చేరింది. భారత బౌలర్లు లింబానికి మూడు, ముషీర్ ఖాన్‌కు రెండు, తివారి, సౌమీ పాండేలకు ఒక్కో వికెట్ దక్కాయి.

32పరుగులకు 4వికెట్లనుంచి..

లక్ష్యఛేదనలో టీమిండియా 32పరుగులకే 4వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. సఫారీ పేసర్ ట్రిస్టాన్ లూస్ భారత బ్యాటర్లను హడలెత్తించాడు. లూస్ 3 వికెట్లతో భారత్ టాపార్డర్‌ను దెబ్బతీశాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికే ఓపెనర్ ఆదర్శ్ సింగ్(0) డకౌట్ అయ్యాడు. కెప్టెన్ సహారన్(81), సచిన్ ధాస్(96) ఆచి తూచి ఆడడంతో భారతజట్టు 203పరుగుల వరకు 5 వికెట్లు కోల్పోలేదు. చివర్లో లింబాని(13; 4బంతుల్లో ఫోర్, సిక్సర్) మ్యాచ్ ముగించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సచిన్ దాస్‌కు లభించింది. పాకిస్తాన్-ఆస్ట్రేలియా జట్ల మధ్య 8న రెండో సెమీస్ జరగనుండగా.. ఫైనల్ మ్యాచ్ 11న ఆదివారం బెనోని మైదానంలో జరగనుంది.

స్కోర్‌బోర్డు...

దక్షిణాఫ్రికా(అండర్-19) ఇన్నింగ్స్: ప్రెటోరియస్ (సి)మురుగన్ అభిషేక్ (బి)ముషీర్ ఖాన్ 76, స్టీవ్ స్టోక్ (సి)అవనీశ్ (బి)రాజ్ లింబని 14, డేవిడ్ టీజర్ (బి)రాజ్ లింబని 0, రిచర్డ్ (సి)ప్రియాన్షు (బి)నమన్ తివారి 64, ఓలీవర్ (సి)సచిన్ దాస్ (బి)ముషీర్ ఖాన్ 22, దేవన్ మారిస్ (సి)మురగన్ అభిషేక్ (బి)సౌమీ పాండే 3, జువాన్ జేమ్స్ (సి)ఆరవిల్లి అవనీశ్ (బి)రాజ్ లింబని 24, నార్టన్ (నాటౌట్) 7, త్రిషన్ లూస్ (నాటౌట్) 23, (50ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 244పరుగులు. **వికెట్ల పతనం:** 1/23, 2/46, 3/118, 4/163, 5/175, 6/214, 7/220 **బౌలింగ్:** రాజ్ లింబాని 9-0-60-3, నమన్ తివారి 8-0-52-1, మురుగన్ అభిషేక్ 4-0-14-0, అర్షిన్ కులకర్ణి 2-0-10-0, సౌమీ పాండే 10-0-38-1, ముషీర్ ఖాన్ 10-0-43-2, ప్రియాన్షు 7-1-25-0

ఇండియా(అండర్-19) ఇన్నింగ్స్: ఆదర్శ్ సింగ్ (సి)ప్రెటోరియస్ (బి)క్వేనా 0, కులకర్ణి (సి)జేమ్స్ (బి)త్రిస్టాన్ లూస్ 12, ముషీర్ ఖాన్ (సి)జేమ్స్ (బి)లూస్ 4, ఉదయ్ సహరన్ (రనౌట్) ఓలీవర్ (బి)మొకీనా 81, ప్రియాన్షు మోలియా (సి)ప్రిటోరియస్ (బి)త్రిస్తాన్ లూస్ 5, సచిన్ ధాస్ (సి)డేవిడ్ (బి)క్వేనా 96, అవనీశ్ (సి)నార్టన్ (బి)మఫాకా 10, మురుగన్ అభిషేక్ (రనౌట్) దేవాన్ 0, రాజ్ లింబాని (నాటౌట్) 13, నౌమన్ తివారి (నాటౌట్) 0, అదనం 27. (48.5ఓవర్లలో 9వికెట్ల నష్టానికి) 248పరుగులు.

వికెట్ల పతనం: 0/1, 2/8, 3/25, 4/32, 5/203, 6/226, 7/227, 8/244 **బౌలింగ్:** క్వేనా 10-0-32-3, త్రీస్టన్ లూస్ 10-1-37-3, రిలే నోర్టన్ 9-0-53-0, నోబని 7.5-0-45-0, స్టీవ్ స్టోల్క్ 2-9-18-0, జువన్ జేమ్స్ 8-0-44-0, ఓలీవర్ 2-0-17-0

జులైలో జింబాబ్వే పర్యటనకు టీమిండియా

ఐదు టి20ల సిరీస్ షెడ్యూల్ ఖరారు

ముంబయి: భారత్-జింబాబ్వే జట్ల మధ్య ఐదు టి20ల సిరీస్ షెడ్యూల్ ఖరారైంది. ఈ ఏడాది జులైలో జరిగే టీమిండియా ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడేందుకు జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. 2016 తర్వాత టీమిండియా జింబాబ్వే పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి. ఈ ఏడాది జూన్‌లో టి20 ప్రపంచకప్ టోర్నీ జరగనుండగా.. అది ముగిసిన తర్వాత జులైలో టీమిండియా ఈ పర్యటనకు వెళ్లనున్నట్లు బిసిసిఐ 'జింబాబ్వే క్రికెట్' మంగళవారం ఓ ప్రకటనలో సంయుక్తంగా వెల్లడించాయి. జులై 6-14 మధ్య హరారే వేదికగా ఐదు మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించనున్నారు. జులై 6వ తేదీన తొలి, 7న రెండు, 10న మూడు, 13న నాలుగు, 14న ఐదో టి20 జరగనుంది. ద్వైపాక్షిక సిరీస్‌ల నిమిత్తం టీమిండియా ఆ దేశ పర్యటనకు వెళ్లడం ఇది నాలుగోసారి.

వరుణ్ కుమార్‌పై పోక్సో కేసు

బెంగళూరు: భారత హాకీ ఆటగాడు వరుణ్ కుమార్‌పై పోక్సో కేసు నమోదైంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని 22ఏళ్ల అమ్మాయి బెంగళూరు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వరుణ్‌పై కేసు నమోదైంది. 2018లో ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన వరుణ్.. అప్పటినుంచి పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో తాను మైనర్‌నని (17 ఏళ్లు).. వరుణ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాలో శిక్షణలో ఉన్నాడని యువతి ఫిర్యాదులో ప్రస్తావించింది. 28 ఏళ్ల వరుణ్ కుమార్ భారత జాతీయ జట్టు తరపున డిఫెండర్. 2017 నుంచి జాతీయ జట్టుకు ఆడుతున్న వరుణ్.. టోక్యో ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టులో స్టాండ్‌బై సభ్యుడు. జూనియర్ స్థాయి నుంచి జాతీయ జట్టుకు ఆడుతున్న వరుణ్.. హాకీ ఇండియా లీగ్‌లో పంజాబ్ వారియర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. టీమిండియా తరపున 142 మ్యాచ్‌లు ఆడిన వరుణ్ మొత్తం 40 గోల్స్ చేశాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68